www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 మంగళవారం

# వెలుతురు

రంగారెడ్డి। 6, ఫిబ్రవరి 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 258, పేజీలు: 12, వెల: రూ.5/-

వెలుతురు TV NEWS

## వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమికి..

# 400 సీట్లు..!

- 370సీట్లతో బిజెపి మూడోసారి అధికారం చేపడుతుంది
- విపక్షాలకు అక్కడ కూడర్చునే అలవాటు అయ్యింది
- కాంగ్రెస్ బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించడంలో విఫలం
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ విసుర్లు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 (వెలుతురు):** విపక్షాలు చాలాకాలం అటువైపే ఉండాలని సంకల్పం తీసుకున్నాయని, వారి కోరికను భగ వంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున... అంతే సమయం ప్రతిపక్షంలో ఉండాలని వారు కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దేశ ప్రగతి ప్రస్థానాన్ని రాష్ట్రపతి వివరిస్తే.. దానిని కూడా ప్రతిపక్షాలు తప్పుబడు తున్నాయన్నారు. ఎన్నికల తర్వాత వారంతా ప్రేక్షకుల సీట్లకే పరిమితమవుతారని వ్యాఖ్యానిం చారు. ఎన్నికల్లో ఓటమికోసమే వారు తీవ్రంగా కష్టపడు తున్నారని చురకలంటించారు. వంద రోజుల్లో మూడోసారి ఎన్డీయే అధికారంలోకి రాబోతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అబ్ కీ బార్ మోదీ సర్కార్ అని ఖర్గే కూడా




అంటున్నారని నవ్వుతూ చెప్పారు. బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని, ఎన్డీయేకు 400కు పైనే సీట్లు వస్తాయన్నారు. ప్రతిపక్షాలు ఈసారి కూడా ప్రతిపక్షంలోనే ఉంటారని ప్రధాని తెగేసి చెప్పారు. ప్రతిపక్షంలో ఉండటం కాంగ్రెస్ నేతలకు అలవాటైందని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ ఒకే ప్రాడెక్ట్‌ను మళ్లీ లాంచ్ చేసే ప్రయత్నం చేస్తోందని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విఫల ప్రాడెక్ట్‌ను ఎన్ని సార్లు లాంచ్ చేస్తారని ప్రశ్నించారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ పరాకాష్ట అని విమర్శించారు. ఇతర విపక్ష పార్టీలను కాంగ్రెస్ ఎదగనీయలేదని, పార్లమెంటును, విపక్షాన్ని, దేశాన్ని పతనావస్థకి తీసుకెళ్లారని అన్నారు. దేశానికి బలమైన విపక్షం అవసరమన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని చూడండి. ఖర్గే సభ నుంచి వెళ్లిపోయారు. గులాం నబీ ఆజాద్ పార్టీని వదలి వెళ్లారఅని సూటిగా విమర్శించారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలు, యువత, పేదలు, రైతులపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది. మైనారిటీల పేరిట ఎంతకాలం

మిగతా.. 2లో

## నేడు 'ఇండియా ఎనర్జీ వీక్'ను ప్రారంభించనున్న మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 (వెలుతురు):** ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం గోవాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా.. 'ఇండియా ఎనర్జీ వీక్ 2024'ను ప్రారంభించనున్నారు. అంతేకాకుండా.. రూ. 1,350 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. దాంతో పాటు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌ను జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం డెవలప్‌డ్ ఇండియా, డెవలప్‌డ్ గోవా 2047 కార్యక్రమంలో మోడీ ప్రసంగించనున్నారు. ప్రధానమంత్రి కార్యాలయం విడుదల చేసిన వివరాల ప్రకారం.. దక్షిణ గోవాలోని బేతుల్ గ్రామంలో ఉదయం 10.30 గంటలకు సీ సర్వైవల్ సెంటర్‌ను

మిగతా.. 2లో



పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే..

# కఠిన శిక్షలు

- మాల్‌ప్రాక్టీస్‌పై కేంద్రం ఉక్కుపాదం
- కొత్త చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు):** పోటీ పరీక్షల్లో అక్రమాలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే కఠిన శిక్షలు పడేలా కొత్త చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. నిరుద్యోగుల బలహీనతలను కొందరు ఆసరాగా చేసుకుని మాఫీయాలు రెచ్చిపోతుంటాయి. అక్రమార్గాల్లో విద్యార్థులను తప్పుదోవపట్టిస్తుంటాయి. ఇంకొందరైతే ఒకరి స్థానంలో మరొకరితో పరీక్ష రాయించి గట్టెక్కిస్తుంటారు. ఇలా రకరకాలుగా పోటీ పరీక్షల్లో అక్రమంగా ఉద్యోగాలు సంపాదిస్తుంటారు. అర్హులు కాకుండా అనర్హులు ఉద్యోగాలు సంపాదిస్తుంటారు.

మిగతా.. 2లో

# అసెంబ్లీలో ఇక జలయుద్ధం

- సిద్ధం అవుతున్న అధికార విపక్షాలు
- కాంగ్రెస్ సవాళ్లపై ఘాటుగానే స్పందించిన బిఆర్‌ఎస్
- తగువిధంగా సమాధానం ఇస్తామన్న హరీష్

**హైదరాబాద్,ఫిబ్రవరి 5 (వెలుతురు):** తెలంగాణలో రాజకీయాలు క్రమంగా వెక్కనున్నాయి. అధికార, విపక్షాల మధ్య జల జగడం రాజుకునే అవకాశం ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జలయుద్ధం జరిగేలా ఉంది. సిఎం రేంవత్ రెడ్డి జలదోపిడీపై సవాళ్లు విసిరారు. చర్చకు సిద్ధం అని ప్రకటిం చారు. ఇందుకుమాజీమంత్రి హరీష్‌రావు

మిగతా.. 2లో






## త్వరలోనే జ్ఞానవాపిపై నిజానిజాలు బయటకు వస్తాయి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు):** త్వరలోనే జ్ఞానవాపిపై నిజానిజాలు బయటకు వస్తాయని బీజేపీ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దేశంలోనే తొలి ఎపిగ్రఫీ మ్యూజియంకు కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తొలి ఎపిగ్రఫీ మ్యూజియం.. సాలార్జంగ్ మ్యూజియంలో ఏర్పాటు చేసినం దుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ ఎపిగ్రఫీ మ్యూజియంలో ప్రాచీన శాసనాల ప్రదర్శన, వాటిపై అధ్యయనం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో దేశంలో మొదటి ఎపిగ్రఫీ మ్యూజియాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఇవాళ భూమి పూజ చేసుకున్నామన్నారు. శిలా శాసనాలను కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. దేశంపై అనేక మంది దండయాత్రలు చేయడం వల్ల గత చరిత్ర శిలా శాసనాలు కనుమరుగయ్యాయన్నారు. శిలా శాసనాలపై రకరకాల లిపి ఉంటుంది, అది వారి జీవన విధానానికి అద్దంపడు తోందని అన్నారు. శాసనాలు దేశ చరిత్రకు వెన్నెముక లాంటిదన్నారు. శాసనాలను కాపాడాల్సిన బాధ్యత, భవిష్యత్

మిగతా.. 2లో

- మాజీ సిఎస్ సోమేశ్ బూబాగోతం కూడా వెల్లడిస్తాం
- కమిషన్ల కోసమే కెసిఆర్ కాళేశ్వరం నిర్మాణం
- బిఆర్‌ఎస్ నేత విమర్శలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



# అసెంబ్లీలో బిఆర్‌ఎస్ నేతల బండారం బయటపెడతాం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (వెలుతురు):** అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల బండిరం బయట పడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. ధరణి పేరుతో కోట్లు దోచుకున్నారని.. వారం రోజుల్లో మాజీ సీఎస్ సోమేష్ కుమార్ 5 వేల ఎకరాల భూమి భాగోతం బయటకు వస్తుందని తెలిపారు. కమిషన్ల కోసమే మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... దక్షిణ తెలంగాణను నట్టేట ముంచి.. ప్రస్తుతం ఇక్కడ తాగునీరు లేకుండా కేసీఆర్ చేశారని మండిపడ్డారు. కుర్చీ వేసుకుని ఎస్ఎల్ బీసీ సొరంగం పూర్తి చేస్తామని చెప్పిన కేసీఆర్ ఏనాడూ ఆ ప్రాజెక్టును పట్టించు కోలేదని చెప్పారు. కాళేశ్వరం కంటే ఏడాది ముందు మొదలు పెట్టిన డిండి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కమిషన్ల కోసం

మిగతా.. 2లో



## రేవంత్ నిర్ణయాలపై తెలంగాణవాదుల్లో సానుకూలత

- జయజయహే రాష్ట్రగీతంగా మార్చడంపై హర్షాతిరేకాలు
- జాతి అస్తిత్వం కోసమే అంటూ రేవంత్ ట్వీట్

**హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంచలన నిర్ణయాలు తీసుకుంటూ వార్తల్లో నిలుస్తోంది. తెలంగాణ ఉద్యమకారులు, మేధావుఉల కూడా ప్రబుత్వ నిర్ణయాలపై సానుకూలంగా స్పందిస్తున్నారు. కేబినెట్ సమావేశంలో రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుతం రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించడం.. అలాగే వాహన రిజిస్ట్రేన్లలో ఇక నుంచి టీఎస్ బదులు టీజీగా మారుస్తూ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో మారుతున్న

మిగతా.. 2లో



## జార్ఖండ్‌లో సంకీర్ణ సర్కార్ విజయం

- బల పరీక్షలో నిరూపించుకున్న చంపయీ సోరెన్ ప్రభుత్వం

**జార్ఖండ్,ఫిబ్రవరి5(వెలుతురు):** జార్ఖండ్‌లో చంపయీ సోరెన్ ప్రభుత్వం బలనిరూపించుకుంది. బల పరీక్షలో సీఎం చంపయీ సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ సర్కార్ విజయం సాధించింది. మొత్తం అసెంబ్లీలో 81 మంది ఎమ్మెల్యేలున్నారు. అందులో 47 మంది చంపయీ సోరెన్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. 29 మంది వ్యతిరేకంగా ఓటేశారు. ఈ విశ్వాస

మిగతా.. 2లో

## విద్యార్థినుల ఆత్మహత్యపై అనుమానాలు..!

- మృతదేహాలపై గాయాల మరకలు
- హాస్టల్ ఎదుట బందువుల ఆందోళన
- వార్డెన్ సహా పలువురి అరెస్ట్

**భువనగిరి,ఫిబ్రవరి5 (వెలుతురు):** భువనగిరి జిల్లా కేంద్రంలోని హాస్టల్ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినుల భవ్య (15), వైష్ణవి (15)ల ఆత్మ హత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతదేహాలపై గాయాలు, పంటిగాట్లు ఉన్నట్లు ఇరువురి బాలికల

మిగతా.. 2లో



## దేశంలో భయపెడుతున్న మంకీ ఫీవర్ కేసులు

- కర్నాటక, మహారాష్ట్ర, గోవాలో నమోదు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు):** దేశంలో మంకీ ఫీవర్ కేసులు భయపెడుతున్నాయి. మంకీ ఫీవర్ దేశంలోని కర్నాటక, మహారాష్ట్ర, గోవాలో ఎక్కువగా కేసులు నమోదయ్యాయి. మంకీ ఫీవర్ కొన్ని పరిస్థితుల్లో ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు తెలిపారు. ముఖ్యంగా కర్నాటకలో భారీగా

మిగతా.. 2లో



## లక్నో జైలులో హెచ్ఐవి కలకలం

- 63 మంది ఖైదీలకు నిర్ధారణ

**లక్నో,ఫిబ్రవరి5(వెలుతురు):** ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నో జిల్లా కారాగారంలో కలకలం రేగింది. అందులో శిక్ష అనుభవిస్తున్న 63 మంది ఖైదీలకు హెచ్ఐవీ పాజిటివ్ అని నిర్ధరణ అయ్యింది. డిసెంబర్‌లో నిర్వహించిన పరీక్షల్లో 36 మందికి ఈ

మిగతా.. 2లో



# పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే.. కఠిన శిక్షలు

**మొదటి పేజీ తరువాయి..**

ఏళ్ల తరబడి కోచింగ్‌లు తీసుకుంటూ.. ఉద్యోగమే లక్ష్యంగా చదువుకున్న వాళ్లు మాత్రం అన్యాయానికి గురవుతుంటారు. వీటిన్నంటిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర సర్కార్ సరికొత్త నిర్ణయం తీసుకుంది. పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించేలా పార్లమెంట్‌లో బిల్లు తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అక్రమార్కులను అడ్డుకునేందుకు వీలుగా పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లును లోక్‌సభ లో కేంద్రం ప్రవేశపెట్టింది. నేరం గనుక రుజువైతే గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, రూ. కోటి వరకు జరిమానా విధించనుంది. ఈ బిల్లుతో ముఠాలు, మాఫియాపై కేంద్రం ఉక్కుపాదం మోపనుంది. అలాంటి వారితో చేతులు కలిపే ప్రభుత్వ అధికారులను కూడా కఠినంగా శిక్షించనున్నారు. గుజరాత్, బిహార్, రాజస్థాన్, హర్యానా వంటి రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా పలు పోటీ పరీక్షలు వాయిదా పడ్డాయి. దీంతో కేంద్రం ఈ చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. యువతకు భరోసా ఇచ్చేందుకే ఈ బిల్లు తీసుకొచ్చామని.. విద్యార్థుల లక్ష్యంగా ఈ బిల్లు తీసుకురాలేదని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంలో ఈ బిల్లు గురించి ప్రస్తావించారు. పరీక్షల్లో అవకతవకల విషయంలో యువత ఆందోళన ప్రభుత్వానికి తెలుసని, ఈ సమస్యపై కఠినంగా వ్యవహరించేందుకు ఒక కొత్త చట్టాన్ని రూపొందించాలని నిర్ణయించిందని వెల్లడించారు. తెలంగాణలో కూడా టీఎస్‌సీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి. దీంతో ఆ పరీక్షలన్నీ రద్దు చేయబడ్డాయి. అక్రమాలకు పాల్పడ్డ నిందితులంతా జైల్లో మగ్గుతున్నారు. ఇక రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్ ఏర్పడిన తర్వాత టీఎస్‌పీఎస్‌ను పూర్తిగా ప్రక్షాళన చేశారు.

# రేవంత్ నిర్ణయాలపై తెలంగాణవాదుల్లో సానుకూలత

**మొదటి పేజీ తరువాయి..**

విధానాలు, కేబినెట్‌లో తీసుకున్న సంచలన నిర్ణయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒక జాతి అస్థిత్వానికి చిరునామా ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమే. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముందుకు వెళు న్నాం. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా తెలంగాణ తల్లిని రూపొందిస్తాం. రాచరికపోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నం రూపొందిస్తాం. వాహన రిజిస్ట్రేషన్లలో టీఎస్ బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిన టీజీ అక్షరాలు ఉంటాయి. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే మా నిర్ణయాలు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# లక్నో జైలులో హెచ్‌ఐవి కలకలం

**మొదటి పేజీ తరువాయి..**

వైరస్ సోకినట్లు తేలగా.. తాజాగా ఆ సంఖ్య మరింత పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, వైరస్ వ్యాప్తికి గల కారణాలపై స్పష్టత కొరవడింది. వీరిలో చాలామందికి డ్రగ్స్ తీసుకునే అలవాటుందని, వాటిని శరీరంలోకి ఎక్కించుకునే క్రమంలో ఒకరు ఉపయోగించిన సిరంజిని మరొకరు వాడటం వల్లే ఈ వైరస్ వ్యాపించిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. వీరందరికీ ముందే హెచ్‌ఐవీ ఉందని, ఈ జైలులోకి వచ్చిన తర్వాత ఎవరికీ సంక్రమించలేదని అంటున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో బాధితులందరికీ లఖ్‌నవూలోని ఓ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు జైలు అధికారులు తెలిపారు. వారి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో ఈ జైలులో ఇంతపెద్ద మొత్తంలో హెచ్‌ఐవీ కేసులు బయటపడటం ఇదే తొలిసారి. దీనికి గల కారణాలను గుర్తించేందుకు ప్రత్యేకంగా దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కసారిగా భారీ సంఖ్యలో కేసులు నమోదుకావడంతో ఇక్కడి మిగతా ఖైదీల ఆరోగ్యం, భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. కేసుల సంఖ్య పెరగకుండా వైద్యారోగ్యశాఖ సూచన మేరకు నియంత్రణ చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

# దేశంలో భయపెడుతున్న మంకీ ఫీవర్ కేసులు

**మొదటి పేజీ తరువాయి..**

పెరుగుతున్న మంకీ ఫీవర్ కేసులతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఉత్తర కన్నడ జిల్లాలో మంకీ ఫీవర్ వేగంగా విస్తరిస్తున్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు గుర్తించారు. ఇప్పటికే 31 మందికి ఈ వ్యాధి సోకింది. 12 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగతా 19మంది ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వ్యాధి సోకిన వారి పరిస్థితి నిలకడగానే ఉంది.. ఎవరికి సీరియస్‌గా లేదని చెప్పారు అధికారులు. క్యాసనూర్ ఫారెస్ట్ డిసీజ్‌గా పిలుస్తున్న మంకీ ఫీవర్ తొలి కేసు జనవరి 16న నమోదైంది. ఇది ముఖ్యంగా జంతవుల నుంచి మనుషులకు సోకుతుంది. కోతుల్లో కనిపించే పేలు మనుషులను కాటు వేయడం ద్వారా ఇది మనుషులకు సోకుతున్నట్లు వైద్యులు గుర్తించారు. కేడీఎఫ్‌తో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మంకీ ఫీవర్‌తో ఒక్కసారిగా ఆకస్మికంగా జ్వరం, తీవ్రమైన కండరాల నొప్పి, అలసట తదితర లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెప్పారు. వ్యాధి తీవ్రత పెరుగుతున్న సమయంలో వాంతులు, మోషన్స్ తదితర సమస్య లుంటాయని తెలిపారు. మంకీ ఫీవర్ తీవ్రమైన సందర్భాల్లో ముక్కు నుంచి రక్తస్రావం, చిగుళ్ల నుంచి రక్తస్రావం జరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెప్పారు. కొందరు వ్యక్తుల్లో వణుకు, అసాధారణంగా నడక, మానసిక గందరగోళం, కొత్తగా నాడీ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. మంకీ ఫీవర్ బారినపడిన సమయంలో లక్షణాలు ముందుగానే గుర్తించి సరైన చికిత్స సరైన చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే కేఎఫ్‌డీకి నిర్ధిష్టంగా చికిత్స ఏమీ లేదు. మంకీ ఫీవర్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే వ్యక్తులంతా పేల బారినపడకుండా ఉండేందుకు ఒంటిని కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# విద్యార్థినుల ఆత్మహత్యపై అనుమానాలు..!

**మొదటి పేజీ తరువాయి..**

కుటుంబ సభ్యులు తెలిపారు. బాలికల హాస్టల్ లోకి వచ్చిన కొందరు ఆటో డ్రైవర్లు బాలికలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు తమకు తెలిసిందని వారు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సూసైడ్ నోట్ పైనా వారు అనుమానాలు వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ హాస్టల్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా.. పోలీసులు అక్కడకు వెళ్లి ఆందోళనకారులకు సద్దిచెప్పారు. మరోవైపు, ఈ కేసులో వార్డెన్ శైలజతో పాటు వంట మనుషులు, పీఈటీ, ట్యూషన్ టీచర్, ఓ ఆటో డ్రైవర్ పై పోలీసులు కేసు నమోదు చేసి వారిని విచారిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం రాత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థినులు హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. హైదరాబాద్ లోని హబ్సిగూడకు చెందిన భవ్య (15), వైష్ణవి (15) హాస్టల్ లో ఉంటూ పట్టణంలోని రెడ్డివాడ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. రోజూ మాదిరిగానే శనివారం స్కూలుకు వెళ్లిన విద్యార్థినులు సాయంత్రం హాస్టల్ కు వచ్చారు. తర్వాత వసతి గృహంలో నిర్వహించే ట్యూషన్ కు హాజరు కాలేదు. టీచర్ పిలిచినా.. తాము రాత్రి భోజనం చేసి వస్తామని చెప్పి గదిలోనే ఉండిపోయారు. భోజనానికి కూడా రాకపోవడంతో ఓ విద్యార్థిని వారి గది వద్దకు వెళ్లి చూడగా.. ఇద్దరు విద్యార్థినులు రెండు ఫ్యాన్లకు ఉరి వేసుకుని కనిపించారు. ఈ విషయాన్ని సిబ్బందికి తెలియజేయగా.. వారు వెంటనే అంబులెన్సును రప్పించి ఇద్దరినీ జిల్లా కేంద్రా సుపత్రికి తరలించారు. విద్యార్థినులను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. సంఘటనా స్థలంలో ఓ సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. స్నేహితులైన ఇద్దరు బాలికలు తమను వేధింపులకు గురి చేశారంటూ కొందరు 7వ తరగతి విద్యార్థినులు పీఈటీకి ఫిర్యాదు చేశారు. ఆమె వసతి గృహం వాడన్ శైలజకు సమాచారం ఇవ్వగా.. ఆమె ఇద్దరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ విషయాన్ని బాలికల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో తమపై ఫిర్యాదు చేశారనే మనస్తాపంతో, అవమానంగా భావించిన ఇద్దరు బాలికలు ఆత్మహత్యకు పాల్పడ్డారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనా స్థలంలో పోలీసులకు ఓ సూసైడ్ నోట్ లభ్యమైంది. 'మేము వెళ్లిపోతున్నం దుకు అందరూ మమ్మల్ని క్షమించండి. మేం తప్పు చేయకపోయినా అందరూ మమ్మల్ని మాటలు అంటుంటే వాటిని తీసుకోలేకపోతున్నాం. మమ్మల్ని శైలజ మేడం తప్ప ఎవ్వరూ నమ్మడం లేదు. మా బాధ ఎవరికీ చెప్పుకోలేక ఇలా వెళ్లిపోతున్నాం. మా ఇద్దరినీ ఒకే చోట సమాధి చెయ్యండి.' అని సూసైడ్ నోట్ లో రాసి ఉంది. అయితే, తమ పిల్లలది ఆత్మహత్య కాదని.. హత్య అని విచారించి తమకు న్యాయం చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.

# త్వరలోనే జ్ఞానవాపిపై నిజానిజాలు బయటకు వస్తాయి

**మొదటి పేజీ తరువాయి..**

తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. రకరకాల లిపిల రూపంలో శాసనాలు కనిపిస్తున్నాయన్నారు. శిలా శాసనాలపై లిఖించిన లిపిని డీ కోడ్ చేసే అధ్యయన సిస్టం ఈ మ్యూజియంలో ఉంటుందన్నారు. గతంలో ఇట్లాంటి మ్యూజియం పెట్టుకునేందుకు భూమి కోసం కెసిఆర్ కు అనేక సార్లు లేఖలు రాశాను, జవాబు రాలేదన్నారు. ఏపి గ్రఫీ మ్యూజియా%శీ% ఏర్పాటుకు ప్రధాని కృషి ఉంది.. ప్రధానికి ప్రత్యేక దున్యవాదాలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో ఈ మ్యూజియాన్ని తీర్చిదిద్దబోతున్నామన్నారు. శిలా శాసనాలపై ఉన్న లిపిలను డిజిటలైజ్ చేసి, అందరికీ అర్థమయ్యేలా వారి వారి మాతృ భాషల్లోకి మార్చేందుకు కృషి చేస్తామన్నారు. జ్ఞానావాపిలో అనేక శాసనాలు ఉన్నాయని, జ్ఞానవాపిలో లో ఉన్న చరిత్రను ప్రజల ముందుకు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎపిగ్రఫీ డిపార్ట్మెంట్ కృషితో గ్నానవాపిలో ఉన్న ఆధారాలను రీసెర్చ్ చేసి కోర్టు ముందు ఉంచారన్నారు. కోర్టు చాలా తక్కువ సమయం ఇచ్చిందని, త్వరలోనే జ్ఞానవ్యాపి పై నిజ నిజాలు బయటకు వస్తాయన్నారు. గత చరిత్ర అంతా శిలాశాసనాల మీదే ఉండేదని, భావితరాల కోసం శిలా శాసనాల చరిత్ర కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనేక దండ యాత్రల వల్ల దేశంలో శిలా శాసనాలు ధ్వంసం అయ్యాయని, దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఎప్పుడు మరువకూడదన్నారు.



సాలార్జంగ్ మ్యూజియం రూపు రేఖలు మార్చామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో శాలర్జంగ్ మ్యూజియాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఆధునిక టెక్నాలజీతో ఇంకా మెరుగ్గా మ్యూజియాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ ఎపిగ్రఫి మ్యూజియం రీసెర్చ్ చేసే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాతే దేశంలో మ్యూజియంలు ఆధునిక టెక్నాలజీ తో అభివృద్ధి చెందాయన్నారు. మన దేశ చరిత్రను, శిలా శాసనాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సైన్స్ మ్యూజియాన్ని హైదరాబాద్‌కు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. శుభాష్ చంద్ర బోస్ త్యాగం మరువలేనిదన్నారు. బోస్ జీవిత చరిత్ర ఆధారంగా మ్యూజియాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచంలో అతిపెద్ద మ్యూజియం డిల్లీ రాష్ట్రపతి భవనానికి అటూ ఇటూ నార్త్ సౌత్ బ్లాక్ లో ఏర్పాటు కాబోతుందని తెలిపారు. 1947 నుంచి నేటి వరకు వివిధ దేశాలు కొల్లగొట్టిన శాసనాల చరిత్రను తిరిగి దేశానికి తెచ్చేందుకు కృషి జరుగుతోందన్నారు. మోడీ చొరువతో వివిధ దేశాలనుంచి 314 దేశ కళా సంపదను దేశానికి తీసుకొచ్చామన్నారు. శిలా శాసనాలు, నాణేలు, గత సంపద ఎక్కడ కనిపించినా రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించాలన్నారు. దేశ అస్తిత్వానికి ప్రతీకలు శాసనాలని, దేశ చరిత్ర భావితరాలకు తెలియజేసేందుకు మోడీ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఐదు నెలల్లో ఎపిగ్రఫీ మ్యూజియం రూపుదిద్దుకావాలని అధికారులకు కిషన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు.

# అసెంబ్లీలో ఇక జలయుద్ధం

**మొదటి పేజీ తరువాయి..**

కూడా సై అన్నారు. అసెంబ్లీలో కడిగి పారేస్తామని హెచ్చరించారు. మొత్తంమీద ఈ అంశం రానున్న అసెంబ్లీలో వాడీవేడీ చర్చలకు, వాగ్వాదాలకు దారితీసే అవకాశం ఉంది. ఈ క్రమంలో కృష్ణా జలాలపై సై అంటే సై అంటున్నాయి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు. ప్రాజెక్టుల అప్పగింత, నీళ్ల కేటాయింపులపై అసెంబ్లీ వేదికగా బిగ్ ఫైట్‌కు సిద్ధం అయ్యాయి. ఈ రకంగా వచ్చే అసెంబ్లీ వేదికగా తెలంగాణలో మరోసారి జలయుద్ధానికి సిద్ధం అయ్యాయి అధికార, విపక్షాలు. కృష్ణా జలాలపై కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య వార్ ఆఫ్ వర్డ్స్ జరిగాయి. కేంద్రంతో లాలూచీ పడి ప్రాజెక్టులు అప్పగించారని బీఆర్ఎస్ విమర్శిస్తే.. అందుకు బీజం వేసిందే మీరంటూ.. స్వయంగా సీఎం రేవంతే కౌంటర్ ఇచ్చారు. 60 ఏళ్లలో జరగని అన్యాయం.. తెలంగాణకు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలోనే.. ఏపీలో కొత్త ప్రాజెక్టులు వచ్చాయన్నారు సీఎం రేవంత్. పోతిరెడ్డిపాడు, మచ్చుమర్రి.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటివి కడుతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. కృష్ణా నీళ్లు శ్రీశైలం చేరకముందే.. తోడుకుపోయేలా ఏపీ సీఎం జగన్ ఎత్తులు వేస్తే.. ఇంటికి పిలిచి పంచభక్ష పరమాన్నాలతో భోజనాలు పెట్టారన్నారు రేవంత్. కేసీఆర్ ఇంట్లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ జీవో తయారైందని ఆరోపించారు.

ప్రాజెక్టుల అప్పగింతకు, 299 టీఎంసీల వాటాకు కేసీఆర్ అంగీకరించారని.. వీటిపై అసెంబ్లీ వేదికగా చర్చిద్దామని సవాల్ విసిరారు. రేవంత్ సవాల్‌కు స్పందించిన హరీష్‌రావు.. అసెంబ్లీలో దిమ్మతిరిగే సమాధానం ఇస్తామన్నారు. చర్చకు తాము సిద్ధమని.. కాంగ్రెస్ బండారం అసెంబ్లీలోనే బయట పెడతామన్నారు హరీష్. మామ అల్లుళ్లు కలిసి తెలంగాణకు అన్యాయం చేశారని కేసీఆర్, హరీష్‌రావుపై రేవంత్ విమర్శలు చేస్తే.. తెలంగాణకు అన్యాయం చేసే బిల్లు పెట్టిందే.. మీ మామ అంటూ హరీష్ కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ముందు కృష్ణా జలాల వివాదం తెలంగాణలోని అధికార–విపక్షాల అస్త్రంగా మారింది. తప్పు మీదంటే మీదని ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. అసెంబ్లీలోనే తేల్చుకుందాం అంటూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సవాళ్లు చేసుకున్నాయి. ఈ నెల 8 నుంచి జరిగే బ్జడెట్ సమావేశాల్లో.. కృష్ణా నీళ్లపై హాట్ హాట్ డిస్కషన్ జరిగే అవకాశం ఉంది.మరోవైపు కృష్ణా ప్రాజెక్టుల వివాదం, సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కృష్ణా నదీ జలాలపై రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరిని కేసీఆర్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు తప్పుబట్టారు. అలాగే తెలంగాణ కేబినెట్ తీసుకున్న పలు నిర్ణయాలను ఖండించారు.

# జార్ఖండ్‌లో సంకీర్ణ సర్కార్ విజయం

**మొదటి పేజీ తరువాయి..**

తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత సీఎం చంపయీ సోరెన్, మాజీ సీఎం హేమంత్ సోరెన్ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీజేపీ యత్నించిందని సీఎం చంపయీ సోరెన్ అన్నారు. హేమంత్ సోరెన్‌పై తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. తాను హేమంత్ కు పార్ట్–2 అని చంపయీ తనను తాను వర్ణయించుకున్నారు.భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మాజీ సీఎం సీఎం హేమంత్ సోరెన్ ఈడీ కస్టడీలో ఉన్నారు. ఆయన బల నిరూపణ పరీక్షలో పాల్గొనేందుకు కోర్టు అనుమతించింది. ఈ క్రమంలోనే తమ కస్టడీలో ఉన్న హేమంత్ సోరెన్ ఈడీ అధికారులు అసెంబ్లీకి తీసుకొచ్చారు. బలపరీక్షలో మాజీ సీఎం ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే అసెంబ్లీ ప్రశంగం కూడా చేశారు. జనవరి 31 రాత్రి.. దేశంలో ఓ సీఎం అరెస్టయ్యారని హేమంత్ మండిపడ్డారు. దాని వెనక రాజ్‌భవన్ జోక్యం ఉందని తాను నమ్ముతున్నానని తీవ్ర ఆరోపణలు చేశారు. తనపై ఉన్న ఆరోపణలను ఈడీ నిరూపిస్తే.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. చంపయీ సోరెన్ పూర్తి మద్దతు ఉందని స్పష్టం చేశారు. కానీ సీఎం పదవికి రాజీనామా చేసిన తర్వాతే హేమంత్‌ను అరెస్ట్ చేశారు.

# అసెంబ్లీలో బిఆర్ఎస్ నేతల బండారం బయటపెడతాం

**మొదటి పేజీ తరువాయి..**

కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కుంగి పోయిందన్నారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో కుమ్మక్కై దక్షిణ తెలంగాణను సీఎం కేసీఆర్ నాశనం చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ తర్వాత నల్గొండలో మీటింగ్ పెడితే ప్రజల్లో కేసీఆర్‌పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు. నల్గొండకు కేసీఆర్ వస్తే ప్రజలు తిరగబడి తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు.

బస్సులో వస్తే రోడ్లపై ఆపి కొడతారని.. మిలిట్రీను తెచ్చుకున్నా సరే.. కేసీఆర్‌కు ప్రజల చేతిలో పరభావం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ప్రజలకు చేసిన మోసాలకు కేసీఆర్, హరీష్ రావు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ చేసింది మామూలు మోసం కాదని..జిల్లాకు జరిగిన అన్యాయం తలచుకుంటేనే తన రక్తం మరిగిపోతోందన్నారు. ఒక్కో ఎమ్మెల్యేను 50, 60 వేల ఓట్లతో ఓడించినా బుద్ధి రాలేదా..? అని ప్రశ్నించారు. చీఫ్ ఇంజనీర్ అయిన కేసీఆర్ ప్రాజెక్టులు ఆగం చేశారని ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించిందే బీఆర్ఎస్, కేసీఆర్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అంటేనే బొందల పార్టీ అని ఎద్దేవా చేశారు. నల్గొండ, భువనగిరి రెండు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాదన్నారు. మూట ముళ్లే రెడీ చేసుకుని దుబాయ్ వెళ్లేందుకు కేసీఆర్ స్పెషల్ ్లలట్ రెడీ చేసుకున్నారని సెటైర్లు వేశారు. తెలంగాణలో నీటి ప్రాజెక్టుల విషయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. కేఆర్ఎంబీకు కాంగ్రెస్ ప్రాజెక్టులను అప్పగించిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేసీఆర్ నీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ఆదివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి సమావేశంలో నిప్పులు చెరిగారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏపీకు మేలు జరిగేలా చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గులాబీ పార్టీ నేతలు ప్రతి ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి.. 400 సీట్లు..!

**మొదటి పేజీ తరువాయి..**

రాజకీయాలు చేస్తారు. ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలో తెలియని స్థితిలో విపక్షాలు ఉన్నాయి. వారి తీరుపై దేశ ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారు. దేశంలో ఒక మంచి విపక్షం ఉండాల్సిన అవసరం ఉంది. కానీ, ఆ పాత్రను పోషించడంలో కాంగ్రెస్ విఫలమైంది. వారసత్వమే కాంగ్రెస్ దుకాణం మూసివేతకు కారణమవుతోంది. దానికి మల్లికార్జున ఖర్గే, ఆజాద్ బాధితులయ్యారు అని విమర్శించారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, హోం మంత్రి అమిత్‌షాకు సొంత పార్టీలేమీ లేవని వ్యాఖ్యానించారు. ద

భారతీయుల శక్తి సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు ఎప్పుడూ నమ్మకం లేదని ప్రధాని ఆరోపించారు. ప్రధానిగా నెహ్రూ తన తొలి ప్రసంగంలోనే విదేశీయులతో పోలుస్తూ భారతీయులకు నైపుణ్యం లేదన్నారు. అప్పుడే ఆయన మన శక్తిపై విశ్వాసం వ్యక్తం చేయలేదు. నెమ్మదిగా, సోమరుల్లా పని చేస్తారని అన్నారు. ఇందిరాగాంధీ కూడా నెహ్రూ కంటే తక్కువేమీ కాదు. మనకి ఆత్మన్యూనత ఎక్కువని ఆమె చిన్నచూపు చూశారు. వారిద్దరికీ భారతీయుల శక్తిపై నమ్మకం ఉండేది కాదు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని, 5వ స్థానానికి తీసుకొచ్చాం. నేను మూడోసారి ప్రధాని అయ్యాక దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తా. మేం సాధించిన అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్‌కు వందేళ్లు పడుతుంది. మూడో దఫాలో మేం వికసిత్ భారత్ లక్ష్యాల కోసం పని చేస్తాం అని మోదీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 400 సీట్లు తథ్యమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కేవలం భాజపాకే 370కి పైగా సీట్లు వస్తాయన్నారు. మూడో విడత పాలనను వెయ్యేళ్ల పాటు గుర్తుంచుకునేలా పాలిస్తామన్నారు. ఇండియా కూటమి అలైన్‌మెంట్ దెబ్బతిందని ఎద్దేవా చేశారు. అందులో ఒకరిపై ఒకరికి విశ్వాసం లేదన్నారు. అలాంటప్పుడు ఆయా పార్టీలను దేశ ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు భాజపా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే ఎక్కువయ్యాయని గుర్తు చేశారు.

## నేడు 'ఇండియా ఎనర్జీ వీక్'ను ప్రారంభించనున్న మోడీ

**మొదటి పేజీ తరువాయి..**

ప్రధాని ప్రారంభించి, ఇండియా ఎనర్జీ వీక్‌ను ప్రారంభిస్తారని పేర్కొంది. ఎనర్జీ వీక్ అనేది భారతదేశం యొక్క అతిపెద్ద ఏకైక ఓమ్నిచానెల్ ఎనర్జీ ఎగ్జిబిషన్. దీని ప్రారంభోత్సవానికి వివిధ దేశాల నుండి దాదాపు 17 మంది ఇంధన మంత్రులు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో 900 మందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటారు. ఇది కెనడా, జర్మనీ, నెదర్లాండ్స్, రష్యా, బ్రిటన్, అమెరికా అనే ఆరు దేశాల నుండి పెవిలియన్లను కలిగి ఉంటుంది.

# శాంటియాగోలో ఆగని కార్చిచ్చు...

## 112 మంది మృతి, వందల మంది ఆచూకీ గల్లంతు

**శాంటియాగో,ఫిబ్రవరి5(వెలుతురు):** చిలీ దేశంలోని శాంటియాగో ప్రాంతంలో మూడు రోజుల క్రితం సంభవించిన కార్చిచ్చు ఇంకా చల్లారలేదు. ఇప్పటివరకు ఈ కార్చిచ్చులో 112 మంది మరణించారు. కార్చిచ్చు వల్ల వేల మంది గాయపడ్డారు. మంటల్లో వందలాది ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. కార్చిచ్చు వల్ల దాదాపు 1,600 మంది పూర్తిగా నిరాశ్రయులుగా మారారు. ఆ ప్రాంతంలో ఉన్న ప్రఖ్యాత బొటానికల్ గార్డెన్ అగ్నికి ఆహుతి అయింది. బొటానికల్ గార్డెన్‌ని 1931లో స్థాపించారు. నగరం చుట్టూ మంటల వేగంగా వ్యాపిస్తున్నాయి. కార్చిచ్చు వల్ల వియాడెల్ మార్ పట్టణంలో పరిస్థితులు దారుణంగా మారాయి. ఆ ప్రాంతాన్ని మంటలు చుట్టుముట్టాయి. ఆ ప్రాంతం అంతా పొగతో నిండిపోయింది. చాలా మంది ప్రజలు భయంతో తమ నివాసాల్లోనే సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.పెద్ద ఎత్తున చెలరేగుతున్న మంటలు దట్టమైన పొగ నేపథ్యంలో చాలా మంది ఇళ్లల్లోనే చిక్కుకుపోయారు. వియాడెల్ మార్‌లో పరిసర ప్రాంతాల్లో సుమారు 200 మంది ఆచూకీ తప్పిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో దాదాపుగా మూడు మిలియన్ల జనాభా నివాసం ఉంటున్నారు. పర్యాటకంగా ఈ ప్రాంతం ఎంతో ప్రసిద్ది చెందింది. ఈ ప్రాంతంలో వేసవిలో నిర్వహించే మ్యూజిక్ ఫెస్టివల్ ప్రపంచంలోనే విశేష ఆదరణ పొందింది.దేశ అధ్యక్షుడు గాబ్రియల్ బోరిక్ దేశ ప్రజలను



ఉద్దేశించి ప్రసంగించారు. రెండు రోజులు సంతాప దినాలను ప్రకటించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దగ్ధమైన ఇళ్లలో సహాయక సిబ్బంది ఇంకా గాలింపు చర్యలు చేపడుతున్నారని చెప్పారు. గాయాలతో ఆస్పత్రుల్లో చేరినవారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజలందరూ రెస్క్యూ టీంలకు సహకరించాలని బోరిక్ విజ్ఞప్తి చేశారు. వియా డెల్ మార్ పట్టణం వల్పారైజో రీజియన్ గవర్నర్ రోడ్రిగో కార్చిచ్చులపై పలు అనుమానం వ్యక్తం చేశారు. ఏవరో కావాలనే కార్చిచ్చుని సృష్టించారని ఆయన తెలిపారు. ఒకేసారి నాలుగు ప్రాంతాల్లో మంటలు చెలరేగడం అనేక అనుమానాలు రేకెత్తిస్తోందన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టామన్నారు. దర్యాప్తులో కార్చిర్చు ఎలా ఏర్పడిందో అసలైన విషయాలు వెలుగులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ ఘటనపై చిలీ అంతర్గత మంత్రి కరోలినా మట్లాడారు. దేశంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వాతవరణం ప్రతికూలంగా మారడంతో మంటలను అదుపు చేయటం కష్టంగా మారిందన్నారు. వల్పారైసో ప్రాంతంలో అత్యంత ఘోరమైన అగ్నిప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. ప్రజలందరు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. వల్పారైసో ప్రాంతంలో మూడు షెల్టర్ క్యాంపులను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. మంటలు వ్యాప్తి ఎక్కువగా ఉండటంతో ఆ ప్రాంతాలకు రెస్క్యూ టీమ్‌లు చేరుకోవటం మరింత కష్టంగా మారిందని తోహ్ చెప్పారు. మంటలను అదుపు చేసేందుకు 19 హెలికాప్టర్లు వినియోగిస్తున్నామన్నారు. మంటలను అదుపు చేసేందుకు 450 మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది పాల్గొంటున్నారని చిలీ అంతర్గత మంత్రి కరోలినా తోహ్ వెల్లడించారు.



## ఐ & బీ మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సంజయ్ జాజు

**హైదరాబాద్ పిఐబి వెలుతురు 05 ఫిబ్రవరి 2024:** శ్రీ సంజయ్ జాజు సోమవారం రోజున సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన తెలంగాణ కేడర్‌కు చెందిన 1992-బ్యాచ్ ఐ ఏ ఎస్ అధికారి. ఆయన బాధ్యతలు స్వీకరించిన తరువాత, మాజీ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర మరియు మంత్రిత్వ శాఖ మరియు వివిధ మీడియా విభాగాల ఇతర అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. శ్రీ జాజు గతం లో 2018 నుండి 2023 వరకు భారత ప్రభుత్వానికి అదనపు కార్యదర్శిగా మరియు అక్టోబర్ 2014 నుండి మార్చి 2018 వరకు నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆయన మే 2011 నుండి అక్టోబర్ 2014 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ (ఎలక్ట్రానిక్స్, ఐటి మరియు కమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్) కార్యదర్శిగా పనిచేశారు.







### మన చరిత్రకు, అస్థిత్వానికి, మన ప్రాచీన సంప్రదాయాలకు

# శిలాశాసనాలు ప్రతీక

### దేశంలోనే మొట్టమొదటి జాతీయ ఎపిగ్రఫీ మ్యూజియంకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 5, 2024:** దేశంలోనే మొట్టమొదటి జాతీయ ఎపిగ్రఫీ మ్యూజియంకు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ రోజు హైదరాబాద్‌లో శంకుస్థాపన చేశారు. సాలార్‌జంగ్ మ్యూజియంలో భారత పురాతత్వ సర్వేక్షణ సంస్థ (ASI) హైదరాబాద్ విభాగం ఏర్పాటు చేస్తోంది.

ఈ సందర్భంగా, కేంద్ర మంత్రి మాట్లాడుతూ, చారిత్రక సంపద అయిన శాసనాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మన చరిత్రకు, అస్థిత్వానికి, మన ప్రాచీన సంప్రదాయాలకు శిలాశాసనాలు ప్రతీక అని, ఆనాటి వ్యాపార కళా, ఆర్థిక, పాలనా వ్యవస్థల గురించి చెప్పే అంశాలు శాసనాలలో ప్రతిఫలిస్తాయని మంత్రి అన్నారు. చరిత్ర పునర్‌నిర్మాణానికి ఆధారాలు భారతీయ జీవన స్థితిగతులకు శాసనాలే మూలమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

శాసనాలు, తామ్ర పత్రాలు, శిలా శాసనాలు లేదా ఏదైనా పురాతన చారిత్రక వస్తువులు ఎక్కడైనా లభిస్తే, వెంటనే పురావస్తు శాఖ వారికి లేదా ప్రభుత్వ దృష్టి వెంటనే తీసుకురావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో శాసనాల మ్యూజియం ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకోవటంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలపుతూ, శాసనాల డిజిటలైజ్ ప్రక్రియ వేగంగా జరుగుతోందని, ప్రపంచ ఎపిగ్రఫీ కేంద్రంగా మారేలా సకలసదుపాయాలతో మ్యూజియంను తీర్చిదిద్దుతున్నట్లు ఆయన చెప్పారు.

ప్రముఖ ఎపిగ్రఫిస్టు టి.ఎస్. రవిశంకర్ మాట్లాడుతూ, శాసనాల పరిరక్షణ, అధ్యయనానికి సంబంధించి ఎపిగ్రఫీ మ్యూజియం ఒక విలక్షణ సదుపాయమని పేర్కొన్నారు. తెలంగాణాలో లభ్యమైన శాసనాలను ఈ మ్యూజియంలో ఉంచుతున్నట్లు, ఇంటరాక్టివ్, డిజిటల్ బుక్ రూపంలో కూడా శాసనాలను అందుబాటులో ఉంచుతున్నట్లు, హిందీ, ఇంగ్లీషు బ్రాహ్మీ భాషలలో కూడా ఈ శాసనాలు అందుబాటులోకి తెస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎపిగ్రఫిస్టు ఎన్.ఎస్. రామచంద్రమూర్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాలలో వివిధ కాలాలకు చెందిన శాసనాలు, దేశంలో వివిధ కాలాల్లో ఆయా ప్రాంతాలు పోషించిన కీలక పాత్రను ప్రతిఫలిస్తాయని అన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, భాషా అంశాలకు సంబంధించిన పలు అంశాలను తెలియజేస్తాయని తెలిపారు.

ఎఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్ గురుమీత్ సింగ్ చావ్లా మాట్లాడుతూ, పలు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాలు ఈ శాసనాలను అర్థం చేసుకోవటానికి వినియోగించినట్లు తెలిపారు.

సాలార్ జంగ్ మ్యూజియం క్యూరేటర్ డాక్టర్ ఘనశ్యామ్ కుసమ్, ఎఎస్ఐ డైరెక్టర్ ఎపిగ్రఫీ మునిరత్నం, పురాతత్వ విభాగం ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఇంటి స్థలం కబ్జాకు దళిత కార్డు...


**కొన్నామంటున్నారు కానీ పేపర్స్ లేవంటున్నారు..!**

**ప్లాట్‌కు సంబంధించిన పత్రాలన్నీ ఉన్న వ్యక్తిపై దౌర్జన్యం చేస్తున్నారు..!**

**అధికారులు వార్నింగ్ ఇచ్చిన ఆగని వైనం.**

**దౌర్జన్యకాండకు తెరలేపిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటున్న బాధితుడు.**

**వెలుతురు, కోదాడ 5 ఫిబ్రవరి 2024:** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలో మోతె మండలం మరియు గ్రామ సర్వేనెంబర్ 238లో ప్లాట్ నెంబర్ 77 గల ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఎల్లంకి హరికృష్ణ, తండ్రి బిక్షం అనే వ్యక్తి కి ప్రభుత్వం ఇచ్చింది. అయితే హరి ప్రసాద్ గతంలోనే ఇట్టి స్థలంను పెన్సింగ్ వేసుకొని తన అదీనంలో ఉంచుకొని నిర్మాణం చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నాడు. ఆర్థిక వెసులుబాటు కలిగినప్పుడు నిర్మాణం చేపట్టుకుందామని కాస్త ఆగడంతో ఆ స్థలంపై కన్నేసిన కొందరు దుర్మార్గులు కబ్జా చేసేందుకు కొత్త నాటకానికి తెర లేపారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులతో కలిసివచ్చిన సోమబంగు సురేష్ అనే వ్యక్తి దౌర్జన్యంగా కడీలను విరగ్గొట్టి ఫెన్సింగ్ అంతా చిన్నా భిన్నం చేసి విఆర్వో సైదులు అనే వ్యక్తి నాకు ఇట్టి స్థలం అమ్మాడని నేను దళితుణ్ణని బెదిరింపులకు పాల్పడ్డడని బాధితుడు హరిప్రసాద్ పోలీస్ లతో మరియు అధికారులతో మొరపెట్టుకున్నాడు.. ఈ పరిస్థితి అంతటిని విచారణ చేసిన అధికారులు మరియు గ్రామస్తులు ఇది హరిప్రసాద్ కు చెందినదే అని చెప్పినప్పటికి వినకుండా దౌర్జన్యం చేస్తూ కబ్జాకు యత్నిస్తుండటం తో బాధితుడు హరిప్రసాద్ మీడియాతో ప్లాటుకు సంబందించిన అన్ని రకాల పత్రాలు చూపాడు. ఇదిలా ఉంటే సైదులు అనే వ్యక్తి సోమబంగు సురేష్ ను మోసం చేస్తే ఎల్లంకి హరిప్రసాద్ ప్లాట్ పై దౌర్జన్యం చేయటంపై గ్రామస్తులు అశ్చర్యం వ్యక్తం చేశారు. దళితుడనే సాకు చూపి ఇలా దౌర్జన్యాలకు పాల్పడటం సబబు కాదని, అధికారులు కూడా ఇటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇలా రౌడీఇజం చేసి అక్రమ మార్గంలో కులం కార్డు వాడే వ్యక్తులపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని ప్రజలు కోరారు. అలాగే కొందరు వార్త పత్రికల వారు సైతం నిజనిజాలు తెలుసుకొని వార్తలు ప్రచూరించాలని లేని పక్షంలో ఇటువంటి దుర్మార్గులు మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉందని కావున దయచేసి వాస్తవాలను గ్రహించి నిజాలు రాయాలని బాధితుడు మీడియాను కోరారు.





# సంపాదకీయం..

## రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న నేతలు!

మరోమారు ఎన్నికలకు వెళుతున్నాం. ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. కొత్త పాలకులు వస్తున్నారు. కానీ పాలనలో మాత్రం మార్పు కానరావడం లేదు. యధారాజా ..తథా ప్రజా అన్నచందంగా కేంద్రం బాటలోనే రాష్ట్రాలు నడుస్తున్నాయి. ఎంత వెనకేసుకుందామా అన్నదే అందిర లక్ష్యం అయ్యింది. రాజ్యాంగ స్ఫూర్తికి విగాతం కలిగేలా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఇలా ఎన్నిసార్లు ఎన్నికలు వచ్చినా పాలకుల్లో చిత్తశుద్ది లేని కారణంగా ప్రజల జీవన విధానంలో మార్పులు రావడం లేదు. నిరుద్యోం తీరడం లేదు. నిజానికి భారత రాజ్యాంగం ఈ దేశ ప్రజలందరినీ సమస్కంధులుగా, సమాన వాటాదారులుగా ప్రకటించింది. అయినప్పటికీ ఇంకా ఇన్ని కోట్లమంది ప్రజలు నిస్సహాయులుగా నిరుపేదలుగా మిగిలి పోవడానికి కారణం ఏమిటి? ఇది రాజ్యాంగం లోపమా.. లేక నాయకుల లోపమా అన్నది చర్చించాలి. భారత రాజ్యాంగాన్ని మార్చాలన్న ప్రతిపాదనలపై రాజకీయా పార్టీల నేతలు చర్చించాలి. ఎక్కడ వైఫల్యం చెందుతున్నామో గుర్తించాలి. రాజ్యాంగ ఇంతకాలం కేవలం రాజకీయనాయకుల అవసరాలను మాత్రమే తీర్చింది. పెత్తందారీలకు మాత్రమే మేలు చేసింది. బడాబాబులను మరింత పెద్దవారుగా ఎదగడానికి దోహదపడింది. సామాన్యులు సామాన్యులగానే ఉండి పోయారు. విద్య,ఉద్యోగం,వైద్యం వంటి వాటిల్లో ఖచ్చితమైన హామీని పొందలేకపోయారు. ఇవన్నీ చర్చించాల్సిన సమయం ఇప్పుడు వచ్చింది. రాజ్యాంగం లో ఉన్న అంశాలను చర్చించాలి. ఎక్కడ మనం విఫలం అయ్యమో చర్చించాలి. కారకులు ఎవరో తేల్చాలి. రాజ్యాంగం అంటూ మార్చాల్సి వస్తే రాజకీయ నాయకుల పెత్తనం లేకుండా ఉండేలా చూసుకోవాలి. రాజ్యాంగం అంటే శిలాశాసనంగా ఉండాలి. దానిని కాదని పక్కకు తొలగితే ఉరివేసే విధంగా శిక్షలు ఉండాలి. భయం ఉంటే తప్ప ప్రజలకు న్యాయం జరగదు. నిజానికి రాజ్యాంగాన్ని ప్రజలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరంపై చర్చచేయాలి. కేవలం కొన్ని చట్టాలను మార్చడం వల్ల లాభం లేదు. రాజకీయ నాయకుల అభీష్టం మేరకు కాకుండా ప్రజల ఆలోచనలకు అనుగుణంగా, సమాజాంలో అసవరాలకు అనుగుణంగా..మారిన ప్రపంచగతికి అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులపై చర్చించాల్సి ఉంది. ఒకే వ్యక్తి జీవిత పర్యంతం పదవులను పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. రిజర్వేషన్లు ఒకే కుటుంబంలో జీవితాంతం అనుభవించే దశ పోవాలి. 130 కోట్ల మందికి అనుగుణంగా రాజ్యాంగం మారాలి. అంతరికీ సమాన ఫలాలు దక్కేలా చట్టాలు ఉండాలి. రిజర్వేషన్ల ఫలాలు అన్ని కుటుంబాలకు వరుసగా అందాలంటే ఒక్కో కుటుంబానికి గరిష్టంగా రెండు పర్యాయాలు మాత్రమే దక్కాలి. రాజకీయంగా కూడా రిజర్వేషన్లు రావాలి. సర్పంచ్ మొదలు ఎంపిలు, ఎమ్మెల్యేల వరకు ఒక వ్యక్తి రెండు పర్యాయాలకు మించి పదవిలో ఉండకుండా.. అమెరికా తరహాలో రిజర్వేషన్లు ఉండాలి. అప్పుడు ప్రజలకు మరిన్ని అవకాశాలు వస్తాయి. మేధావుల సమక్షంలో ప్రజల అభీష్టం మేరకు మార్పులు,చేర్పులపై క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సూచనలు స్వీకరించాలి. ప్రస్తు రాజ్యాంగం మూలాలను విడవకుండా పటిష్ట రాజ్యాంగాన్ని పునర్ రచించుకునేందుకు సిద్దపడాలి. అలా చేయడం ద్వారా ప్రజలకు రాజ్యాంగ రక్షణ దక్కగలదు. నిరంతరా యంగా రాజకీయ నేతలు పదవులు పట్టుకుని వేలాడడం వల్లనే రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. పేదలకు రక్షణ కల్పించలేకపోతున్నది. రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా పాలన చేస్తున్నారు. తాము చెప్పిందే రాజ్యాంగం అన్నరీతిలో సాగుతున్నారు. అందరికీ సమాన స్థాయిలో నాణ్యమైన విద్య, వైద్యం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందివ్వలేకపోవడం వల్ల రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. ఇది రాజకీయ నాయకుల కురుచ బుద్ది వల్ల, స్వార్థం వల్ల, అధికార యావ వల్ల అని తేలింది.అందుకు కారణం రాజకీయాలే అని విద్యావేత్తలు, ఆర్థిక నిపుణులు, సామాజిక శాస్త్రవేత్తలు ఇప్పుడు ఆందోళన చెబుతు న్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తి కొరవడింది. అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టి ఆ మహానుభావుడి స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారు. దరికంపై విజయం సాధించ గలిగే చర్యలు జరగడంలేదు. నిర్ణయాలు ఉండడం లేదు. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించలేని జాతీయ విద్యావిధానం అవసరమా అన్నది చర్చించాలి. ఉద్యోగాలు కల్పించలేని చదువులు అవసరమా అన్నది చర్చించాలి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన దగ్గర్నుంచీ లెక్కలేసుకుంటే ప్రజలకన్నా వ్యాపారులు, కార్పోరేట్లు, రాజకీయ నేతలే బాగు పడ్డారు. వారికోసం ప్రజల జీవితాలను పణంగా పెడుతూ వస్తున్నారు. ఓట్లను కొల్లగొట్టి అధికారం చెలాయిస్తున్నారు. నీతి వాక్యాలు ప్రవచిస్తున్న రాజకీయ నాయకులు అంతా ఇందుకు అతీతం కాదు. రాజ్యాంగం పటిష్టంగా ఉండి..రాజకీయ నాయకుల పెత్తనం లేకుంటే ఇలా అనర్థాలు జరిగేవా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. పాలకులు అంటే పన్నులు వేయడం..తాము అనుకున్న పనులు చేసుకోవడం... దర్జాగా ఎసి గదుల్లో సుఖాలు అనుభవించడం.. ప్రత్యేక విమానాల్లో విహారాలు చేయడం వంటివన్నీ ప్రజల జీవితాలను పణంగా పెట్టి చేయాల్సిన ఆగత్యం ఉందా అన్నది ఆలోచనచేయాలి. గత కొన్నేళ్లు పార్లమెంట్ సమావేశాలు సరిగా సాగడం లేదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం,మద్దతు ధరలు,రైతుల సమస్యలు, కరోనా సమస్యల గురించి చర్చ చేయాల్సి ఉన్నా చేయడం లేదు. మన రాజ్యాంగం పటిష్టంగా ఉన్నా వీటిపై చర్చ జరగక పోవడానికి గల కారాణాలు ఏమిటన్నది ముందు చర్చించాలి. అంటే రాజకీయపెత్తనమే దీనికి కారణమని అర్థం అవుతోంది. ఇలా జరగడం అసవరమా అన్నది ముందుగా ఆలోచనచేయాలి. ఇందుకు గల కారాణాలను చర్చించడంలో తప్పులేదు.

## మోడీ ఛరిష్మాకు సవాల్‌గా ఎన్నికలు

రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ఒక రాజకీయ పార్టీగా బిజెపి భవిష్యత్‌కు కీలకం కానున్నాయి. అంతేగగాకుండా మోడీ ఛరిష్మాకు కూడా పరీక్ష అవుతుంది. భవిష్యత్ రాజకీయ మార్పులకు కారణభూతం కానుంది. అందుకే ఈ ఎన్నికలను బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడుతోంది. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న ఇప్పటికన్నా ఎక్కువ సీట్లు తెచ్చుకోవడం ఆ పార్టీకి అత్యవసరం. ముఖ్యంగా దేశంలోకెల్లా జనాభాలో, నియోజకవర్గాలలో పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ ఫలితాలు నిర్ణయాత్మకం కానున్నాయి. ఎటువంటి ప్రతికూల ఫలితాలు వెలువడినా ప్రధాని నరేంద్ర మోడీ పట్ల ప్రజాదరణ తగ్గిపోతుందనే సంకేతం వెలువడటం ఖాయం. 24 లోక్‌సభ ఎన్నికలపై అధికార, విపక్షాలు పట్టుదలగా పోరాడే అవకాశం ఉంది. మోడీ పాలనపై ఈ ఎన్నికలు ప్రభావం చూపే అవకాశం ఉంది. రాష్ట్రాల్లో బిజెపిలో అంతర్గతంగా కుమ్ములాటలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. వాటి ఫలితంగా పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా జాతీయ స్థాయిలో బిజెపికి ఇక దెబ్బపడనుంది. ఇండియా కూటమిలో లుకలుకలతో మరింతగా కాంగ్రెస్ దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ ఎన్నికలు కీలకం కావడంతోనే గత ఆరు నెలలుగా ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం వ్యూహంతోనే ఆయా రాష్ట్రాల్లో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో పర్యటనలు చేస్తున్నారు. రాజకీయంగా ఈ ఎన్నికలు మరో రెండు అంశాలపై ప్రభావితం చేయనున్నాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మినహా బిజెపికి ప్రజాకర్షణ గల బలమైన నాయకులు మరే రాష్ట్రంలో లేరు. సొంత బలంపై తమ అభ్యర్థులను గెలిపించుకోవడం బిజెపికి చాలా కీలకం కానున్నది. అప్పట్లో మిత్రపక్షంగా ఉన్న శివసేన ఇప్పుడు ప్రత్యర్థి శిబిరంలో ఉంది. చీలిపోయింది కూడా. దీంతో మహారాష్ట్రలో అధికారంలో ఉన్నా...అక్కడ ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది చర్చగా ఉంది. మరో పెద్ద రాష్ట్రమైన



తమిళనాడులో మిత్రపక్షం అన్నాడిఎంకె అధికారాన్ని కోల్పోయి, డిఎంకె మంచి ఆధిక్యతతో ఉంది. చివరకు కేంద్రంలో ఎవ్వరు అధికారంలో ఉంటే వారికి మద్దతు ఇస్తూ వస్తున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సహితం ఇప్పుడు స్వతంత్ర వైఖరి అవలంబించించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గోవాలో మనోహర్ పారికర్ మరణం తర్వాత బిజెపికి బలమైన నాయకత్వం లేకుండా పోయింది. పంజాబ్‌లో ఎప్పుడూ బిజెపి బలమైన రాజకీయ పక్షం కాదు. సుదీర్ఘ కాలం అకాలీదళ్ తో పొత్తు ఉండడంతో పట్టణ ప్రాంతాలలో కొన్ని సీట్లు గెల్చుకొంటూ వస్తున్నది. ముఖ్యంగా ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా, పంజాబ్ లలో కాంగ్రెస్ ఏమాత్రం కోలుకున్నా జాతీయ స్థాయిలో బిజెపి వ్యతిరేక కూటమికి నాయకత్వం వహించే అవకాశం కలిగిస్తుంది. తద్వారా బిజెపికి పెద్ద సవాల్ విసరగల సామర్థ్యాన్ని ఆ పార్టీ పెంచుకొనే అవకాశం ఉంది.

# జరగబోయే నేరంపై ఎఐ నిఘా?

పోలీసు వ్యవస్థ కన్నా ముందే నేరాన్ని పసిగట్టేంత దమ్ము ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వుంటుందా? అలా అయితే అట్లాంటిక్‌లో ఈ టెక్నాలజీని అన్ని రంగాల్లోనూ ఉపయోగిస్తున్నా అక్కడి క్రైమ్ రేట్ తగ్గుముఖం పట్టడం లేదు ఎందుకని..? ఇలా చాలా అనుమానాలకు దారి తీస్తోంది సరికొత్త టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. చాలా దేశాల్లో పోలీసు శాఖల్లో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎఐ) సేవలను వినియోగించుకోవడం ఈ మధ్య కాలంలో గణనీయంగా పెరిగిందనే చెప్పాలి. అమెరికాలోని సారా అనే మహిల గృహ హింస ఎదుర్కొంటున్నాని, తక్షణమే సహాయం చేయాలంటూ తన ఫోన్ నుండి ఎమర్జెన్సీ నంబర్‌కు డయల్ చేశారు. తన మాజీ భర్త దౌర్జన్యంగా ఇంట్లోకి ప్రవేశించడానికి ప్రయత్నాలు చేయడం చూసి ఆమె భయపడిపోయారు. కాల్ సెంటర్ వ్యక్తితో సారా మాట్లాడుతుండగానే ఆ కాల్‌ను ఎఐ సాఫ్ట్‌వేర్ సిస్టమ్ ట్రాన్స్ క్రైబ్ చేస్తుంది. అందతా బ్రిటన్ పోలీసు డేటాబేస్‌లో నిక్షిప్తమవుతుంది. సారా తన మాజీ భర్త పూర్తి పేరు, జన్మించిన తేదీని చెప్పగానే, ఆ ఎఐ సారా చెప్పిన వివరాలతో డేటాబేస్‌లో వెతికి, ఆమె మాజీ భర్తకు సంబంధించిన వివరాలను గుర్తిస్తుంది. అందులో అతడి దగ్గర గన్ లైసెన్స్ కూడా వుందన్న వివరాలు కనిపించాయి.

పోలీసులు ఆ సమాచారం తెలుసుకొని సాధ్యమైనంత త్వరగా ఆమెకు సాయం చేసుందుకు పోలీసులు సంఘటనా స్థలానికి బయల్దేరి వెళ్లారు. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఇచ్చిన సమాచారం తప్పని పోలీసులు గుర్తించారు. 2023 లో హంబర్‌సైడ్ పోలీసులు ఎఐ ఎమర్జెన్సీ కాల్ సాఫ్ట్‌వేర్ సర్వీస్‌ను మూడు నెలల పాటు ప్రయోగాత్మకంగా వినియోగించిన సమయంలోనే ఇటువంటి ఒక ట్రయల్ బేస్డ్ టెస్ట్‌ను నిర్వహించారు.అన్‌ట్రైట్ అనే ఎఐ స్టార్టప్ సంస్థ రూపొందించిన ఈ ఎఐ సాఫ్ట్‌వేర్ సాయంతో రోజూ హంబర్‌సైడ్ విభాగానికి వచ్చే వేల కాల్స్‌ను అటెండ్ చేయడానికి వాటిని విశ్లేషించి మరింత సమర్థవంతంగా, వేగంగా పని చేయడానికి వీలు కలుగుతుందని అన్‌ట్రైట్ సంస్థ చెబుతోంది. ఆ సాఫ్ట్‌వేర్ రూపొందించేందుకు హంబర్‌సైడ్‌లో రెండేళ్ళ కాలానికి సంబంధించిన గృహహింస కేసుల డేటాను సేకరించి వినియోగించుకున్నారు. తాము రూపొందించిన ఎఐ సాఫ్టవేర్ ఆపరేటర్లకు అసిస్టెంట్‌గా పని చేయడమే కాకుండా, వారి శ్రమను చాలా వరకు ఆదా చేస్తుందని, ఆ సమయంలో మరింత సమర్థవంతంగా వారు పని చేసేందుకు దోహదపడుతుందంటున్నారు సంస్థ కో ఫౌండర్, చీఫ్ ఎగ్జిక్యూటీవ్ కమీలా.

అన్‌ట్రైట్ ఎఐ స్టార్టప్ సంస్థ రూపొందించిన ఎఐ మోడల్ ఎక్కువ మొత్తంలో సమాచారాన్ని విశ్లేషిస్తుంది. ప్రతి కాల్‌కు సంబంధించిన ఆడియో ట్రాన్స్ స్క్రిప్ట్ ఫైల్‌ను విశ్లేషించి దాని ఆధారంగా ఆ కాల్ ప్రాధాన్యాన్ని నిర్ధారిస్తుంది. ఆ ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకొని స్కోరింగ్ ఇస్తుంది. ఆ వచ్చే ఫలితాన్ని బట్టి పోలీసు అధికారి ఎలా స్పందించాలో కూడా సూచిస్తుంది. ఆ స్కోర్‌ను తక్కువ, మధ్య, అత్యధిక స్థాయి స్కోరింగ్ అంటూ విభజించారు. ఎక్కువ స్కోర్ వచ్చిందంటే పోలీసు అధికారి ఐదు లేదా పది నిమిషాల్లోగా కాల్ చేసిన ఘటనా స్థలికి చేరుకోవాలని అర్థం. అన్‌ట్రైట్ సంస్థ చెబుతున్న దాని ప్రకారం ఎఐ సాఫ్ట్‌వేర్‌తో ఆపరేటర్ల సమయంలో మూడో వంతును ఆదా అవుతుంది. అంతేకాక ప్రతి కాల్‌కు కేటాయించే సమయం తగ్గిపోతుందని కమీలా చెప్పారు.

### ఊహించని రీతిలో సేవలు

ఎఐ మోడల్‌కు నమూనా పరీక్షలు నిర్వహించిన అనంతరం, తర్వాత దశలో ప్రత్యక్ష పరిశీలన నిర్వహిస్తారు.

అందుకోసం అన్‌ట్రైట్ సంస్థ ఇప్పటికే ఎమర్జెన్సీ సర్వీసు విభాగాలు పోలీసులను సంప్రదించింది. పోలీసుల దర్యాప్తులో సహకారంతో పాటు, కేసుల పరిష్కారాల్లోనూ ఉపయోగపడే సమర్థత కృత్రిమ మేధకు వుంది. గత డేటాను విశ్లేషించి మనుషుల కంటే వేగంగా పని చేయగలదు. అయితే కొన్ని చోట్ల సాంకేతిక లోపాల కారణంగా తప్పులు జరుగుతున్నాయి. ఉదా? నిరుడు అమెరికాలో ఎఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ నల్ల జాతీయులను గుర్తించడంలో విఫలమైందని, ఎఐ సాఫ్టవేర్ ఆధారంగా కొంత మంది అమాయకులు అరెస్టయ్యారని వార్తలు వచ్చాయి. అమెరికాలో శాన్‌ఫ్రాన్సిస్కో, సియాటెల్ వంటి నగరాల్లో వీటి వినియోగాన్ని నిషేధించారు. అయితే అట్లాంటిక్ ఇరువైపులా వున్న ప్రాంతాల్లో పోలీసు శాఖల్లో వీటి వినియోగం క్రమేణా పెరిగింది. యుఎస్ యాంటీ సర్వైలెన్స్ ప్రెజర్ గ్రూప్ సర్వైలెన్స్ టెక్నాలజీ ఓవర్ సైట్ ప్రాజెక్టు (స్టాప్) సంస్థ అధినేత ఆల్బర్ట్ కాహ్న్ మాత్రం చాలా మార్పుల పట్ల సంతోషంగా లేరు. "ఫేషియల్ రికగ్నిషన్ కోసం భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టారు. అలా రూపుదిద్దుకొన్న సాఫ్ట్‌వేర్‌లు కొన్ని కేసుల్లో ఆధారాలు తగినన్ని లభించినప్పటికీ నల్ల జాతీయులు, లాటిన్, ఆసియా ప్రజల పట్ల పక్షపాత వైఖరితో వున్నట్లు కనిపించింది" అని అన్నారు. ఆ కారణంగా ఏ తప్పూ చేయని వారు కూడా దోషులని ఆ సాఫ్ట్‌వేర్ తేల్చేస్తుంది.



కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్‌లు మూడు ముఖ్యమైన అంశాల్లో ఉపయోగపడతాయి. వాటిల్లో మొదటిది లైవ్ ఫేషియల్ రికగ్నిషన్. ఇది నిజమైన వ్యక్తి చిత్రాన్ని క్యాప్చర్ చేసుకొని తన దగ్గరున్న సమాచారంతో వెతికి, ఆ వ్యక్తి ఎవరో చెప్తుంది. రెండోది గత చిత్రాల్లోని ముఖాలను గుర్తించడం. ఈ పని చేయడం ద్వారా ఆ వ్యక్తి ముఖాన్ని, డేటాబేస్‌లో వేల సంఖ్యలో వున్న చిత్రాలతో పోలుస్తుంది. మూడో అంశం ఏమిటంటే ఆపరేటర్ ఫేష్ రికగ్నిషన్‌ల ఆధారంగా అనుమానితుడి పూర్తి వివరాలు తెలుసుకోవడం. ఆపరేటర్ ఆ వ్యక్తి ఫోటోను తీసుకొని ఆ సాఫ్ట్‌వేర్‌కు ప్రోగ్రామింగ్ చేసిన ఇమేజ్ డేటాబేస్‌లో వివరాల కోసం అన్వేషిస్తారు.2023 అక్టోబర్‌లో యుకె పోలీసింగ్ శాఖ మంత్రి క్రిస్ ఫిలిప్ మాట్లాడుతూ "రానున్న ఏడాదిలో యుకెలోని పోలీసు శాఖ అంతటా ఫేషియల్ రికగ్నైజ్ సాఫ్ట్‌వేర్ వినియోగం రెట్టింపు చేస్తాం" అని చెప్పారు. అదే సమయంలో యుకెలోని నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ (ఎన్‌ఫిఎల్) మెట్రోపాలిటన్, సౌత్ వేల్స్ పోలీసు విభాగం వినియోగిస్తున్న మూడు వేర్వేరు ఎఐలను వేర్వేరుగా పరిశీలించింది. తమ పరిశీలనలో టెక్నాలజీ పరంగా దొర్లే పొరపాట్లను అధిగమిస్తూ ఆధునిక టెక్నాలజీతో ఎఐ టూల్స్ అభివృద్ధి చెందాయని తేల్చారు. వెస్ట్ మిడ్ ల్యాండ్ పోలీసులు మరో అడుగు ముందుకేసి కొత్త సాంకేతిక పరికరాలను విశ్లేషించేందుకు ఎథిక్స్ కమిటీని వేయాలని నిర్ణయించారు. ఆ కమిటీకి యూనివర్సిటీ ఆఫ్ నార్తంబ్రియాకు చెందిన ప్రొఫెసర్ మారియన్ ఒస్వాల్డ్ నేతృత్వం వహించనున్నారు.

బిబిసితో ఆయన మాట్లాడుతూ "కమిటీ కొత్త ఫేషియల్ రికగ్నిషన్ సాయంతో అనుమానితుడి ఫోటోను తీసుకొని, ఆ ఫోటోను సాఫ్ట్‌వేర్‌లో ఎలా వెతికి పట్టుకుంటుందో చూడాలి" అన్నారు. నేర నియంత్రణలో ఎఐ పాత్ర కీలకంగా మారే అవకాశమూ వుంది. ఏ ప్రాంతాల్లో నేరాలు ఎక్కువ జరుగుతాయి? ఎవరు ఆ నేరాలకు పాల్పడే అవకాశం వుంది? అన్న విషయాలు డేటా ఆధారంగా అంచనా వేసి, వాటిని నివారించడంలో ఎఐ కీలకంగా మారొచ్చు. 2002లో విడుదలైన సైంటిఫిక్ ఫిక్షన్ థ్రిల్లర్ 'మైనారిటీ రిపోర్ట్' చిత్రం ఈ ఆలోచన ఆధారంగా రూపుదిద్దుకున్నదే. అయితే ప్రజలు ఈ కల్పనను ఎఐ నిజం చేస్తుందని చెబుతోంది.

యూనివర్సిటీ ఆఫ్ చికాగోకు చెందిన బృందం 90% కచ్చితత్వంలో వారం ముందుగానే జరగబోయే నేరాలను అంచనా వేసే అల్గారిథమ్‌ను అభివృద్ధి చేసింది. ఆ సాఫ్ట్‌వేర్లు అన్ని ఏకపక్ష చారిత్రక డేటా ఆధారంగా పని చేస్తున్నాయని అన్నారు కాహ్న్. "అమెరికాలో మేం చాలా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు చూశాం. అవన్నీ భవిష్యత్తులో జరగబోయే నేరాలపై హెచ్చరిస్తాయి" అన్నారు. ఇంత టెక్నాలజీ వున్నప్పటికీ అమెరికాలో నేరాల సంఖ్య ఎక్కువే. ప్రొఫెసర్ మారియన్ మాట్లాడుతూ "భవిష్యత్తులో జరిగే నేరాల నియంత్రణకు ఏర్పాటైన ఎఐ ఆధారిత సాఫ్ట్‌వేర్‌లో భద్రతా పరమైన అంశాలు కూడా వుంటాయి. ఇంకాస్త వివరంగా చెప్పాలంటే నిజానికి ఇది జరగబోయే నేరాలను ముందే పసిగట్టడం కాదు, ఆ సాఫ్ట్‌వేర్‌కు ఇచ్చిన డేటా ఆధారంగా నేరాలు జరిగే అవకాశాన్ని మాత్రమే అంచనా వేస్తుందని అని అర్థం చేసుకోవాలన్నారు.

ఇక్కడ గుర్తించాల్సిన సమస్య ఏమిటంటే గతంలో అలాంటి నేరాలకు పాల్పడిన వ్యక్తిని, ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి వివరాలతో పోల్చి చూస్తున్నారు. అంతేకాక అందుబాటులో వున్న పరిమిత సమాచారం, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఆ వ్యక్తే నిందితుడు అని కూడా చెప్పలేం" అన్నారు. అయితే, నేరాల నియంత్రణ ప్రపంచ వ్యాప్తంగా కేసుల పరిష్కారంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వినియోగం గణనీయంగా పెరిగింది.

# ఇక బహుజన రాజ్యం కరువే...?

**బహుజన రాజ్యమంటూ బహుజనులతోని ఆడుకుంటున్న కుల సంఘాలు**

**ప్రశ్నించే మేధావులు లేరు తిరగబడే విద్యార్థులు లేరు...**

**అధికార దాహంలో రాజకీయ నాయకులు ప్రశ్నించే నాయకులు కరువైనప్పుడు ఇక బహుజన రాజ్యం ఎక్కడ.**

**అగ్రకులాల అహంకారం ఎక్కువైనప్పుడే బహుజన రాజ్యం వస్తుంది.**

**ప్రజలు నా చైతన్యం కలిగినప్పుడు బహుజన రాజ్యం వస్తుంది.**

**ప్రజల ఆలోచన శక్తి పెంచినప్పుడు బహుజన రాజ్యం వస్తుంది**

**దేశంలో ఓబీసీ రిజర్వేషన్ అమలు కావడానికి 45 సంవత్సరాలు పట్టింది.**

**బహుజనలతో రాజ్యాధికారం చేయించుకున్న అగ్రకులాలే బహుజన్ అంటే ఒక బానిస బతుకు అయిపోయింది.**

**కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పూర్తిస్థాయి రిజర్వేషన్ అమలుకు నోచుకోలేదు.**

దేశంలో రాష్ట్రంలో అందరూ బహుజన రాజ్యం రావాలని కోరుకుంటున్నారు ఎస్సీ ఎస్టీ మైనార్టీ బిసి అందరూ ఒక తాటిపైకి వచ్చినప్పుడే బహుజన రాజ్యం వస్తుంది కానీ దాన్ని కులవ్యక్షతో చూపించుకుంటూ బహుజన రాజ్యానికి దూరం చేస్తున్న రాజకీయ నాయకులు మేధావులు కూడా ఒక కారణం కుల సంఘాలతో పొత్తులు పెట్టుకొని సంఘంలో పది కుల సంఘాలను బట్టి బహుజన రాజ్యానికి మీరే అడ్డుపడుతున్న కానీ సంఘాల పేరుతో మేలు జరిగేది కొందరికి మాత్రమే కానీ అందరికీ మేలు జరిగేది మాత్రం ఒక బహుజన రాజ్యంలోని బహుజన రాజ్యం అంటే సమాన న్యాయం కల్పించినప్పుడే బహుజన రాజ ్యం వస్తుంది ఇప్పుడున్న పరిస్థితుల్లో బహుజన రాజ్యం ఇక రాదేమో అని విధంగా మనకు కనిపిస్తోంది.

దేశంలో ఓబీసీ రిజర్వేషన్ కరువైన ఇప్పుడు కూడా ప్రశ్నించని ఈ కుల సంఘాలు ఓబిసి రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రాధాన్యతకు కూడా ఇవ్వడం లేదు కులగణన చేయకపోవడం ప్రధాన కారణం కూడా ఒకటి రిజర్వేషన్లు పెంపుద లాంటి కూడా ప్రభుత్వాలు సానుకూలంగా లేకపోవడం ప్రైవేటీకరణ చేయడం పూర్తిగా ప్రైవేటీకరణ జరిగినప్పుడు కూడా రిజర్వేషన్ అమల్లో లేకపోవడం కూడా ఒక కారణం ప్రైవేటికల్లో కూడా రిజర్వేషన్ అమలు చెయ్యకపోయినప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు మరియు ప్రజలకు అన్యాయం జరుగుతుంది అగ్రకులాల చేతిలో ఆధిపత్యం ఉన్నప్పుడు బహుజన రాజ్యం ఏడుస్తుంది.

### అగ్రకులాల చేతిలో ఆధిపత్యం

దేశంలో రాష్ట్రంలో అగ్రకులాల చేతిలో ఆధిపత్యం కొనసాగుతుంది ప్రభుత్వ ఉద్యోగుల్లో అత్యున్నత స్థాయిలో ఉండేవారు అగ్రకులాల వాళ్లే వాళ్లు బహుజన్ మాత్రం పట్టించుకోరు ఇక్కడ మన తెలంగాణలో చూసుకుంటే సీఎం నుంచి మొదలుకుంటే పరిపాలన వ్యవస్థలో 70 శాతం మంది రెడ్డిలే ఉండడం దీనికి నిదర్శనం ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు సేవ చేయాలి అంటుంది కానీ బహుజనులకు మాత్రం రాజ్యాధికారం వద్దు అంటుంది ప్రజలకు సేవ చేయాలి అన్నప్పుడు ఆ ప్రజలే రాజ్యాధికారం లా తీర్చిదిద్దినప్పుడు ఇంకో చైతన్యం వస్తుంది కానీ ఆ చైతన్యం రాకుండా ప్రభుత్వంలో ఉన్న ఉద్యోగులు ఒక కారణమైతే కుల సంఘాలు ఇంకో కారణం ముందుకు వెళ్లాలనుకుంటే ప్రభుత్వం నోరునొక్కే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద.

### ప్రజల్లో చైతన్యం

ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే బహుజన రాజ్యం వస్తుంది ఒక కులానికి ఒక మతానికి కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లో మేమందరం ఒకటే అన్నప్పుడే బహుజన రాజ్యం వస్తుంది మా హక్కుల కోసం మేము పోరాటం మా పిల్లల బతుకుల కోసం పోరాడుతాం మాకెందుకు రావద్దు రాజ్యాధికారం నా కొడుకు ఎందుకు కావద్దు ఎమ్మెల్యే సీఎం నా కూతురు ఎందుకు కావచ్చు రాష్ట్రపతి అన్నప్పుడే ప్రజల్లో చైతన్యం వచ్చినట్టు అవుతుంది మనం ఎన్ని స్టేజీల మీద ఎంత చెప్పినా కూడా ప్రజల్లో చైతన్యం కల్పించినప్పుడే బహుజన రాజ్యం ఏర్పడుతుంది ఒక సర్దార్ సర్వాయి పాపన్న ఒక చాకలి ఐలమ్మ, కొమరం భీమ్ సమ్మక్క సారక్క లాంటి ఎందరో మందిని మనసులో తలుచుకొని ఒక పోరాటానికి దిగినప్పుడే మన బతుకులు మనం మార్చుకుంటాం మన రాజ్యాన్ని మనం పరిపాలించుకుంటాం ఎంతోమంది స్ఫూర్తినిచ్చిన కానీ ప్రజల్లో చైతన్యం కరువైంది చైతన్యం పరచాలి చైతన్యం దిశగా అడుగులు వేయాలి విద్యార్థులు మేధావులు గజ్జ కట్టి డబ్బు కట్టి ఊరువాడ తిరిగి బహుజన రాజ్యం కోసం ప్రజల్లో చైతన్యం కల్పించినప్పుడే చదువుకున్న చదువుకు విలువ కలుగుతుంది ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే బహుజన రాజ్యం వస్తుంది ఈ కుల సంఘాలు భూస్థాపితం అవుతాయి.


### డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సార్.

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ తెలంగాణ బహుజన సమాజ్వాయి పార్టీ ఏర్పాటు చేసి ఊరువాడడాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ తెలంగాణ బహుజన సమాజ్వాయి పార్టీ ఏర్పాటు చేసి ఊరువాడ పాదయాత్ర చేసుకుంటూ ప్రజల్లో చైతన్యం కల్పించినా కూడా కొంత మాత్రం కూడా మారలేదు ఎందుకంటే ప్రజలు అగ్రకురాల చేతిలో ఉన్నారు అగ్రకుల చేతుల్లో ఉన్నప్పుడు ఒక రెడ్డి ఒక బ్రాహ్మణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల భుజంపై చేతి వేయగానే అతని గురించి గొప్పగా చెప్పడం మన ప్రజల్లో ఒక అలవాటుని వాళ్లు మన తత్వాన్ని నింపారు దొర అని పిలవడం నువ్వే నాకు దిక్కు అని అనడం లాంటి ఎన్నో కారణాలవల్ల ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ లాంటి మేధావులను కూడా ప్రజలు తీరస్కరించారు కానీ ఏదో ఒకనాడు తెలంగాణలో దేశంలో ప్రతి చోట బహుజన రాజ్యం ఏర్పడుతుంది ప్రజల్లో చైతన్యం కలుగుతుంది ఇంకెప్పుడు బహుజన రాజ్యం వేచి చూద్దాం.

### ప్రజల్లో చైతన్యం ఎప్పుడు వస్తుంది.

ప్రజల్లో చైతన్యం రావాలంటే అగ్రకులాల ఆధిపత్యం మితిమీరాలి అప్పుడే ప్రజల్లో చైతన్యం వస్తుంది ఒక రెడ్డి ఒక రెడ్డిని గౌరవిస్తున్నాడు కానీ బహుజన్ మాత్రం గౌరవించలేరు ఒక అటెండర్ స్థాయిలో బహుజనుడు ఉంటున్నాడు కానీ అదే కలెక్టర్ స్థాయిలో ఒక రెడ్డి ఉంటున్నాడు దీనికి నిదర్శనమే అగ్రకులాల ఆధిపత్యం ప్రజల్లో చైతన్యం ఈ విధంగా రావాలి ప్రజలు ఆలోచించే విధానం మారాలి ప్రజలు మార్పుని కోరుకోవాలి నా కొడుకు ఎందుకు కలెక్టర్ కావద్దు నా కొడుకు ఎందుకు సీఎం రావద్దు అని విధంగా ఆలోచించినప్పుడే ప్రజల్లో చైతన్యం వస్తుంది ఒక ఊరిలో చైతన్యం వస్తుంది ఒక పట్నంలో చైతన్యం వస్తుంది అది దేశవ్యాప్తంగా చైతన్యానికి గురిచేసి బహుజన రాజ్యం వస్తుంది ఓటు అనే హక్కుతో బహుజన రాజ్యం వస్తుంది బహుజన రాజ్యం వస్తే బహుజనులు కాదు రాజ్యధిపతి అవుతారు మనం చూద్దాం ప్రజల్లో చైతన్యం వస్తుందా రాదా? ఇకనైనా మారతారు ప్రజలు బహుజన రాజ్యం కోసం నిరంతరం కష్టపడే మేధావులు విద్యావేత్తలు ప్రజల చైతన్యం కోసం ఎదురుచూస్తూ ఉందాం.

- అంబటి తిరుపతి గౌడ్
కాకతీయ విశ్వవిద్యాలయం
9949055604





## ఘనంగా మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ (డేవిడ్) జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్ (వెలుతురు):**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ (డేవిడ్)జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు బొకేలు అందజేసి కోరని దయానంద్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు కలిసిన వారిలో నాయకులు జీవన్ దాస్,తలారి శ్రీరాములు టోనీ,సూర్యం టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ భాస్కర్ జనరల్ సెక్రటరీ జగన్ మాజీ వార్డ్ మెంబర్ శివ అడ్వకేట్ కుక్కల నరేందర్ సుమిత్ర సురేష్ శ్రవణ్ ప్రణయ్ మహాత్మ కుమార్ తదితరులు ఉన్నారు.

### కోతులపురం గ్రామంలో దళారుల చేతిలో

## కబ్జాకు గురవుతున్న భూములు

### కోతులపురం గ్రామంలో ఆక్రమణకు గురైన నక్ష బాటను కాపాడాలని ఎమ్మార్వో కి దరఖాస్తు.

### ఆక్రమణకు గురైన నక్ష బాటలో ట్రాన్స్ఫార్మర్ అక్రమ కట్టడాన్ని తక్షణమే నిలిపివేయాలని మండల ఏఈకి దరఖాస్తు కోతులపురం గ్రామ ప్రజలు అందజేశారు.

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం కోతులపురం గ్రామం నందు 34 సర్వే నెంబర్‌లో గల భూమి యజమాని నక్ష బాటను ఆక్రమించి అందులో ట్రాన్స్ఫార్మర్ నిర్మాణ పనులు చేస్తున్న విషయాన్ని ఆ గ్రామ ప్రజలు తెలుసుకొని అట్టి పనులను అడ్డుకోవడం జరిగింది. అయినా కూడా అతను వినకపోవడంతో, గ్రామ ప్రజలు మండల ఎమ్మార్వో గారిని కలిసి 34 సర్వే నెంబర్ గల భూమిని సర్వే చేసి నక్షబాట హద్దులు నాటాల్సిందిగా కోరడం జరిగింది.



అలాగే నారాయణపురం ఏఈ ని కలిసి ట్రాన్స్ఫార్మర్ నిర్మాణ పనులు తక్షణమే నిలిపివేసి నక్ష బాట హద్దురాళ్ళు నాటే అంతవరకు ట్రాన్స్ఫార్మర్ నిర్మాణ పనులు కొనసాగించవద్దు అని కోరడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సందీప్ ,సతీష్, రాములు, గోపాల్, పురుషోత్తం, నరేష్ ,యాదగిరి, శివ శంకర్ పాల్గొన్నారు.

### కబ్జాకు గురైన గ్రామకంఠ భూమిని కాపాడాలని ప్రయత్నిస్తే

## అఖిలపక్ష నాయకులపై కేసులా..?

### అఖిలపక్షం ఆధ్వర్యంలో నాయకుల నిరసన..

**వెలుతురు న్యూస్ నారాయణపురం:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామానికి చెందిన గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి అక్రమంగా కబ్జా చేసిన అంగడి స్థలాన్ని అఖిల పక్షం నాయకులు అడ్డుకొని ప్రస్నిస్తే ..అక్రమంగా మాపై కేసులు పెట్టడం ఎంత సమంజసమని



స్థానిక చౌరస్తాలో అఖిల పక్షం నాయకులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా డాక్యుమెంట్లను సృష్టించి కబ్జా చేసి గతంలో విధులు నిర్వహించిన ఎస్సై యుగేందర్‌తో అడ్డగోలుగా కేసులు పెట్టించడం జరిగింది..తక్షణమే మాపై పెట్టిన కేసులు ఎత్తివేసి అక్రమంగా కబ్జా చేసిన వారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో మందు గుల బాలక్రిష్ణ, సురపల్లి శివాజీ,చిలివేరు అంజయ్య,తెలంగాణ బిక్షం,వలిగొండ యాదయ్య,ఉప్పరగొని యాదయ్య,నగేష్, రాచకొండ గిరి,రెవనపల్లి గోపాల్, మద్ది సంజీవ,పేర రమేష్, బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు..

## బస్సు ఢీకొని ఇంటర్ విద్యార్థి మృతి

**జహీరాబాద్, 05 ఫిబ్రవరి వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఆర్టీసీ బస్సు ఢీకొని ఇంటర్ విద్యార్థి మృతి చెందాడు. రాంనగర్ కు చెందిన విద్యార్థి శ్రీకాంత్ ద్విచక్ర వాహనంపై కళాశాలకు టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు వెనక నుంచి బలంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీకాంత్ ను స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా మారడంతో సంగారెడ్డి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతి చెందిన విద్యార్థి పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న జహీరాబాద్ పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.








# కబ్జా కోర(రు)ల నుండి ప్రభుత్వ భూములు కాపాడండి

### ప్రభుత్వ భూముల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ సమర శంఖం..

### పీర్జాదిగూడలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములపై "ప్రజావాణి"లో ఫిర్యాదు

### తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

**పీర్జాదిగూడ, వెలుతురు:**
మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 'కాదేది అనర్హం కబ్జాలకు' అన్న చందంగా పరిస్థితులు తయారయ్యాయి.ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజలకు సేవ చేయాల్సిన ప్రజాప్రతినిధులు కంచ చేను మేసిన చందంగా ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నడుము కట్టింది పర్వతపూర్ లో స్మశాన వాటిక డంపింగ్ యార్డులకు కేటాయించిన సర్వే నం 1,10, మరియు 11 లలో గల ప్రభుత్వ భూముల కబ్జాలకు గురయ్యాయని ముస్లిం,క్రిస్టియన్, మైనార్టీ నాయకులతో కలిసి తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఈరోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం "ప్రజావాణి"లో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ పీర్జాగూడ కార్పొరేషన్ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను పరిరక్షించి భావితరాలకు అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని, హిందూ, ముస్లిం,క్రిస్టియన్ మైనార్టీ నాయకులతో తో కలిసి ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసామని, త్వరలోనే కబ్జాకు గురైన భూములపై చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని తుంగతుర్తి రవి అన్నారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ముదిగొండ రమేష్,మజర్, నాగరాజు, యాసారం నగేష్,వంగూరి పరమేష్, ఉదయ్ రాజ్ గౌడ్,అమర్, కరీం మరియు క్రిస్టియన్ ముస్లిం కమిటీ సభ్యులు చార్లెస్, జాకిర్ హుస్సేన్, హసన్ చాచా, రంగా రావు తదితరులు పాల్గొన్నారు.

## కులగణనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదంపై హర్షం

**- సామాజిక కార్యకర్త, ఏ. కిరణ్ కుమార్**

**కరీంనగర్, వెలుతురు ఫిబ్రవరి 05:**
రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదం తెలిపి బిల్లుకు అవసరమైన విధివిధానాలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు నిర్ణయించడంపై సామాజిక కార్యకర్త, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఏ. కిరణ్ కుమార్ నేడు పత్రికా ప్రకటనలో హర్షం వ్యక్తపరిచారు. 1931లో భారతదేశంలో జనాభా గణనలో భాగంగా నాటి బ్రిటిష్ ప్రభుత్వం కులగణనను నిర్వహించిందని, స్వతంత్ర భారతదేశంలోని ప్రభుత్వాలు బీసీల ఆర్థిక మరియు అభివృద్ధికి ఇంకా ఆనాటి గణాంకాలు మరియు డేటానే ఉపయోగిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి ఇంత వరకు కులగణన జరగలేదని, ఇటీవల కాలంలో బీహార్, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు మాత్రం కులగణన చేసి సర్వే ఫలితాలను వెల్లడించాయని తెలిపారు. గతంలోని తెరాస ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత ఆగస్టు 19, 2014లో ఇంటింటి సర్వే నిర్వహించి, కుల వివరాలను సేకరించినప్పటికీ వాటి ఫలితాల వివరాలను మాత్రం వెల్లడించలేదని అన్నారు. గత నవంబర్‌లో రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సమావేశాల్లో కులగణనపై కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, దానిని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మరియు రాష్ట్ర మంత్రివర్గ%శీ% కట్టుబడి ఆ దిశగా క్యాబినెట్ సమావేశంలో ఆమోదించడం ఆనందదాయకమని ఇది బీసీల అభివృద్ధి మార్పుకు సూచికగా పేర్కొన్నారు. సామాజిక న్యాయాన్ని నిర్ధారించడానికి, రాజకీయ మరియు ఆర్థిక అవకాశాలను కోల్పోయిన వర్గాలను వృద్ధిలోకి తీసుకురావడానికి కులగణన అనేది చాలా ప్రాముఖ్యతగా నిలుస్తుందని



అన్నారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సెషన్‌లో బీసీ కులాల జనాభా గణన బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచించి, కులగణన బిల్లును రూపొందించే బాధ్యతను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి అప్పగించింది. అందుకు అనుసరించాల్సిన విధానాల అధ్యయనంతో బిల్లు రూపొంది బీసీలకు మేలు జరిగేలా చూడాలని కోరారు. చట్టబద్ధంగా రూపొందించే బీసీ కులగణనతో వెనుకబడిన (బిసి ) కులాలతో పాటు, అత్యంత వెనుకబడిన (ఎంబీసీ ) కులాలకు అన్ని రకాలుగా తగు న్యాయం జరుగుతుందనే ఆశాభావాన్ని కిరణ్ కుమార్ వ్యక్తపరిచారు.



## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన స్వామి గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:**
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ మ్యూచువల్లీ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మరియు మాజీ తెలంగాణ శాసనమండలి చైర్మన్ శ్రీ.కనకమామిడి స్వామి గౌడ్ గారు టీఎన్జీ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ మ్యూచువల్లీ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) మరియు టీఎన్జీఎస్ యూనియన్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మారం జగదీశ్వర్ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ.ఏ. రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీకి ప్రత్యేకంగా 20 కోట్లు మంజూరు చేయాలని, హౌసింగ్ సొసైటీ రెండో ఫేస్ రిజిస్ట్రేషన్ అనుమతి ఇవ్వాలని అధ్యక్షులు స్వామి గౌడ్ ముఖ్య మంత్రిని విన్నవించుకున్నారు. తక్షణమే పెద్దలు గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అతి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరించ బడతాయి అని తెలియజేశారు.





## ఫైరింగ్ ఫస్ట్ ఫేస్‌లో తూప్రాన్ సిఐకి ప్రశంసాపత్రం అందజేసిన ఎస్పీ బాలస్వామి

**వెలుతురు మెదక్, తూప్రాన్, ఫిబ్రవరి 05:**
మెదక్ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఫైరింగ్ ప్రాక్టీస్ టెస్ట్ లో మొదటి స్థానం లో నిలిచిన తూప్రాన్ సిఐ అర్. కృష్ణకు జిల్లా ఎస్పీ పి.బాలస్వామి చేతుల మీదుగా ఉత్తమ సర్వీస్ పురస్కార ప్రశంసా పత్రం అందుకున్నారు. సోమవారం రోజు జిల్లా ఎస్పీ అధ్వర్యంలో జరిగిన ఫైరింగ్ ప్రాక్టీస్ టెస్ట్ లో ఇటీవల నిజామాబాద్ జిల్లా బిచ్కుంద నుండి తూప్రాన్ కు బదిలీ పై వచ్చిన కొద్ది రోజుల కే అరుదైన గౌరవం గుర్తింపు దక్కుడం వల్ల తూప్రాన్ కు మంచి పేరు వచ్చింది.

## అక్రమంగా తరలిస్తున్న 22లక్షల రూపాయల రేషన్ బియ్యం పట్టివేత

### ఒకరి అరెస్ట్, బియ్యం, లారీ సీజ్ డ్రైవర్ అరెస్ట్

**వెలుతురు తూప్రాన్, ఫిబ్రవరి 05:**
అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న 22 లక్షల రూపాయల విలువైన రేషన్ బియ్యం ను లారీ ని సీజ్ చేసి డ్రైవర్ సలీం ను అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జీ. శివానందం తెలిపారు. వివరాల్లోకి




వెళితే హైదరాబాద్ నగరం లోని కాటేదాన్ ప్రాంతానికి చెందిన సలీం అనే వ్యక్తి తన డీసీఎం వాహనం లో నిజామాబాద్ వైపు వెళుతుండగా నమ్మదగిన పక్కా సమాచారం మేరకు తూప్రాన్ టోల్ గేట్ వద్ద సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ సాదిక్ తో కలిసి తూప్రాన్ ఎస్ఐ శివానందం లు కలిసి కాపు కాసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా పి.డి.ఎస్ రేషన్ బియ్యం లోడ్ తో వస్తున్న లారీ నీ పట్టుకొని డ్రైవర్ సలీం ను అరెస్ట్ చేసి బియ్యం ను, లారీ నీ సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జీ శివానందం తెలిపారు.

## సీఎం రేవంత్‌పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలకు సగరపు కౌంటర్

**హైదరాబాద్ వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 05:**
సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డీజీపీకి తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సెక్రటరీ జనరల్ ప్రసాద్ సగరపు విజ్ఞప్తి చేశారు.



సీఎం రేవంత్ పై చెప్పు చూపిస్తూ సుమన్ అసభ్య పదజాలంతో విమర్శించడాని యావత్తు ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. వెంటనే సుమన్ రేవంత్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలని విమర్శించారు. నిరంతరం ప్రజల కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ అని అన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:**
కొద్ది రోజుల క్రితం ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ 40 లక్షల మంజూరుతో శంకుస్థాపన చేసిన పనులను ఈరోజు విట్టల్ బాడీ లో ప్రారంభించడం జరిగింది. దీన్ని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అక్కడికి వెళ్లి వీక్షించి అధికారులకు తగిన సూచనలు చేయడం జరిగింది. వారు ఈ సందర్భంగా ఎక్కువ రోజులు ఆపకుండా వెంటనే



పనిని పూర్తి చేసి మరియు రోడ్డు వేసి ఇవ్వాలని కోరారు. ఎందుకంటే అక్కడ ఇళ్లలో నివసిస్తున్న వారికి ఇబ్బంది కలగకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, బస్తీ వాసులు సత్యం గౌడ్, సత్యనారాయణ లాల్, సాయినాథ్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు సుజాత, అనీష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.





## హూసెల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా 24వ పాత పంటల జాతర

**జహీరాబాద్, 05 ఫిబ్రవరి వెలుతురు :**
24వ పాత పంటల జాతరలో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని గుంజోటి హూసెల్లి గ్రామంలో జరిగింది. ఈ జాతరలో రెండు గ్రామల సర్పంచ్లు చెన్నమ్మ మరియు లక్ష్మి, యం.పి.టి.సి దెశెట్టి పటేల్, చందప్ప, మాజీ జెడ్.పి.టి.సి న్యాల్కల్, గ్రామ పెద్దలు బండ్లకు పూజ చేసి జాతర ప్రారంభించినారు. సంఘం మెంబర్లు మరియు గ్రామ పెద్దలు, రైతులు ఆట పాటలతో జాతర ఊరేగింపులో సుమారు 1800 మంది పాల్గోన్నారు. అనంతరం చెన్నమ్మ గుంజోటి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ జాతర మా ఊరిలో చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రస్తుతం చిరుధాన్యాల పంటల ద్వారా మనుషుల ఆరోగ్య జీవన విధానంపై ఆధారపడి ఉంది. డాక్టర్లు మరియు శాస్త్రవేత్తలు చిరుధాన్యాల తిండిని తిని ఆరోగ్యాన్ని మంచిగా ఉంచుకోవాలి అని సూచిస్తున్నారు. అంతే కాకుండా ఈ చిరుధాన్యాలు పండించడం వలన మనకు పోషక విలువలతో కూడినట్టువంటి తిండి లభిస్తుంది. మనం వాతావారణాన్ని మరియు భూమిని కాపాడినట్లువంటి వారం అవ్వుతాము. ఈ పంటలు విస్తీర్ణం పెంచినట్లైతే అనేక ఆరోగ్యకరమైన తిండి లభిస్తుంది. చుక్కమ్మ, డిడియస్ లీగల్ కోఆర్డినేటర్ గారు మాట్లాడుతూ డిడియస్ సంస్థ గత 23 సంవత్సరాల నుండి పాత పంటల జాతర చేస్తుంది. ఈ జాతర వలన మన దేశ విత్తనాలు మరచిపోకుండా చూస్తున్నారు. ఈ జాతర పెద్ద ఎత్తున ఒక ఊరిలో రెండు రోజులు చేస్తే బాగుంటుంది అని మాకు సూచించినారు, స్కూల్లో, కాలేజిల్లో, గురుకుల పాఠశాలల్లో కూడా ఇలాంటి పంటల మీద, తిండి మీద అవగాహన కల్పిస్తే బాగుంటుంది అని సర్పంచులు, ఊరి పెద్దలు స్పందించడం జరిగింది. ప్రస్తుతం వస్తున్న రోగాలు వయస్సుతో సంబందం లేకుండా బి.పి, షుగర్, కిడ్నీ వ్యాధులు, గుండె జబ్బులు వస్తున్నాయి, ప్రజలు రోగాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం పంటలు అన్ని వాణిజ్య పంటలు రసాయన మందులతో పండించడం వలన భూములు పాడైపోతున్నాయి, జీవాలకు, పక్షులకు మేత అనేది కష్టం అవుతుంది. మనుషులకు కూడా పోషక విలువలతో కూడిన తిండి తగ్గుతుంది. చంద్రప్ప, మాజీ జెడ్ పి.టి.సి న్యాల్కల్ మాట్లాడుతూ ఈ జాతర వలన డిడియస్ పాత పంటల చిరుధాన్య పంటలను కాపాడుతు, రైతుల ద్వారా ఈ పంటలను వేయిస్తూ, పంటలకు మరియు తిండికి సంబందించిన వివరాలు అందరికి తెలుపడం చాలా అవగాహన కలిపిస్తున్నారు. నర్సమ్మ, డిడియస్ కార్యకర్త మాట్లాడుతూ మునిగి పోతున్న పంటల విత్తనాలు, మరిచి పోతున్న పంటలు మన ఊరికి వచ్చినాయి, ఒక్కప్పుడు ఈ పంటలకు విలువ లేకుండే, ఇప్పుడు ఈ పంటల విలువ తెలిసి ప్రపంచం గుర్తించి 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా గుర్తించి నారు. ఎవరైన ఈ చిరుధాన్యాల పంటలు వేస్తాము అంటే విత్తనాల సహాయం ఇస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సూపర్వైజర్ ఎన్. వినయ్కుమార్ మరియు డిడియస్ సిబ్బంది జనరల్ నర్సమ్మ, అల్గోల్ నర్సమ్మ, మంజుల, చిన్న నర్సమ్మ, విజయలక్ష్మి, లక్ష్మమ్మ, చంద్రమ్మ, కమలమ్మ, నాగమ్మ, చిన్న చంద్రమ్మ, సురేష్ మరియు వివిధ గ్రామాలకు చెందిన మహిళా రైతులు, డిడియస్ మహిళా సంఘం మెంబర్లు, తదితరులు పాల్గోన్నారు.







## మైనారిటీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఖురాన్ పటించిన విద్యార్థులకు సన్మానం

### ఖేడ్ మున్సిపాలిటీ మైనారిటీ రెసిడెన్సీల్ కళాశాల స్కూల్ విద్యార్థులు దివ్య

### పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 05:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ బాలుర రెసిడెన్సీయల్ కళాశాల మరియు పాఠశాల విద్యార్థులు దివ్య ఖురాన్ పఠించిన సందర్భంగా విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈరోజు ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దివ్య ఖురాన్ పట్టించిన విద్యార్థులకు సన్మానం చెసి అభినందనలు తెలిపిన నాయకుడు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్టోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్ సెట్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తహెర్ అలీ, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు మైనొద్దీన్, సుబ్బుర్, మొయిన్, అబ్దుల్లా, రషీద్, యూసఫ్, నాయకులు పండరి రెడ్డి, మాజీ ఎంపీటీసీ జీవుల నాయక్, మాజీ ఎంపీపీ బి రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జానీ పటేల్, నవాబ్ తదితరులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ఎ ఖాదర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.






## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా మరోసారి చాటుదాం

### మంగళవారంజరగబోయే కాంగ్రెస్ పార్టీ మైనంపల్లి హనుమంతరావు సమావేశాన్ని విజయవంతం చేయాలి

### సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ

**సిద్ధిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి05:**
పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా మరోసారి చాటుదామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి. నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్ధిపేట పట్టణంలో సోమవారం రోజున ఈ నెల 6న నిర్వహించనున్న సభ ఏర్పాట్లను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి. నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనపల్లి హనుమంతరావు పర్యటన ఉన్నందున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కార్యకర్తలను కోరారు. మధ్యాహ్నం బిజెఆర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారని ముసాబాద్ చౌరస్తా నుంచి 9వ వార్డులో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ ఉంటుందని అన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ వ్యవసాయ భూమి వద్ద సమావేశం ఉంటుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసేందుకు పలు సూచనలు ఇస్తూ నాయకులు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తారని అన్నారు. నాయకులు. కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు సూర్య వర్మ ఎన్ఎస్యుఐ కోఆర్డినేటర్ దాసరి రాజు గోపికృష్ణ సాయి ప్రతాప్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడలో పెరిగిన రద్దీ

### సోమవారం కావడంతో భక్తుల రాక

**వేములవాడ,ఫిబ్రవరి5(వెలుతురు):** వేములవాడ రాజన్న ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా గర్భాలయంలో భక్తులచే నిర్వహించే ఆర్జిత సేవలను ఆలయ అధికారులు రద్దు చేసి.. లఘు దర్శనానికి అనుమతిచ్చారు. స్వామివారి దర్శనానికి సుమారు ఐదు గంటల సమయం పడుతోంది.

ఆదివారమే వేములవాడ చేరుకున్న భక్తులు సోమవారం ఉదయాన్నే ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. ధర్మగుండంలో స్నానం ఆచరించి ప్రత్యేక క్యూలెన్?ద్వారా స్వామివార్లను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు.

కాగా మేడారం జాతర దగ్గర పడడంతో భక్తుల రద్దీ పెరిగింది. గుడి చెరువు మైదానం భక్తుల వాహనాలతో నిండిపోయింది. మేడారం వెళ్లే ముందు భక్తులు ఇక్కడికి రావడం ఆనవాయితీ కావడంతో రద్దీ పెరిగింది.

భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.

# టిడబ్ల్యూజేఏ జర్నలిస్ట్ సభ్యులను అక్రిడేషన్ కమిటీలో నియమించాలి..


**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:** జగిత్యాల జిల్లా కోరుట్ల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కోరుట్ల కు వచ్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామితో భేటీ అయిన తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్...

తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్‌బి రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల మా జర్నలిస్టులు అక్రిడేషన్ కమిటీలో నియమించాలి. గత ప్రభుత్వం కేసీఆర్ జర్నలిస్టులను నమ్మించి మాయమాటలతో మోసం కాకుండా ట్రిబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేసి ఇస్తామని కూడా చెప్పి చివరికి చేతులు ఎత్తేసిన కేసీఆర్.. రాష్ట్రంలో జర్నలిస్టులను సర్వనాశనం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం.. మా జర్నలిస్టులను రాష్ట్ర మరియు జిల్లా అక్రిడేషన్ కమిటీలో తీసుకోవాలని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ కలిసిన మా రాష్ట్ర అధ్యక్షులు కలసి జర్నలిస్టులను బొంద పెట్టే ప్రయత్నాలు చేస్తున్న ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం అని కూడా గతంలో వివరించారు అలాగే మీకు జర్నలిస్టులకు రాష్ట్ర మరియు జిల్లా అక్రిడేషన్ కమిటీలో చోటు కల్పించాలని నేను పత్రాన్ని కూడా అందజేస్తానని కూడా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ హామీ ఇచ్చారు..

తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌బిఐఏఎస్ అధికారి ఐ & పిఆర్‌ఓ కమిషనర్ నవీన్ మిట్టల్ కు తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులకు రాష్ట్ర మరియు జిల్లా అక్రిడేషన్ కమిటీలో తీసుకోవాలని కూడా తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ పత్రాన్ని కూడా పంపించారు..

టిఆర్ఎస్ బీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టికి వెళ్లినప్పటికీ కూడా మా తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ లో ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్ స్టేట్ మరియు జిల్లా కమిటీలో చోటు కల్పియాకుండా చేశారు..

కేవలం వారి ప్రభుత్వంకు అనుకూలంగా వార్తలు రాసే వారికే అక్రిడేషన్ కమిటీ మరియు అక్రిడేషన్ కార్డులను కూడా ఇచ్చిన ఘనత ఆ టిఆర్ఎస్ బీఆర్ఎస్ ప్రభుత్వంకే ఘనత దక్కుతుంది.. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న జర్నలిస్టులను ఎడిటర్లను బొందపెట్టిన కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్న పెద్ద పేపర్లను అని వందలో సంఖ్యలో ఎడిటర్లను బొంద పెట్టిన టిఆర్ఎస్ బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం..




ఇప్పుడు తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి పై మాకు పూర్తి నమ్మకం ఉన్నది దయచేసి మా టి డబ్ల్యూ జేఏ ఉన్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ స్టేట్ మరియు జిల్లా కమిటీలో కచ్చితంగా చోటు కల్పించాలని కూడా కోరుతున్న తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్..

తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్.. (టిడబ్ల్యూజేఏ).. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను తెలంగాణ స్టేట్ & పిఆర్‌ఓ కమిషనర్ను అక్రిడేషన్ మరియు జిల్లా కమిటీలో మా జర్నలిస్టులను చోటు కల్పించాలి.. గత ఐదు సంవత్సరాల నుండి 33 జిల్లాల్లో తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ యూనియన్ ని స్థాపించాము.. మా జర్నలిస్ట్ యూనియన్లో తెలుగు ఉర్దూ ఇంగ్లీష్ హిందీ ఎడిటర్లు ఉన్నారు,, దయచేసి ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి మా తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులందరికీ రాష్ట్ర అక్రిడేషన్ మరియు జిల్లా కమిటీలో నియమించండి..

కోరుట్ల కార్యక్రమంలో నేపథ్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిబిచెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిబి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగ్ రావు మరియు కృష్ణారావు లకు తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ యూనియన్ పత్రాన్ని అందజేశారు రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులందరికీ న్యాయం జరగాలి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా అందే విధంగా చూడాలి అలాగే మా జర్నలిస్టులందరికీ రాష్ట్ర అక్రిడేషన్ కమిటీ మరియు జిల్లా కమిటీలో కచ్చితంగా చోటు కల్పించాలని మరియు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కూడా కోరిన తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్..

# తన్ని తరిమేసే దాకా చూసుకునేలా ఉన్నారు...

### బాల్క సుమన్‌పై అద్దంకి విమర్శలు

**హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు):** మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలై పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ ఫైర్ అయ్యారు.ఇవాళ అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సన్నాసులు పిచ్చి మాటలు మాట్లాడితే ప్రజలు పండబెట్టి తొక్కుతారన్నారు. 4 కోట్ల మంది చెప్పుతో కొట్టినా బుద్ధిరాలేదని, చెప్పులతోని కొట్టిన గాని బీఆర్ఎస్ వాళ్ళకి బుద్ధి రాలేదని ఆయన మండిపడ్డారు. రెండు నెలలకే తట్టుకోలేని పరిస్థితి వచ్చింది మీకు అని, ఫ్రస్టేషన్లో ఏది పడితే అది మాట్లాడు తున్నారన్నారు. తన్ని తరిమేసే దాకా చూసుకునేలా ఉన్నారని, ఇలాంటి చిల్లరగాల్లా.. తెలంగాణను పాలించిందన్నారు. ఈ చిల్లరగాళ్ల మాటలను ప్రజలు పట్టించుకోవద్దని, కేటీఆర్ అండ్ టీం ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఆయన అన్నారు. రెచ్చగొట్టే మాటల ద్వారా అబాసుపాలు చేయాలని చెప్పి




చూస్తున్నారని, మీ అవినీతిని మొత్తం బయటికి తీస్తామన్నారు. విద్వేషం విషం చిమ్మే పనులు చేస్తున్నారని%ా% అవి మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన అన్నారు.అనంతరం ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడుతూ.. 'దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రాలలోని ప్రభుత్వాలని కూలదోసి అనైతికంగా గద్దెనెక్కాలని చూస్తున్నారు. దేశంలో ప్రజా స్వామ్యం గెలుస్తుందని మరొక సారి జారండ్ లో ప్రూవ్ అయింది. తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోని అన్ని వర్గాలకు రక్షణ ఉంటది. అందుకే జార?ండ్ ఎమ్మెల్యేలకు హైదరాబాద్ లో రక్షణ కల్పించినం. రేపు 12వ తేదీన బీహార్ లో మరొక సారి ప్రజా స్వామ్యం గెలవబోతుంది. బీహార్ ఎమ్మెల్యేలకు కూడా ఈ నెల11 వరకు హైదరాబాద్ లో రక్షణ కల్పిస్తున్నాం. కేటీఆర్ కొద్ది రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూలి పోతుందని అప్రజాస్వామిక మాటలు మాట్లాడుతున్నారు. వారికి ఈ రెండు రాష్ట్రాలు గొడ్డలి పెట్టు. రేవంత్ రెడ్డి పై కేటీఆర్, హరీష్ రావులు పరుష పదజాలంతో మాట్లాడుతున్నారు, బాల్క సుమన్ స్థాయిని మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నాడు. సంస్కారం లేకుండా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారు.' అని ఆయన అన్నారు.

# ఆర్టీసీ బస్సు బోల్తా.. పలువురికి గాయాలు

**తాంసి,ఫిబ్రవరి5(వెలుతురు):** తాంసి మండలం చర్లపల్లి గ్రామం వద్ద సోమవారం టీఎస్ఆర్టీసీ బస్సు బోల్తా పడటంతో కండక్టర్‌తో సహా ఐదుగురికి గాయాలయ్యాయి. గ్రామ సమీపంలోని వంపు వద్ద వాహనం తాబేలు కావడంతో ముగ్గురు ప్రయాణికులు, బస్సు కండక్టర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వంపు వద్ద బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆప్పత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో కండక్టర్ కూడా ఉన్నారు. గ్రామ సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద బస్సు అదుపుతప్పడంతో బోల్తా పడినట్లు పోలీసులు నిర్ధారించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

ఇదిలా ఉంటే.. ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్ దెహాత్ జిల్లా సికంద్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని జగన్నాథ్ పూర్ గ్రామ సమీపంలో వర్షం కురుస్తుండగా, వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి నీరున్న గొయ్యిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. కాగా, కారులో మరో ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకుని.. జెసిబి సహాయంతో కారును బయటకు తీశారు.

ఇక, ప్రమాదంలో గాయపడిన ఇద్దరు చిన్నారులను స్థానిక ఆస్పత్రిలో చికిత్స కోసం పంపించారు. ఆరుగురి మృదేహాలను పోలీసులు శవ పరీక్షల కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఘటనా సమయంలో జోరుగా వర్షం కురుస్తున్నట్లు పోలీసులు చెప్పారు. కారు అదుపు తప్పడం వల్లే ఈ ఘటన జరిగినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఖమ్మంలో నలుగురు విదేశీయులు అరెస్ట్

**ఖమ్మం,ఫిబ్రవరి5(వెలుతురు):** నలుగురు బంగ్లాదేశ్ వ్యక్తులు ఖమ్మంలో అక్రమంగా నివాసం ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరంతా నకిలీ పత్రాలతో ఆధార్ సహా వివిధ ధ్రువపత్రాలు పొందారు. వీరిలో ఇద్దరికి ఇండియా పాస్‌పోర్టులు కూడా ఉండటం విశేషం. నకిలీ పత్రాలతో భారత్ లో ఉంటున్న నలుగురు నిందితుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను మొహమ్మద్ సాగర్ (బోడ సాగర్) (24), మొహమ్మద్ నూర్‌నబీ (షేక్ నూర్‌నబీ) (32), మహమ్మద్ అమినూర్ మండల్ (26) షేక్ జమీర్ (మహమ్మద్ జమీర్) (30)గా గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు వివరాలను ఖమ్మం పోలీసు కమిషనర్ సునీల్‌దత్ వెల్లడించారు. శాగురి ఖాతూన్ (శిల్ప) చాలా ఏళ్ల కిందట బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ముంబయికి వచ్చి పని చేసుకునేది. అక్కడ ఖమ్మం నివాసి అయిన బోడ రాములుతో పరిచయం ఏర్పడింది. తర్వాత బోడ రాములతో సహజీవనం చేసింది. వీరికి ఒక బాబు పుట్టాడు. అనంతరం శిల్ప బంగ్లాదేశ్ వెళ్లి తన సోదరులైన నూర్‌నబీ, మొహమ్మద్ సాగర్‌లను ముంబైకి తీసుకువచ్చింది. అనంతరం వీరంతా ఖమ్మంకి చేరుకున్నారు. బోడ రాములు తండ్రిగా, శిల్పను తల్లిగా పేర్కొంటూ సాగర్ కు ఆధార్ సంపాదించుకుని.. ఖమ్మం శ్రీనివాసనగర్‌లో నివాసం ఉంటన్నారు. వీరంతా సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తర్వాత వీరి బంధువైన షేక్ జమీర్ బంగ్లాదేశ్ నుంచి ఇండియాకి వచ్చేశాడు. నాలుగో నిందితుడైన మండల్ సైతం 11 ఏళ్ల కిందటే బంగ్లాదేశ్ నుంచి బెంగళూరు వచ్చాడు. కూలీ పనులు చేసుకుంటూ జీవించేవాడు. స్నేహితుడి ద్వారా ఖమ్మంలో శ్రీనివాసనగర్‌కు చేరి సెంట్రింగ్ పని చేసేవాడు. అయితే ఈ నలుగురు ఇక్కడి మహిళలను వివాహాలు చేసుకున్నారు. నకిలీ నివాస పత్రాలతో ఆ నలుగురు వ్యక్తులు ఆధార్‌కార్డులు, ఓటరు కార్డులు పొందారు. ఖమ్మంలోనే సెంట్రింగ్ పనులు చేసుకుంటూ నివసిస్తున్నారు. ఆపరేషన్ స్మైల్ లో భాగంగా పోలీసులు నగర వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. అయితే సెంట్రింగ్ పనులు కోసం పశ్చిమబెంగాల్ నుంచి బాలకార్మికులను తీసుకొచ్చి పనులు చేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే బాలకార్మికుల విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో అక్రమ చొరబాట్లు విషయం వెలుగులోకి వచ్చాయి.

# తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కూలడం ఖాయం

### కుటుంబాలను చీల్చడం కాంగ్రెస్‌కు అలవాటు
### దేశంలో అతిత్వరలో కాంగ్రెస్ కనుమరుగవుతుంది
### ఏపీలో కాంగ్రెస్ ఉనికి లేకుండా పోయింది
### వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**అమరావతి,ఫిబ్రవరి5(వెలుతురు):** రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీకి కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసిందంటూ పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించారంటూ రాజ్యసభ సాక్షిగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినా 10 ఏళ్లు అధికారం దక్కలేదన్నారు. పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ త్వరలో కూలడం ఖాయమంటూ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. కుటుంబాలను చీల్చడం కాంగ్రెస్‌కు అలవాటని అన్నారు. దేశంలో అతిత్వరలో కాంగ్రెస్ కనుమరుగవుతుందంటూ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఏపీలో కాంగ్రెస్ ఉనికి లేకుండా పోయిందన్నారు. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయన్నారు. 2029లో కూడా తాను ఎంపీగా ఉంటానని పేర్కొన్న విజయసాయిరెడ్డి.. 2029లో కాంగ్రెస్‌కు ఒక్క ఎంపీ కూడా ఉండరు.. ఇది తన ఛాలెంజ్ అంటూ పేర్కొన్నారు. కాగా.. పార్లమెంట్ లో విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారాయి. దీనిపై కాంగ్రెస్ నేతలు ఏ విధంగా స్పందిస్తారనేది.. హాట్ టాపిక్ గా మారింది. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి వైసీపీ, కాంగ్రెస్ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ క్రమంలోనే.. విజయసాయిరెడ్డి రాజ్యసభలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడటం చర్చనీయాంశమైంది.

# ఇలాంటి డ్రామాలతో దేశం అభివృద్ధి చెందదు

### ఢిల్లీ క్రైం బ్రాంచ్ నోటీసుపై కేజ్రీవాల్ విసుర్లు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు):** క్రైమ్ బ్రాంచ్ నోటీసు విషయంలో అరవింద్ కేజ్రీవాల్ బీజేపీని, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తన ఇంటి ముందు 5 గంటల పాటు క్రైం బ్రాంచ్ అధికారులు డ్రామా ఆడేలా చేసింది బీజేపీ.. అతీషి ఇంటి ముందు 5 గంటల పాటు డ్రామా సాగిందని కేజ్రీవాల్ తెలిపారు. క్రైం బ్రాంచ్ అధికారులు తీసుకొచ్చిన నోటీసులో ఎలాంటి ఎఫ్ఐఆర్ ప్రస్తావన లేదని, ఇప్పటికీ నోటీసుకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చామని తెలిపారు. అయితే ఇలాంటి డ్రామాలు దేశ ప్రగతికి దారితీయవని దుయ్యబట్టారు. ఢిల్లీ పోలీసు అధికారులు రాజకీయ నేతలు ఆడమన్నట్లుగా ఆడుతున్నారని.. ఇది వారికెంతో అవమానకరమన్నారు.ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మంత్రి అతిషికి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. బీజేపీపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆప్ ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురిచేస్తోందన్న ఆరోపణలపై శనివారం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు.. నిన్న ఆప్ మంత్రి అతిషీ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేశారు.గోవాలో ప్రభుత్వాన్ని బద్దలు కొట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను రెండు ముక్కలు చేశారు. కర్ణాటకలో ప్రభుత్వాన్ని పడగొట్టారు. రాజస్థాన్‌లో ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారు. ఇప్పుడు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని కేజ్రీవాల్ అన్నారు. తమ ఎమ్మెల్యేలకు బీజేపీ రూ.25-25 కోట్లు ఆఫర్ చేసిందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఆరోపించారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని బీజేపీ భావిస్తోందని అతిషి అన్నారు.



# ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయం చేస్తున్నాయి

### బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్

**హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు):** సీఎం రేవంత్ రెడ్డి లంకె బిందెలు ఖాళీ అయ్యి పెంక కుండలు ఉన్నాయని అంటున్నారని అన్నారు బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 13 వేల కోట్ల బడ్జెట్ తో మోడీ విశ్వకర్మ యోజన



ప్రవేశపెట్టారని, ఎన్నికల కారణంగా అమలు కాస్త ఆలస్యమైందని ఆయన తెలిపారు. అయినా ఇప్పటి వరకు 1.20 లక్షల మందిని విశ్వకర్మ యోజనలో చేర్పించామని ఆయన పేర్కొన్నారు. కానీ దీనికి సంబంధించి ఎంపిక చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆయన తెలిపారు. అంతేకాకుండా.. రాష్ట్ర ప్రభుత్వం వెరిఫికేషన్ చేయాలని, కానీ ఇప్పటి వరకు చేయలేదని ఆయన విమర్శించారు. కనీసం 4 వేల మందికి సంబంధించిన వివరాలు కూడా వెరిఫై చేయలేదన్నారు. పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులను అదేశించి వెరైఫికేషన్ చేయించండని, ఇప్పటికే గ్రాంట్ కూడా బ్యాంకుల్లో డిపాజిట్ అయిందన్నారు.వెరైఫికేషన్ కంప్లిట్ చేస్తే లబ్ధిదారులకు నిధులు అందుతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తే ఎన్నికల కోడ్ పడే అవకాశం ఉందని, నల్లగొండలో ఎస్ఎల్ పీసీ ప్రాజెక్టుకు 500 లేదా 600 కోట్లు ఇవ్వడానికి కేసీఆర్ కు చేతులు రాలేదన్నారు బూర నర్సయ్య గౌడ్. ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. పోటీ పడి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఎన్నో లింకులు కాంగ్రెస్ పెట్టిందన్నారు. కానీ కృష్ణా జల వివాదంపై బీజేపీ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసిందని, బీఆర్ఎస్ కు ఓటు వేసి శూన్యమన్నారు బూర నర్సయ్య. ఆ పార్టీ గల్లీలో లేదు.. ఢిల్లీలో లేదని, బీజేపీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం లంకె బిందెలు ఇవ్వడానికి రెడీగా ఉందని ఆయన తెలిపారు.

# ఎంపీగా పోటీ చేసేందుకు నేను రెడీ

### ఆరోగ్య శాఖ మాజీ డైరక్టర్ గడల శ్రీనివాస్

**ఖమ్మం,ఫిబ్రవరి5(వెలుతురు):** ఆరోగ్య శాఖ మాజీ డైరక్టర్ తన మనసులోని మాట వెల్లడించారు. ఇంతకాలం నర్మగర్భంగా వ్యవహరించిన ఆయన తన పయనమిక రాజకీయాల్లోనే అంటూ కుండబద్దలు కొట్టారు. తనకు ప్రజా క్షేత్రంలోనే ఇక తన జీవితం కొనసాగబోతుందని ప్రకటించారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్నూరు కాపు సత్రం 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25 ఏళ్ల తన ఉద్యోగ జీవితానికి రాజీనామా చేస్తున్నానని, ప్రజా జీవితంలోకి రావాలని నిశ్చయించుకున్నానన్నారు. సికింద్రాబాద్, ఖమ్మం లోకసభ స్థానాల నుండి తనకు టికెట్ ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు చేసుకున్నానని కూడా గడల శ్రీనివాస్ ప్రకటించడం గమనార్హం. ప్రజాస్వామ్య వాతావరణం కాంగ్రెస్ పార్టీలోనే ఉందని



దరఖాస్తులు తీసుకుని అర్హులైన వారికి టికెట్లు ఇచ్చే సంస్కృతి కొనసాగడమే ఇందుకు నిదర్శనమన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీపై భారీ ఆశలు పెట్టుకున్న గడల శ్రీనివాస రావు కేసీఆర్‌ను ఆకాశానికి ఎత్తుకున్నారు. ఆయనకు పాదాభివందనం చేసిన విషయంలో కూడా ఘాటుగానే స్పందించిన ఆయన వంద సార్లు అయినా మొక్కుతా అంటూ బాహాటంగానే ప్రకటించారు. అప్పుడు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించిన ఆయనకు బీఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పించలేదు. ఎన్నికల తరువాత ప్రభుత్వం మారగానే ఆయనకు స్థాన చలనం కల్పించిన సంగతి తెలిసిందే. ఇన్ని రోజులు సైలెంట్ గా ఉన్న గడల శ్రీనివాస రావు ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా వేములవాడ మున్నూరు కాపు సత్రం వార్షికోత్సవంలో కాంగ్రెస్ పార్టీని మెచ్చుకుంటూ వ్యాఖ్యలు చేశారు.



## డిప్యూటీ సీఎంను కలిసిన
# 'మా' అధ్యక్షుడు విష్ణు మంచు


హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు): మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) అధ్యక్షుడు మంచు విష్ణు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి చిత్ర పరిశ్రమ, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ తరపున బహుమతి అందజేశారు. ఇక ఈ భేటీలో అనేక విషయాల మీద విష్ణు మంచు, భట్టి విక్రమార్క చర్చించారు. ఈ భేటీ గురించి మా అధ్యక్షుడు మంచు విష్ణు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ మేరకు మంచు విష్ణు ట్వీట్ చేస్తూ 'తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిని కలుసుకోవడం ఆనందంగా ఉంది. ఎన్నో విషయాల మీద చర్చించాం.తెలుగు చిత్ర పరిశ్రమ తరుపున డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమాల గురించి మాట్లాడాం. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో, డ్రగ్స్ ఫ్రీ సొసైటి కోసం ప్రయత్నిస్తున్న ఇలాంటి ప్రభుత్వంతో మేమంతా ఐకమత్యంగా కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామ'ని విష్ణు మంచు తెలిపారు. ఇక మంచు విష్ణు ప్రస్తుతం అంతర్జాతీయ ప్రమాణాలతో 'కన్నప్ప' చిత్రాన్ని చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే న్యూజిలాండ్‌లో భారీ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుని చిత్రయూనిట్ ఇండియాకు తిరిగి వచ్చింది. ఇక ఈ చిత్రంలో ప్రభాస్, మోహన్ లాల్, శరత్ కుమార్, మోహన్ బాబు, బ్రహ్మానందం వంటి దిగ్గజాలు నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకి సంబందించిన అప్డేట్స్ త్వరలో వెల్లడించనున్నారు.

# ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధిరావడం లేదు
## ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు): బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బాల్క సుమన్ వ్యాఖ్యలపై చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డిపై బాల్కసుమన్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బాల్కసుమన్ వ్యాఖ్యలను జనం ఈసడించుకున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో మాట్లాడారు.. దాంతో ప్రజలు సరియైన గుణపాఠం చెప్పారు.అయినా బుద్ధిరాలేదని, ఒళ్లు దగ్గర పెట్టుకోండి..సరిగా మాట్లాడండీ అని ఆయన హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు ఉందని, కాని ఇంత దిగజారే విధంగా మాట్లాడొద్దని ఆయన అన్నారు.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చారగొండ వెంకటేష్ మాట్లాడుతూ.. బాల్క సుమన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే చెప్పు దెబ్బలు తప్పవన్నారు. బాల్క సుమన్ అమాయక విద్యార్థినుల జీవితాల తో ఆడుకున్న నీచుడని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమం లో శ్రీకాంత చారి, వేణుగోపాల్ రెడ్డి చావుకు బాల్క సుమన్ కారణమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు తెలంగాణ కోసం కష్ట పడుతున్నారని ఆయన అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వున్న కైలాష్ నేత మాట్లాడుతూ.. రెండు నెలల లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వొస్తున్న ఆధరణచూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెప్పు చూపిస్తే తెలంగాణ ప్రజలు నిన్ను బట్టలుడదీసి కొడతరని, నీటి విషయం పై జరిగిన దోపిడీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడితే హరీష్ రావు, కేటీఆర్, లు సమాధానం చెప్పలేక నోరు పారేసుకుంటున్నారన్నారు. బాల్క సుమన్ దళిత ద్రోహి, తిండికి లేక ,రబ్బరు చెప్పులతో తిరిగే నీకు వేల కోట్లు ఎలా వొచ్చాయని, బడుగు బలహీన వర్గాల ద్రోహి కేసీఆర్ కు కొమ్ము కాసిన నీకు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. మీ పార్టీ అవినీతి పై రేపు అమరు వీరుల స్థూపం దగ్గర చర్చకు సిద్ధమా అని ఆయన అన్నారు.

# రాహుల్‌తో కల్పనా సోరెన్ భేటీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు): రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ప్రస్తుతం జారండ్‌లో కొనసాగుతోంది. సోమవారం రాహుల్ పర్యటన ప్రారంభానికి ముందు



మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్.. రాహుల్‌తో భేటీ అయింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలు, హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన విధానంపై ఇరువురు చర్చించినట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే రాష్ట్ర అసెంబ్లీలో చంపయ్ సోరెన్ ప్రభుత్వానికి బలపరీక్ష జరిగింది. ఈ పరీక్షలో చంపయ్ విజయం సాధించారు. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ కూటమికి చెందిన 47 మంది ఎమ్మెల్యేలు మద్దతుగా నిలిచారు. వ్యతిరేకంగా 27 ఓట్లు పడ్డాయి. దీంతో చంపయ్ సోరెన్ ప్రభుత్వం సునాయాసంగా గట్టెక్కేసింది. అంతక ముందు కూటమికి చెందిన ఎమ్మెల్యేలను హైదరాబాద్‌లో ఓ క్యాంప్‌లో ఉంచారు. మనీలాండరింగ్ కేసులో జైల్లో ఉన్న మాజీ సీఎం హేమంత్ సోరెన్‌కు ఫ్లోర్ టెస్ట్‌లో పాల్గొనేందుకు కోర్టు అనుమతించింది. దీంతో ఆయన అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీకి హేమంత్ సోరెన్ సవాల్ విసిరారు. తనపై వచ్చిన ఆరోపణలను బీజేపీ నిరూపించాలని కోరారు. ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటామని తెలిపారు. తన అరెస్ట్ విషయంలో కేంద్రం కుట్రపన్నిందని.. ఈ విషయంలో రాజ్‌భవన్ కీలక పాత్ర పోషించిందని ఆరోపించారు.

# బిసి సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించాలి
## డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కకు కవిత లేఖ

హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు): బీసీ సంక్షేమం కోసం 2024-25 బడ్జెట్లో రూ.20 వేల కోట్లు కేటా యించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమాకుఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం మంత్రికి ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చేర్చిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, బీసీ సంక్షేమానికి రానున్న ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, ఎంబీసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని ప్రస్తావించారు. అలాగే, ప్రతి జిల్లా కేంద్రంలో రూ.50 కోట్ల వ్యయంతో ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలను నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బీసీల సంక్షేమం కోసం ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయించాలని కోరారు. ఈ నిధుల కేటాయింపు ద్వారా కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చినట్లవుతుందని, బీసీలు మరింత అభివృద్ధి చెందడానికి ఈ నిధులు దోహదపడుతాయని అభిప్రాయపడ్డారు. బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేయాలని, అందుకు బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని స్పష్టం చేశారు.

# పాతనంబర్లు యధావిధిగా ఉంటాయంటున్న అధికారులు
## రిజిస్ట్రేషన్లలో టిఎస్ బదులు టిజి
## మార్గదర్శకాలు రూపొందిస్తున్న రవాణాశాఖ

హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు): తెలంగాణ మంత్రిమండలి సమావేశంలో తెలంగాణకు సంబంధిచి వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లలో రాష్ట్రం పేరును టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని నిర్ణయించింది. దీంతో వాహనాల నంబర్ ప్లేట్లపై ఇక నుంచి టీఎస్‌కు బదులుగా టీజీ ఉండనుంది. ఈ మేరకు రవాణా శాఖ గైడ్‌లైన్స్ కూడా సిద్ధం చేస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. వానదారులపై భారం పడకుండా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు కొత్తగా 10 వేల నూతన వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అయితే ఇకపై కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాల నంబర్ ప్లేట్లపై మాత్రమే టీజీగా మార్చే యోచనలో అధికారులు ఉన్నారు. దీంతో ప్రస్తుతం టీఎస్‌గా ఉన్న నెంబర్ ప్లేట్లు కొనసాగనున్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి. అయితే ఇప్పటికే ఉన్న నెంబర్ల ప్లేట్లు అన్నీ మార్చుకోవాలా అన్న చర్చ నడుస్తుంది.

ఇప్పటి వరకు ఉన్న అనధికారిక సమాచారం మేరకు టీఎస్



నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం జీవో ఇచ్చిన తర్వాత.. అప్పటి నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు టీజీ కేటాయిస్తారు. ఏపీ పోయి.. టీఎస్ వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ అయిన వాహనాల నెంబర్లను మార్చుకోవాల్సిన అవసరం లేదు. అవి యధావిధిగా కొనసాగుతాయి. కొత్తగా వచ్చిన వాహనాలకు మాత్రమే టీజీ కేటాయిస్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇదే పద్దతి కొనసాగింది. అప్పటి వరకు ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లు యధావిధిగా కొనసాగాయి. ఇప్పుడు కూడా అంతే అంటున్నారు కొందరు అధికారులు. ప్రభుత్వం జీవో వచ్చిన తర్వాత నుంచి రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే టీజీ ఉంటుంది. అలా కాకుండా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత టీఎస్ పేరుతో ఉన్న వాహనాల నెంబర్ల ప్లేట్లు మార్చాలి పెద్ద తలనొప్పిగా మారుతుందని.. కొన్ని లక్షల వాహనాలు ఉంటాయని.. అవన్నీ మార్చాలంటే కష్టం అంటున్నారు. ప్రస్తుతానికి అయితే టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవాల్సిన అవసరం లేదనేది కొందరు అధికారుల మాట.. బయట ప్రచారం జరుగుతున్నట్లు టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీ మార్చుకోవాల్సిన అవసరం లేదు.. మార్చుకోవాల్సిన అవసరం ఏదైనా ఉంది అంటే.. అప్పుడు అధికారికంగా ప్రకటిస్తారని.. అప్పటి వరకు వాహనదారులు ఎవరూ తమ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవద్దని సూచిస్తున్నారు అధికారులు.

# ఫ్లోర్ లీడర్ ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు
## రెండు నెలలు దాటినా కొలిక్కిరాని నేత ఎంపిక

హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు): త్వరలోనే అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖారారయ్యింది. అయినా బిజెపి తన ఫ్లోర్ లీడర్ ఎవరో తేల్చుకోలేక పోతున్నది. కొత్త ప్రభుత్వం కొలువుదీరి దాదాపు రెండు నెలలు కావొస్తోంది. బీజేపీ ఇంతవరకు ఎ÷-లోర్ లీడర్ ఎవరన్నది ప్రకటించలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాల్లో విజయం సాధించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి నలుగురు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలున్నారు. హైదరాబాద్ పరిధిలోని గోషామహల్ నుంచి రాజాసింగ్ విజయం సాధించారు. వీరిలో నిర్మల్ నుంచి గెలిచిన మహేశ్వర్ రెడ్డి, గోషామహల్ నుంచి విజయం సాధించిన రాజాసింగ్ గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన అనుభవం ఉంది. గత అసెంబ్లీ సెషన్ లో నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి బీజేపీ తరఫున ఎక్కువ సేపు మాట్లాడారు. దీంతో ఆయనకు బీజేఎల్పీ లీడర్ పదవిని కట్టబెడతారని ప్రచారం జరిగింది. ఆదిలాబాద్ కు చెందిన పాయల్ శంకర్ కు గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం లేదు. అయితే పార్టీ కోసం అంకిత భావంతో పనిచేశారనే చర్చ ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉంది. అయితే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి గానీ, పాయల్ శంకర్ కు గానీ దక్కే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది.ఈ నేపథ్యంలో బీసీ అంశం కొత్తగా తెరపైకి వచ్చింది. గెలిచిన ఎమ్మెల్యేల్లో ఇద్దరు మాత్రమే బీసీలు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీసీ సామాజికవర్గానికి



చెందిన వారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని సూర్యాపేటలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ సమయంలో దీనిపై విస్తృతంగా చర్చ జరిగింది. బీజేపీ నేతలు మిగతా పార్టీలకు సవాలు విసిరారు. దమ్ముంటే బీసీని సీఎం చేస్తామని ప్రకటించాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 8 చోట్ల విజయం సాధించడంతో ఎలోర్ లీడర్ ఎవరన్న చర్చ మొదలైంది. ఎన్నికల ఫలితాలు వెలువడి దాదాపు రెండు నెలలు పూర్తయింది.

ఈ నెల 8 నుంచి బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ తరుణంలో పార్టీ తరఫున గళం వినిపించేందుకు ఎలోర్ లీడర్ అవసరం. అన్ని పార్టీలు ఎలోర్ లీడర్లను ప్రకటించినా.. బీజేపీ మాత్రం ఎవరో చెప్పలేదు. రెండు మూడు రోజుల్లో ఫ్లోర్ లీడర్ న్న ÷నైల్ చేస్తారని తెలుస్తోంది.

రాజకీయ అనుభవం ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఇస్తే.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సామాజిక వర్గానికే కట్టబెట్టినట్లవుతుందనే చర్చ ఉంది. బీసీకి ఇవ్వాలని భావిస్తే పాయల్ శంకర్, రాజాసింగ్ రేసులో ఉంటారు. వారిలో రాజాసింగ్ కు ఎమ్మెల్యేగా అనుభవం ఉన్నా.. తెలుగు భాష మీద పట్టులేకపోవడం, అసెంబ్లీ రూల్స్ పై పూర్తి స్థాయి అవగాహన లేకపోవడం, స్థానిక అంశాలపై గణాంకాలతో సుదీర్ఘంగా ప్రసంగించలేరనేవి ప్రతిబంధకాలుగా మారనున్నాయి. దీనికి తోడు రాజధానిలో మూడో పవర్ పాయింట్ వస్తుందనే గుబులు కమలం పెద్దలకు పట్టుకుందని సమాచారం. దీంతో ఆయనకు చెక్ పెడతారనే ప్రచారం ఉంది.

# హెచ్-4 వీసా కలిగిన వారికి ఊరట
## సెనేట్ ఆమోదానికి కీలక బిల్లు

వాషింగ్టన్,ఫిబ్రవరి5(వెలుతురు): అమెరికాలో హెచ్-4 వీసా కలిగిన వారికి ఊరటనిచ్చే కీలక బిల్లును త్వరలో సెనెట్ ఆమోదించనుంది. దీంతో సుమారు లక్ష మందికి లబ్ది చేకూరనుంది. ఆదివారం అమెరికన్ సెనెట్‌లో రిపబ్లికన్‌లు, డెమోక్రాట్‌ల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల్లో 'జాతీయ భద్రతా ఒప్పందానికి' ఆమోదం తెలిపేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి. హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు, 21 ఏళ్లలోపు వయసున్న వారి పిల్లలు ఉద్యోగం చేసుకోవడానికి వీలుగా హెచ్-4 వీసాలు జారీ చేస్తుంటారు.

హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ , ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు ప్రక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది.

అయితే ఇది పూర్తవడానికి ఏడాది సమయం పడుతుంది. దీనివల్ల హెచ్-4 వీసాదారులు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనలు మార్చి




హెచ్-4 వీసాదారులకు 'ఆటోమేటిక్‌గా వర్క్ ఆథరైజేషన్' కల్పించేలా రూపొందించిన బిల్లుకు ఆమోదం తెలపనున్నట్లు వైట్‌హౌట్ ఒక ప్రకటనలో తెలిపింది.


'కొత్తగా తీసుకొస్తున్న బిల్లు మన దేశాన్ని బలోపేతం చేయడంతోపాటు సరిహద్దులను సురక్షితం చేస్తుంది. చట్టబద్ధంగా వలసలకు అవకాశం కల్పిస్తుంది' అని బైడెన్ తెలిపారు.

'ఈ విధానం కింద ఏటా 18 వేల మందికి ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డులను జారీ చేస్తారు. ఐదేళ్లలో సుమారు 1,58,000 మందికి లబ్ది కలుగుతుంది. అలాగే, ఏడాదికి 25,000 మంది ఐ-1, ఐ-2, ఐ-3 వలసేతర వీసా (పర్యటకం, వైద్యం, వ్యాపారం వంటి తాత్కాలిక పనుల నిమిత్తం జారీ చేస్తారు) ఉన్నవారితోపాటు, లక్ష మంది హెచ్-4 వీసాదారులకు తమ జీవిత భాగస్వామి పనిచేసే ప్రాంతంలో ఉద్యోగం చేసే అవకాశం లభిస్తుంది' అని వైట్‌హౌస్ వెల్లడించింది. హెచ్-4 వీసా కలిగిన వారు ఉద్యోగాలు చేసుకొనే అవకాశాన్ని కల్పిస్తూ.. 2015లో ఒబామా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో నైపుణ్యం కలిగి ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన వారికి ఆర్థికంగా కొంత ఊరట లభించింది.

ఈ వీసాలు పొందిన వారిలో ఎక్కువగా భారతీయ మహిళలే ఉన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిపై ఆంక్షలు విధించారు. దీంతో వివిధ రంగాల్లో నిపుణులైన భారతీయులు ఉద్యోగావకాశాలు కోల్పోయారు. ఇప్పుడు ఈ ఆంక్షలు ఎత్తివేసేందుకు బైడెన్ ప్రభుత్వం సిద్ధమవుతోంది.

# రాజకీయాల్లో ఉండే వ్యాపారులకు ఇన్ని వేధింపులా..?
## లోక్‌సభలో గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఆవేదన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు): రాజకీయాల్లో ఉండే వ్యాపారవేత్తలకు వేధింపులు తగవని ఎంపీ గల్లా జయదేవ్ అన్నారు. సోమవారం ఆయన లోక్‌సభలో మాట్లాడుతూ... రాముడు 14 సంవత్సరాల వనవాసం తర్వాత తిరిగొచ్చినట్లు తానూ మళ్లీ రాజకీయాల్లో వస్తానని.. ఈసారి మరింత బలంగా తిరిగి వస్తానని స్పష్టం చేశారు. రాజకీయాలకు తాత్కాలికంగా మాత్రమే దూరమవుతున్నానని తెలిపారు. రాజకీయాల్లో తను కొనసాగాలనుకోక పోవడానికి ప్రధాన కారణం రెండు పడవలపై ప్రయాణించదలచుకోకపోవడమేనని.. తనకు అనేక పరిమితులు కూడా ఉన్నాయని అన్నారు. రాజకీయ ప్రక్రియలో వ్యాపారవేత్తలు చాలా ముఖ్యమైన భాగమని భావిస్తున్నానని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యాపారవేత్తలు రాజకీయాల్లో భాగం కావాలని ప్రోత్సహిస్తారని.. మన దేశంలో ఆ పరిస్థితి లేదని తన మనసులోని మాటను పంచుకున్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వ్యాపారవేత్తలైన రాజకీయనేతలు మాట్లాడితే వారి కంపెనీలపై ప్రతీకార దాడులు జరగడం దురదృష్టకరమన్నారు. చట్టాలకు లోబడి వ్యాపారాలు చేసుకున్నా రాజకీయ కారణాలతో వేధింపులు అధికమవుతున్నాయన్నారు.



ప్రస్తుత లోక్‌సభలో 20శాతం మంది వ్యాపారవేత్తలు ఉన్నారు...వారందరిదీ తనలాంటి ఆవేదనేనని తెలిపారు. విభజన హామీలను అమలు చేయాలని.. పోలవరం సవరించిన అంచనాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 75శాతం పూర్తయిన పోలవరం.. ఇప్పుడు ఎక్కడ వేసిన గొంగళి అక్కడేనన్న చంధంగా తయారైందని గల్లా జయదేవ్ అన్నారు. కన్నిరోజుల క్రితం గుంటూరు టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సభలో ఆయన మనసులోని మాటలను పంచుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీ గల్లా జయదేవ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అయితే రాజకీయాలకు ఎందుకు దూరం అవుతున్నాననే విషయాన్ని జయదేవ్ ఈరోజు(సోమవారం) లోక్‌సభలో వివరించారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చండీగడ్ మేయర్ ఎన్నిక
## సుప్రీంకోర్టు తీవ్ర దిగ్భాంతి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు): చండీగఢ్ మేయర్ ఎన్నిక నిర్వహణ తీరుపై సుప్రీం కోర్టు దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. ఎన్నిక ప్రక్రియ వీడియోను వీక్షించిన సర్వోన్నత న్యాయస్థానం.. రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను పాడుచేసినట్లు ప్రాథమికంగా వెల్లడవుతోందని తెలిపింది. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని, దాన్ని ఖూనీ చేయడాన్ని అనుమతించబోమని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. బ్యాలెట్ పత్రాలు, వీడియో, ఇతర సామగ్రి సహా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని రికార్డులను భద్రపరచాలని పంజాబ్- హరియాణా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించారు.

మేయర్ ఎన్నికలో అక్రమాలు జరిగాయని.. దాన్ని రద్దు చేసి, మళ్లీ పోలింగ్ జరిపించాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) తరఫు కౌన్సిలర్ తొలుత పంజాబ్- హరియాణా హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించడంతో.. హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు చేరారు. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. తదుపరి విచారణ చేపట్టేవరకు చండీగఢ్ కార్పొరేషన్ సమావేశాన్ని వాయిదా వేయాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై చండీగఢ్ అధికారులకు నోటీసులు జారీ చేసింది.

జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికలో తగినంత సంఖ్యా బలం(16) లేకపోయినా భాజపా మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్య విజయం సాధించారు. మెజారిటీకి అవసరమైన కౌన్సిలర్ల బలం(20) ఉన్నప్పటికీ ఆప్-కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో పట్టపగలే మోసం జరిగిందని దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఎన్నికల అధికారి బ్యాలెట్ పత్రాలపై పెన్నుతో ఏదో రాసి.. వాటిలో కొన్నింటిని చెల్లకుండా చేశారని కాంగ్రెస్, ఆప్‌లు ఆరోపించాయి.

## నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌గా బుర్రి శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ,ఫిబ్రవరి5(వెలుతురు):** నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌గా 32వ వార్డు కౌన్సిలర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం బుర్రి శ్రీనివాస్ రెడ్డిని చైర్మన్‌గా మెజారిటీ కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. కాగా, గత నెల జనవరి 8న బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పై అవిశ్వాసం నెగ్గడంతో చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కార్యక్రమానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు.

## మాల్దీవులలో కొనసాగుతున్న భారీ ప్రతిష్టంభన

### మరోసారి భారత్‌పై మహమ్మద్ ముయిజ్జు పలు వ్యాఖ్యలు

### ముయిజ్జు ప్రసంగాన్ని బహిష్కరించిన విపక్షాలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు):** మాల్దీవులలో భారీ ప్రతిష్టంభన కొనసాగుతుంది. అయితే, భారత వ్యతిరేక వైఖరిని అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కొనసాగిస్తున్నారు. ఇవాళ మాల్దీవుల పార్లమెంటులో తన ప్రసంగం సందర్భంగా మరోసారి భారత్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. భారత సైనికులను తరిమికొట్టేందుకే మాల్దీవుల ప్రజలు తనకు ఓటు వేశారని అన్నారు. మాల్దీవుల సార్వభౌమాధికారంలో జోక్యం చేసుకోవడానికి ఏ దేశాన్ని అనుమతించమని భారత్‌పై విరుచుకుపడ్డారు. మే 10 నాటికి భారత దళాలు మాల్దీవులను విడిచిపెడతాయి.. దీనికి భారతదేశం- మాల్దీవులు అంగీకరించినట్లు ఆయన చెప్పారు.అయితే, మాల్దీ





వుల అధ్యక్షుడు ముయిజ్జు పార్లమెంట్‌లో ఖాళీ కుర్చీలకు తన ప్రసంగం వినిపించాడు. ముయిజ్జు భారత వ్యతిరేక వైఖరి కారణంగా విపక్షాలు తన ప్రసంగాన్ని బహిష్కరించాయి. ముయిజ్జు ప్రసంగానికి ముందే మాల్దీవుల్లోని రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు మాల్దీవియన్ డెమోక్రటిక్ పార్టీ- డెమొక్రాట్స్ పార్టీలు పార్లమెంట్ కు వచ్చేందేకు నిరాకరించాయి. అధ్యక్షుడు మాల్దీవుల పార్లమెంటుకు చేరుకునే సరికి దాదాపు చాలా సీట్లు ఖాళీగా ఉన్నాయి. ముయిజ్జు ప్రసంగిస్తున్నప్పుడు కేవలం 24 మంది ఎంపీలు మాత్రమే సభలో ఉన్నారు. ఇక, 87 స్థానాలున్న మాల్దీవుల పార్లమెంటులో మొత్తం 56 మంది ఎంపీలు ముయిజ్జు ప్రసంగాన్ని బహిష్కరించారు. వీరిలో డెమోక్రాట్‌ల నుంచి 13 మంది, ఎమ్‌డీపీకి చెందిన 43 మంది ఎంపీలు ఉన్నారు. ఇవాళ ఉదయం 9:00 గంటలకు సభ ప్రారంభమైనప్పుడు కేవలం 24 మంది ఎంపీలు మాత్రమే హాజరయ్యారు. మాల్దీవుల పార్లమెంటు చరిత్రలో ఇదే అతిపెద్ద బహిష్కరణ అని స్థానిక నివేదికలు సూచిస్తున్నాయి. %వీణా%- డెమొక్రాట్‌లు కూడా అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుపై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనపై కసరత్తు చేస్తున్నారు.

## పన్ను వాటాల చెల్లింపులో వివక్ష

### అధిర్ రంజన్ వ్యాఖ్యలను తిప్పి కొట్టిన నిర్మల

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు):** బీజేపీయేతర రాష్ట్రాలకు రావాల్సిన జీఎస్టీ బకాయిలు, పన్ను వాటాలను చెల్లించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరి చేసిన ఆరోపణలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. లోక్‌సభలో సోమవారం ఆమె మాట్లాడుతూ అధిర్ రంజన్ ఆరోపణలు రాజకీయ కోణంలో ఉన్నాయని తప్పుపట్టారు.రాష్ట్రానికో రకంగా తన ఇష్టానుసారంగా నిబంధనలను మార్చే హక్కు తనకు లేదని, ఇది తమ పార్టీ రాజకీయాలకూ విరుద్ధమని నిర్మలా సీతారామన్



స్పష్టం చేశారు. తనకు నిబంధనలను మార్చే బాధ్యత ఉండదని, తాను నిబంధనలను నూరు శాతం అనుసరించాల్సిందేనని పేర్కొన్నారు. పన్నుల వాటా రాష్ట్రాల మధ్య పంపిణీని ఫైనాన్స్ కమిషన్ నిర్ధేశిస్తురదని ఆమె వివరించారు. ÷నాన్స్ కమిషన్ సిఫార్సులను తాను అమలు చేయాల్సి ఉంటుందని అన్నారు. దీన్ని తాము ఎలాంటి భయం, పక్షపాతం లేకుండా చేపడతామని తెలిపారు. ఈ పక్రియ ఇలా సాగుతుంటే కొన్ని రాష్ట్రాలు రాజకీయ రంగు పులుముతూ ఆయా రాష్ట్రాల పట్ల వివక్ష కనబరుస్తున్నామని ఆరోపిస్తున్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. తనకు ఈ రాష్ట్రం ఇష్టం లేదని వారికి చెల్లింపులు నిలిపివేయడంని ఏ ఆర్థిక మంత్రి జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని అన్నారు.

## ట్యాక్సీ సర్వీస్‌లకు ఫిక్స్‌డ్ ఛార్జీలను అమలు

### ట్యాక్సీ సర్వీస్‌లపై కర్ణాటక సర్కార్ కీలక నిర్ణయం

**కర్ణాటక,ఫిబ్రవరి5(వెలుతురు):** ట్యాక్సీ సర్వీస్ ధరలపై కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇష్టమొచ్చినట్లు ఛార్జీలు వసూలు చేయకుండా ధరలకు సర్కార్ కళ్లెం వేసింది. ఓలా, ఉబర్ వంటి సంస్థలతో పాటు ఇతర ట్యాక్సీ సర్వీస్‌లకుఫిక్స్‌డ్ ఛార్జీలను అమలు చేస్తున్నట్లు సిద్ధరామయ్య ప్రభుత్వంప్రకటించింది. ఇందుకోసం 'ఫిక్స్‌డ్ ఫేర్ రూల్' పేరుతో కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఆయా క్యాబ్ సంస్థలు వినియోగదారుల నుంచి ఇష్టానుసారంగా ధరలను వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కర్ణాటక రవాణా మంత్రిత్వశాఖ తెలిపింది.

తక్షణం ఈ ధరలు అమల్లోకి వస్తాయని వెల్లడించింది. తాజా నిబంధనల ప్రకారం వాహనం ఖరీదు ఆధారంగా క్యాబ్ సర్వీస్‌లను మూడు భాగాలుగా విభజించింది. ఇక యాప్ ఆధారిత ట్యాక్సీ సర్వీస్‌ను అందించే సంస్థలు ఐదు శాతం జీఎస్టీతోపాటు, టోల్ ఛార్జీలు వసూలు చేసేందుకు అనుమతించింది. అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య క్యాబ్ సర్వీస్‌లను అందించే సంస్థలు సాధారణ ధరలకు అదనంగా పది శాతం వసూలు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది.

## బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

**మంచిర్యాల,ఫిబ్రవరి5(వెలుతురు):**

బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కాంగ్రెస్ నేతలు ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి ఊరేగించారు. అనంతరం బాల్క దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

సోమవారం మంచిర్యాలలో బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుంపు మేస్త్రి అంటూ రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతా అంటూ వేదికపై చెప్పు ఎత్తి చూపారు. దీంతో ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ నేతలు దిష్టి బొమ్మ నిరసన తెలిపారు.

# బటన్ నొక్కుడు..జగన్ బొక్కుడు

### విద్యుత్ ఛార్జీల పెంపుతో రూ. 64 వేల కోట్ల భారం

### ఒక్కో కుటుంబం రూ.8 లక్షలు నష్టపోయింది

### వచ్చేది టిడిపి-జనసేర కూటమి ప్రభుత్వమే

### మాడుగులలో 'రా.. కదలిరా' బహిరంగ సభలో చంద్రబాబు



**అనకాపల్లి,ఫిబ్రవరి5(వెలుతురు):** బటన్ నొక్కుతున్నానని జగన్ గొప్పలు చెబుతున్నారని.. 'బటన్ నొక్కుడు కాదు.. నీ బొక్కుడు సంగతేంటి' అని టిడిపి అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. ప్రజలపై భారం వేసిన గజదొంగ జగన్‌రెడ్డి అని, విద్యుత్ ఛార్జీలు పెంచి రూ. 64 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని చంద్రబాబు మండిపడ్డారు. చివరకు చెత్తపై కూడా పన్ను వేశారని, ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేశారని చంద్రబాబు దుయ్యబట్టారు. సీఎం బటన్ నొక్కుడుతో ఒక్కో కుటుంబం రూ.8 లక్షలు నష్టపోయిందని, జగన్‌ది ఉత్తుత్తి బటన్ నొక్కుడని ప్రజలు గమనించాలన్నారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సోమవారం అనకాపల్లి జిల్లా, మాడుగులలో 'రా.. కదలిరా' బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 64 రోజుల్లో టీడీపీ- జనసేన ప్రభుత్వం రాబోతోందని, ఈ ఎన్నికలు ఏపీ ప్రజల భవిష్యత్ కోసమని, ఎన్నికల్లో రాష్ట్రం .. ప్రజలు గెలవాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాష్ట్రంలో సైకో పాలన అంతం చేస్తే తప్ప భవిష్యత్ లేదని, సైకో సీఎంను తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. జాబ్ క్యాలండర్‌కు ఎందుకు జగన్ బటన్ నొక్కలేదని చంద్రబాబు ప్రశ్నించారు. మద్య నిషేధం, సీపీఎస్ రద్దుపై బటన్ ఎందుకు నొక్కలేదన్నారు. రాష్ట్రంలో రోడ్ల బాగు కోసం ఎందుకు బటన్ నొక్కలేదు?.. డీఎస్సీ కోసం ఇన్నాళ్లూ ఎందుకు బటన్ నొక్కలేదు జగన్‌రెడ్డి అంటూ ప్రశ్నించారు. 'జాబు రావాలంటే.. బాబు రావాల్సిందే'నని చంద్రబాబు వ్యాఖ్యనించారు. మైనింగ్ బటన్ నొక్కి భూగర్భ సంపద దోచేశారని, ఇసుక బటన్ నొక్కి తాడేపల్లికి సంపద తరలించారని, జగన్ బటన్ డ్రామాలు ప్రజలకు తెలిసిపోయాయని చంద్రబాబు నాయుడు అన్నారు. రేపు ప్రజలంతా ఒకే బటన్ నొక్కుతారని, ప్రజలు నొక్కే బటన్‌తో జగన్ ఇంటికి వెళ్లడం ఖాయమని అన్నారు. ధనదాహంతో జగన్ ఉత్తరాంధ్రను ఊడ్చేశారని, రుషికొండను జగన్ ఆనకొండలా మింగేశారని దుయ్యబట్టారు. రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలస్ కట్టుకున్నారని, విశాఖలో రూ.40 వేల కోట్లు జగన్ దోచుకున్నారని చంద్రబాబు ఆరోపించారు. జగన్ తన సలహాదారులకు రూ.వందల కోట్లు దోచిపెట్టారని, ఒక్క సజ్జల రామకృష్ణా రెడ్డికే సీఎం రూ.150 కోట్లు దోచి పెట్టారని చంద్రబాబు ఆరోపించారు. లూలూ కంపెనీని తరిమికొట్టి ఆ భూమి మింగేశారన్నారు. విశాఖ ఉక్కుపై ముఖ్యమంత్రి ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శించారు. దోచుకోవడమే తప్ప.. జగన్‌కు ఉత్తరాంధ్రపై ప్రేమ లేదన్నారు. విశాఖను గంజాయి కేంద్రంగా.. క్రైమ్ సిటీగా మార్చారని, గంజాయి అమ్ముతూ ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో దొరికిపోయారన్నారు. జగన్‌రెడ్డి లాంటి సీఎం మనకు అవసరమా అని చంద్రబాబు ప్రజలనుద్దేశించి వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు గెలవాలని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసే బాధ్యత తమదేనని చంద్రబాబు చెప్పారు. ఆయన పుణ్యం వల్లే చెత్తపన్ను వచ్చిందని ఎద్దేవా చేశారు. వైసీపీని బంగాళాఖాతంలో కలపాలని చెప్పారు. సైకో పాలన అంతం చేస్తే తప్ప మనకు భవిష్యత్తు లేదని అన్నారు. విశాఖను క్రైమ్ సిటీగా, గంజాయి కేంద్రంగా మార్చేశారని విమర్శించారు. తన సొంత పత్రిక సాక్షికి జగన్ వందల కోట్లు దోచిపెట్టాడని చంద్రబాబు మండిపడ్డారు. ఏపీ పోలీసులు హైదరాబాద్ లో గంజాయి అమ్ముతూ దొరికిపోయారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసే బాధ్యత తమదేనని చంద్రబాబు చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని.. ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భతి ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఇస్తామని.. ఇంట్లో ఎంత మంది ఆడబిడ్డలు ఉంటే అందరికీ ఇస్తామని తెలిపారు. తల్లికి వందనం పేరుతో పిల్లలకు రూ.15 వేలు ఇస్తామని అన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డల కోసం ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హౌమ్ అవకాశం కల్పిస్తామని చెప్పారు. రైతును రాజుగా చేస్తామని.. ఏడాదికి రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే వచ్చి అందరికీ పెన్షన్ ఇస్తామని చెప్పారు. పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తామని చెప్పారు. అయ్యన్నాపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి మరోసారి గెలుపొందితే దేశానికి పెద్ద విపత్తే

### దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

### బీజేపీని ఓడించేందుకు సన్నద్ధం కావాలి

### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు):** లోక్ ఎన్నిల్లో బిజెపి మరోసారి గెలుపొందితే దేశానికి పెద్ద విపత్తేనని, ఈ విపత్తు నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. లోక్ ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు సాధ్యమైనంత త్వరగా సీట్ల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేసుకుని, బీజేపీని ఓడించేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. తమిళనాడులో డిఎంకెతో సిపిఐ సంప్రదింపులు మొదలు పెట్టిందని, దేశ వ్యాప్తంగా సిపిఐ 'సముచిత స్థానాల్లో పోటీ చేస్తుందని వెల్లడించారు. హైదరాబాద్ లోని మగ్దూం భవన్ మూడు రోజుల పాటు జరిగిన సిపిఐ జాతీయ సమితి సమావేశాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీర్మానాలు తదితర అంశాలను సిపిఐ జాతీయ కార్యదర్శులు రామక్రుష్ణ పండా, డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ లోక్ పక్ష నేత బినాయ్ విశ్వం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో కలిసి రాజా మీడియా సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ఆ ప్రభుత్వ పాలసీలను విమర్శించడం ప్రతిపక్ష హక్కు అని, కానీ మోడీ, బీజేపీలకు ప్రతిపక్షమే ఉండకూడదని భావిస్తోందని ఇటువంటి నియంతృత్వ , ఫాసిస్టు బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో గద్దె దించాలని పిలుపునిచ్చారు. రానున్న లోక్ ఎన్నికలకు తాము సన్నద్ధమవుతున్నామని, ఇందులో భాగంగా మణిపూర్ టూ మహారాష్ట్ర, తమిళనాడు టు బీహార్, స్థానిక రాష్ట్ర నాయకత్వానికి సీట్ల సర్దుబాటు ప్రక్రియను సాధ్యమైంత త్వరగా పూర్తి చేయాని సూచించినట్టు వివరించారు. ఇండియా కూమిటి కామన్ ఎన్నికల మ్యానిఫెస్టో ను రూపొందిస్తామని, అదే సమయంలో తమ పార్టీ తరఫున మ్యానిఫెస్టోను రూపొందించేందుకు ప్రత్యేక మ్యానిఫెస్టో కమిటీన ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. నిరుద్యోగం, నిత్యావసర ధరలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీ తారామన్ ప్రవేశపెట్టి ఓట్ ఆన్ అకౌంట్ తీవ్ర అసంతృప్తికి గురిచేసిందన్నారు. అయ్యోధలో రామాలయ అంశాన్ని బీజేపీ దూకుడుగా ప్రచారం చేస్తోందన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేతలో నేరస్తునిగా ఉన్న అద్వానీకి భారతరత్న ఇచ్చారన్నారు.




కేంద్ర కార్మిక సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 16న చేపట్టనున్న సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా ఇవ్వాలని, విశ్వవిద్యాలయాల్లో డి రిజర్వేషన్స్ ఇవ్వాలని, తీర్మానం చేసినట్టు రాజా వివరించారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో ఇండియా కూటమి నేతలు ఒక గుణపాఠం కావాలని డి. రాజా అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సక్రమంగా సీట్ల సర్దుబాటు జరగలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ అవగాహన కుదిరిందని గుర్తు చేశారు. కూటమిలో భాగంగా కాంగ్రెస్ ఇతర పార్టీ పట్ల పరస్పర విశ్వాసం ఉండాలని, అవగాహన ఉండాలని సూచించారు. ఇండియా కూటమిని మోసం చేసిన బీహార్ సీఎం నితీష్ కుమార్ ఆ రాష్ట్ర ప్రజలు తగిన గుణ పాఠంచెబుతారని డి. రాజా అన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష మొదటి సమావేశంలో బీజేపీకి హఠావో, దేశ్ బచావో అని నినాదం చేసిన నితీష్ కుమార్, ఇండియా కూటమి నుండి తిరిగి ఎన్ కూటమిలోకి వెళ్లారని మండిపడ్డారు. దీనికి నితీష్ సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. ప్రతిపక్ష నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఒక పావుగా ఉపయోగిస్తోందని విమర్శించారు. రాజ్ ఆర్ భవన్ పనిచేస్తున్నాయని, గవర్నర్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారని రాజా దుయ్యబట్టారు. ఈ సందర్భంగా బినయ్ విశ్వం మాట్లాడుతూ.. పార్లమెంట్ వామపక్ష పార్టీ సభ్యుల సంఖ్య తక్కువ ఉన్నప్పటికీ లెఫ్ట్ పోరాట పటిమ బీజేపీకి తెలుసని, అందుకే గత పార్లమెంట్ సమావేశంలో సిపిఐ నుండి ఇద్దరు, సిపిఐ(ఎం) నుండి ఇద్దరు సభ్యులను సస్పెండ్ చేశారన్నారు. ప్రజలకు శత్రువుగా మారిన బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష' శక్తులు ముందుకు రావాలని కోరారు. డాక్టర్ కె. నారాయణ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా అనేక నియోజకర్గాలు ఉన్నప్పటికీ రాహుల్ ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించే కేరళలోలో పోటీచేయడం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీని ఓడించేందుకు దేశ వ్యాప్తంగా ఇండియా కూటమి పనిచేస్తున్న నేపథ్యంలో కేరళలో రాహుల్ పోటీ చేయడం ఆరోగ్య వాతావరణం కాదని సూచించారు. ఒక ముద్దాయికి భారతరత్న ఇచ్చారని ఎల్.కె.అద్వానీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు సిపిఐ జాతీయ సమితి సమావేశాలు ఆదివారంతో ముగిశాయి. ఈనెల 2న హైదరాబాద్ మగ్దూంభవన్ ప్రారంభమైన సమావేశాలు మూడు రోజుల పాటు కొనసాగాయి. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిణామాలు, జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు, లోక్ ఎన్నికలపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త్ కిసాన్ మోర్చా ఈనెల16న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదాను కల్పించాలని, చిన్న,మధ్య తరహా కౌలు రైతులను గ్రామ సభల ద్వారా జిల్లా గ్రామీణ, జీవనోపాధిగా గుర్తించాలని, డి.రిజర్వేషన్ మార్గదర్శకాలపై తీర్మానం చేశారు.రానున్న లోక్ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ జాతీయ సమితి 'ఎన్నికల మ్యానిఫెస్టో'కమిటీని ఏర్పాటు చేసింది. సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్ కౌర్, డాక్టర్ బి.కె.కంగో, నాగేంద్రనాథ్ ఓజా, జాతీయ కార్యవర్గ సభ్యులు అనీరాజా, రాజ్యసభ సభ్యులు పి.సందోష్ కుమార్ లను కమిటీ సభ్యులుగా నియమించారు.

## పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అని బాబు ప్రకటించాలి

### వచ్చే ఎన్నికల్లో 60 స్థానాల్లో జనసేన పోటీ చేయాలి

### పవన్ కల్యాణ్‌కు హరిరామ జోగయ్య బహిరంగ లేఖ

**అమరావతి,ఫిబ్రవరి5(వెలుతురు):** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఇప్పటికే వివిధ అంశాలపై లేఖలు రాస్తూ వచ్చిన మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరిరామ జోగయ్య.. ఇప్పుడు పవన్‌కు బహిరంగ లేఖ రాశారు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారం నుంచి దించడమంటే చంద్రబాబును అధికారంలోకి తేవటమా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు అధికారం కోసం కాపులు.. పవన్ కల్యాణ్ వెంట నడవడం లేదన్న ఆయన.. దామాషా ప్రకారం సీట్ల కేటాయింపు లేకపోతే రాష్ట్ర ప్రయోజనాలు ఎలా కాపాడుతారు? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో 40 నుండి 60 స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేయాలని సూచించారు. అధికారంలోకి వస్తే రెండున్నర ఏళ్లు.. పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించాలని లేఖ ద్వారా డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరగకపోతే జరిగే నష్టానికి మీరే సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు చేగొండి హరిరామ జోగయ్య. ఇక, స్వాతంత్ర్యం వచ్చి నాటి నుంచి నేటి వరకు ఒక్క దామోదరం సంజీవయ్య మినహా ఇప్పటి వరకు అగ్రవర్ణాలలో 6 శాతం జనాభా ఉన్న రెడ్డి కులస్తులు, 4 శాతం ఉన్న కమ్మ కులస్తులు తప్ప 80 శాతం ఉన్న




మిగిలిన బడుగు, బలహీనవర్గాల వారెవ్వరూ ముఖ్యమంత్రి పదవులు అధిష్టించి పరిపాలనా అధికారం చేపట్టిన వారు ఎవరూ లేరని పేర్కొన్నారు హరిరామ జోయ్యగ.. ఇక, ఆనాటి నుంచి 25 శాతం ఉన్న కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులస్తులకు, బీసీ కులస్తులుగా గుర్తింపు పనొందకుండా విద్య, ఉద్యోగ, రాజకీయాలలో రిజర్వేషన్స్ సౌకర్యం పొందకుండా అడ్డుకుంటున్నారనేది వాస్తవం.. యాచించే స్థితి నుంచి శాసించే స్థితికి రావాలంటే రాజ్యాధికారం దక్కించుకోవడం తప్ప వేరే మార్గలం లేదని గ్రహించిన కాపు సామాజికవర్గం ఈ దిశగా ప్రయాణం చేయటానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయని.. ప్రజలలో మంచి చరిష్మా కలిగి పవన్ కల్యాణ్.. జనసేన పార్టీని స్థాపించి రాజ్యాధికారం దక్కించుకునే దిశగా చేస్తున్న ప్రయాణంలో.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కూడా కలుపుకుని.. ఆయనకు పూర్తి సహకారం అందిస్తూ.. ఆయనతో కలిసి ముందుకు నడుస్తున్న మాటను కాదనలేమని తన లేఖలో పేర్కొన్నారు హరిరామ జోగయ్య.. ఇక, మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరిరామ జోగయ్య.. రాసిన పూర్తి లేఖకు కింద జత చేయడం జరిగింది.



ఆరోగ్యంగా ఉండాలంటే...

# స్నాక్స్‌గా బాదం..

- ❖ భోజనానికి, భోజనానికి మధ్య స్నాక్స్‌గా బాదం గింజలు తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి. శరీరానికి అవసరమైన పోషకాలు అందడంతోపాటు కొవ్వు తగ్గుతుంది. షుగర్ నియంత్రణలో ఉంటుంది.
- ❖ భోజనానికి, భోజనానికి మధ్య స్నాక్స్‌గా బాదం గింజలు తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి.
- ❖ శరీరానికి అవసరమైన పోషకాలు అందడంతోపాటు కొవ్వు తగ్గుతుంది.
- ❖ షుగర్ నియంత్రణలో ఉంటుంది.
- ❖ బాదం ఆరోగ్యానికి మేలు చేస్తుందనే సంగతి తెలిసిందే. రోజూ క్రమం తప్పకుండా బాదం గింజలు తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. స్నాక్స్‌గా వీటిని తీసుకోవడం బెస్ట్ ఛాయిస్ అని న్యూట్రిషియనిస్టులు చెబుతున్నారు. వీటిలో విటమిన్‌ఇ, కాల్షియం, శరీరానికి మేలు చేసే కొవ్వులు, పీచు పదార్థాలు, రైబోఫ్లోవిన్, మాంగనీస్, కాపర్ కూడా ఎక్కువ మోతాదులో ఉంటాయి.
- ❖ రోజూ గుప్పెడు (దాదాపు 23) బాదం గింజలను స్నాక్స్‌గా తీసుకుంటే.. 161 కెలోరీల శక్తి శరీరానికి అందుతుంది. 2.5 గ్రాముల కార్బోహైడ్రేట్స్ అందుతాయి. వీటిలో మోనోశాచ్యురేటెడ్ ఫ్యాట్స్, ఫైబర్, ప్రొటీన్లు, ముఖ్య పోషకాలు ఉంటాయి.



- ❖ బాదం గింజలు యాంటీ ఆక్సిడెంట్లు. కణాలు దెబ్బతినకుండా ఇవి కాపాడతాయి. కణాలు దెబ్బతినడం ద్వారా త్వరగా వృద్ధాప్యం దరి చేరడంతోపాటు జబ్బుల బారిన పడతారు. స్మోకింగ్ చేసేవారు బాదం గింజలు తింటే ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుంది.
- ❖ బాదంలో విటమిన్‌ఇ అధిక మోతాదులో ఉంటుంది. గుండె జబ్బులు, కేన్సర్, అల్జీమర్స్ ముప్పు తగ్గడానికి.. విటమిన్‌ఇ ఎక్కువగా తీసుకోవడానికి మధ్య సంబంధం ఉందని పరిశోధనల్లో తేలింది.

బొప్పాయితో బరువు తగ్గండి..

# అందం పెంచుకోండి!

**మన దగ్గర విరివిగా లభించే పండ్లలో బొప్పాయి ఒకటి. చౌకగా లభించే ఈ పండులో విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లను రోజూ తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు.**

- మన దగ్గర విరివిగా లభించే పండ్లలో బొప్పాయి ఒకటి.
- చౌకగా లభించే ఈ పండులో విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి.
- ఈ పండ్లను రోజూ తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు.



పల్లెటూళ్లలో దాదాపు ప్రతి ఇంట్లో బొప్పాయి చెట్లు ఉంటాయి. వీటి పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇంగ్లిష్‌లో 'ఫ్రూట్ ఆఫ్ ఏంజెల్స్'గా పిలిచే బొప్పాయిలో శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. బొప్పాయిలో కేరోటిన్స్, ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి, విటమిన్ కె అధిక మోతాదులో ఉంటాయి. పీచు పదార్థం, మెగ్నీషియం కూడా విరివిగా లభిస్తాయి. బొప్పాయి వల్ల లభించే ప్రయోజనాలేంటో చూద్దాం..

### జీర్ణక్రియ మెరుగవుతుంది:

జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవారికి బొప్పాయి తినడం ప్రయోజనకరం. వీటిలో అల్సర్లను తగ్గించే గుణాలుంటాయి. ఇందులో ఉండే పపైన్ అనే ఎంజైమ్ జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. మలబద్ధకాన్ని బొప్పాయి నివారిస్తుంది.

### బరువు తగ్గడం

బరువు తగ్గాలనుకుంటున్న వారికి బొప్పాయి మంచి ఆహారం. ఇందులో పీచుపదార్థాలు అధికంగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. బొప్పాయి ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువ సేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. కాబట్టి త్వరగా బరువు తగ్గుతారు.

### మంటను తగ్గిస్తుంది

ఇందులోని పపైన్, కిమోపపైన్ ఎంజైమ్‌లు కడుపులో మంటను తగ్గిస్తాయి. గాయాలను కూడా త్వరగా మానేలా చేస్తాయి.

### రోగనిరోధక శక్తి పెరుగుతుంది:

రోగనిరోధక వ్యవస్థ సరిగా పని చేయడం కోసం విటమిన్‌ఎ, విటమిన్‌సి అవసరం. బొప్పాయిలో ఉండే ఈ విటమిన్లు ఇమ్యూనిటీని పెంచుతాయి. జలుబు, ఫ్లూ రాకుండా బొప్పాయి అడ్డుకుంటుంది.

### కంటి చూపు తగ్గకుండా..

రోజూ బొప్పాయి తినడం వల్ల కంటి చూపు తగ్గకుండా ఉంటుంది. ఇందులో ల్యూటిన్, జియాక్సాన్థిన్, క్రిప్టాక్సాన్థిన్ అనే ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి సంరక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ వల్ల త్వరగా వయసు మీద బడటంతోపాటు జబ్బుల బారిన పడే ప్రమాదం ఉంది.

### కేన్సర్‌తో పోరాడుతుంది..

పెద్ద పేగు, ప్రొస్టేట్ కేన్సర్లను తగ్గించే గుణం బొప్పాయికి ఉంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, ఫైటోన్యూట్రియెంట్స్ ఉండటమే దీనికి కారణం.

### చర్మానికి..

చర్మ సంరక్షణకు బొప్పాయి ఎంతో ఉత్తమం. దీన్ని చర్మానికి రాసుకుంటే.. పపైన్ అనే ఎంజైమ్ వల్ల శరీరం కాంతివంతం అవుతుంది. మొటిమలు తగ్గుముఖం పడతాయి. చర్మం ముడతలు పడకుండా ఉంటుంది.

శాకాహారం తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయి. కేన్సర్ లాంటి రోగాలకు దూరంగా ఉండటతోపాటు.. బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చు.

శాకాహారం ఆరోగ్యానికి ఎంతో మంచిది. మాంసంతో పోలిస్తే.. వెజిటేరియన్ ఫుడ్ త్వరగా జీర్ణం అవుతుంది. అదీగాక జీవ హింస పాపం అని మనం భావిస్తుంటాం. మాంసం వినియోగం పెరిగే కొద్దీ వనరుల వాడకం ఎక్కువవుతుంది. కాబట్టి చాలా మంది ఇప్పుడు వెజిటేరియన్లుగా మారిపోతున్నారు. విదేశాల్లోనూ యువత శాకాహారానికి ఓటేస్తున్నారు.

# వెజ్ ఫుడ్డే వెరీ గుడ్డు

## కేన్సర్‌కు చెక్.. బీపీ, షుగర్ కంట్రోల్‌లో!



### హృదయం పదిలం..

శాకాహారం వల్ల మీ గుండె పదిలంగా ఉంటుంది. హృదయ సంబంధ సమస్యలు దూరంగా ఉంటాయి. వెజిటేరియన్ ఫుడ్ బీపీని తగ్గిస్తుంది. హార్ట్ ఎటాక్ వచ్చే ముప్పును తగ్గిస్తుంది. బీన్స్, కూరగాయలు, పప్పులు, బటాణీలు తీసుకోవడం వల్ల శరీరానికి పొటాషియం, ఫైబర్, ఐరన్ సమృద్ధిగా అందుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి శాకాహారం బెస్ట్ ఆప్షన్. వయసు పెరిగే కొద్దీ వచ్చే అనారోగ్యం, జీర్ణ సంబంధ సమస్యలను తగ్గించడానికి వెజిటేరియన్ ఫుడ్ ఉపయోగపడుతుంది.

> కొందరికి మాంసాహారం అంటే తెగ ఇష్టం. ఇలాంటి వారికి ముక్కలేనిదే ముద్ద దిగదు. మరి కొందరికేమో శాకాహారమే ముద్దు. మాసం వాసనొస్తేనే వీరికి వాంతికొస్తుంది. ఇంతకూ మాంసాహారం మంచిదా? లేదంటే శాకాహారమా? అని చాలా మంది కన్ఫ్యూజ్ అవుతుంటారు. మాంసాహారంలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి నాన్ వెజ్ తప్పకుండా తీసుకోవాలని అనుకుంటారు.

### కేన్సర్‌కి చెక్..

మాంసాహారులతో పోలిస్తే శాకాహారుల్లో కేన్సర్ బారిన పడే ముప్పు 40 శాతం తక్కువట. శాకాహారంలో ఉండే ఫైబర్, విటమిన్లు, ఫైటోకెమికల్స్ కేన్సర్ రాకుండా అడ్డుకుంటాయి. వెజిటేరియన్లలో కేన్సర్ కణాలతో పోరాడేందుకు ప్రత్యేకంగా తెల్ల రక్త కణాలు ఉంటాయట.

### కండరాలకు మంచిది..

ఆరోగ్యంగా ఉండటానికి శరీరంలో మంచి బ్యాక్టీరియా ఉండటం అవసరమనే సంగతి తెలిసిందే. రోగనిరోధక వ్యవస్థ మెరుగ్గా పని చేయడానికి ఇది అవసరం. శాకాహారం కండరాల్లో ఉండే మంచి బ్యాక్టీరియాపై సానుకూల ప్రభావం చూపుతుంది. కూరగాయలు, ఆకుకూరలతోపాటు పెరుగు తినడం వల్ల ఉదర సంబంధ సమస్యలు దూరమవుతాయి. శాకాహారంతో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

### డయాబెటిస్ కంట్రోల్‌లో..

ప్రపంచాన్ని భయపెడుతున్న సమస్య డయాబెటిస్. 40 ఏళ్లు దాటిన వారిలో ఎక్కువ మంది షుగర్ వ్యాధి బారిన పడుతున్నారు. రోజూ ఎక్సర్‌సైజ్ చేస్తూ.. తక్కువ ఫ్యాట్ ఉండే వెజిటేరియన్ డైట్ తీసుకోవడం వల్ల డయాబెటిస్‌ను నియంత్రించొచ్చు. ఒక్కోసారి డయాబెటిస్‌ను తగ్గించొచ్చు కూడా. కార్బోహైడ్రేట్లు, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి మెరుగవుతుంది. శాకాహారంతో డయాబెటిస్ రోగులు గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించుకోవచ్చు. మాంసం తరచుగా తినే వారు టైప్2 డయాబెటిస్ బారిన పడే ముప్పు అధికం.

### మంచి మూడ్..

శాకాహారం తీసుకునే వారిలో మూడ్ బాగుంటుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. మాంసాహారంలో ఉండే అరాకిడోనిక్ యాసిడ్ మూడ్‌ను డిస్టర్బ్ చేస్తుంది. మాంసం, చేపలు, గుడ్లను దూరం పెట్టడం వల్ల మూడ్ బాగుంటుందని బెనెడిక్టైన్ యూనివర్సిటీ పరిశోధనలో వెల్లడైంది.

### నో సైడ్ ఎఫెక్ట్స్:

శాకాహారం తీసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. వెజ్ డైట్‌లో విటమిన్ బి12, విటమిన్ డి లోపిస్తుందని చాలా మంది భావిస్తుంటారు. పండ్లు, కూరగాయలు తీసుకోవడం వల్ల విటమిన్ బి12 లోపాన్ని నివారించొచ్చు.

ఆహార అలవాట్లతో

## డయాబెటిస్ ముప్పు..

భారతీయులను డయాబెటిస్ ముప్పు భయపెడుతోంది. 3040 ఏళ్ల వయస్కులు కూడా షుగర్ వ్యాధి బారిన పడుతున్నారు. కదలకుండా గంటల తరబడి కూర్చోవడం, ఒబేసిటీ, ఒత్తిడి, ఆహార అలవాట్లు, నిద్రలేమి మొదలైనవి డయాబెటిస్ బారిన పడటానికి ప్రధాన కారణాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నోయిడాలో ఉత్తర ప్రదేశ్ డయాబెటిస్ అసోసియేషన్ 17వ సదస్సు నిర్వహించారు. ఇందులో దేశ రాజధాని ప్రాంతం, ఉత్తర ప్రదేశ్ నుంచి 500 మందికిపైగా డాక్టర్లు పాల్గొన్నారు.

'గత కొన్నేళ్లుగా డయాబెటిస్ బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. భారత్ ప్రపంచ డయాబెటిస్ రాజధానిగా మారుతోంది' అని ఈ సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ అమిత్ గుప్తా తెలిపారు. కదలకుండా కూర్చోవడం, ఒత్తిడి పెరగడం, సరిగా నిద్రించకపోవడం, ఆహారం అలవాట్లు డయాబెటిస్‌కు దారి తీస్తున్నాయన్నారు.

శరీరం ఇన్సులిన్ స్థాయిలను నియంత్రణలో ఉంచలేకపోవడం వల్ల కణాలు దెబ్బతినడం, అవయవాలు విఫలమవడం లాంటి పరిస్థితి తలెత్తుతుందని డాక్టర్ ఆర్‌ఆర్ సింగ్, అమితేష్ అగర్వాల్ తెలిపారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం డయాబెటిస్ భారత్‌కు ఛాలెంజ్‌గా మారుతోంది. మనదేశంలో డయాబెటిస్ సోకిన వారిలో 8.7 శాతం మంది 2030 ఏళ్ల మధ్య వయస్కులే కావడం ఆందోళన కలిగిస్తోంది. పట్టణీకరణ, కూర్చొనే చేసే ఉద్యోగాలు, అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, పొగాకు వాడకం, ఆయుర్దాయం పెరగడం లాంటివి డయాబెటిస్, ఇతర వ్యాధులు పెరగడానికి కారణం అవుతున్నాయని డబ్ల్యూహెచ్‌వో రిపోర్ట్ వెల్లడించింది.

# పబ్‌జీతో మానసిక సమస్యలు?

- **పబ్‌జీ అంటే 'ప్లేయర్ అన్‌నోన్స్ బ్యాటిల్ గ్రౌండ్' (PubG) అని అర్థం. దక్షిణ కొరియాలోని ఓ గేమింగ్ సంస్థ ఈ మల్టీ ప్లేయర్ గేమింగ్ యాప్‌ను రూపొందించింది.**
- **ప్రపంచవ్యాప్తంగా 20 కోట్ల మంది ఈ ఆట ఆడుతున్నారని, ఇందులో సుమారు 4 కోట్ల మంది నిత్యం యాక్టివ్‌గా ఉంటున్నారని తెలిసింది.**

> పిల్లలను, యువతను బానిసలుగా చేసుకుంటున్న మరో ఆట 'పబ్‌జీ'. ఈ గేమ్ ఆడుతున్న వ్యక్తులు.. ఇప్పుడు పిచ్చివాళ్లలా ప్రవర్తిస్తున్నారు. అంతేకాదు, డిస్టబ్ చేస్తే హత్యలూ చేస్తున్నారు. ఇంతకీ ఈ ఆట ఏమిటీ? దీన్ని ఎందుకు బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు?

మొన్నటి వరకు పోకేమాన్ అంటూ రోడ్డున పడ్డ యువత.. ఆ తర్వాత బ్లూవేల్‌కు బానిసలై ఆత్మహత్యలు చేసుకోవడం మొదలుపెట్టారు. నెమ్మదిగా దాని పీడ వదిలింది కదా అనుకుంటే.. మొమో సూసైడ్ ఛాలెంజ్ మరోసారి వణికించింది. తాజాగా 'పబ్‌జీ' అంటూ వచ్చిన మరో గేమ్.. యువతను బానిసలుగా చేసుకుంటోంది.

ఇటీవల ఈ గేమ్ ఆడొద్దని చెప్పినందుకు ఢిల్లీలో ఓ యువకుడు తన సోదరిని కత్తితో పొడిచి చంపాడంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో 'పబ్‌జీ' గేమ్‌పై సర్వత్రా చర్చ జరుగుతోంది. అంతేకాదు, ఈ గేమ్ తమ పిల్లలను బానిసలుగా చేసుకుంటుందంటూ పెద్దలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ 'పబ్‌జీ' అంటే ఏమిటీ? దీనికి యువత ఎందుకు బానిసలవుతున్నారు. దీనివల్ల కలిగే ప్రమాదం ఏమిటీ?

### 'పబ్‌జీ' అంటే?:

పబ్‌జీ అంటే 'ప్లేయర్ అన్‌నోన్స్ బ్యాటిల్ గ్రౌండ్' (PubG) అని అర్థం. దక్షిణ కొరియాలోని ఓ గేమింగ్ సంస్థ ఈ మల్టీ ప్లేయర్ గేమింగ్ యాప్‌ను రూపొందించింది. ఈ గేమ్ ఆడాలంటే ముందుగా పబ్‌జీ యాప్‌ను మొబైల్‌లోకి డౌన్లోడ్ చేసుకోవాలి. డౌన్లోడ్ తర్వాత ఐడీ లభిస్తుంది. అయితే, ఈ ఆటను సింగిల్‌గా కాకుండా జట్టుగా ఆడితేనే మజా ఉంటుంది. దీంతో కొంతమంది టీమ్‌లుగా ఏర్పడి మరీ ఈ గేమ్ ఆడుతున్నారు. ఈ గేమ్ ఆడే వ్యక్తి.. ఆ ఆటలో సైనికులుగా మారిపోతారు. ఆ తర్వాత వందకు పైగా శత్రువులతో పోరాడాల్సి ఉంటుంది. ఒకసారి ఆట మొదలైందంటే.. యుద్ధంలో ఉన్నట్లే. అప్రమత్తంగా లేకపోతే శత్రువులు చంపేస్తారు. దీంతో ఈ ఆట ఆడేవారు పరిసరాలను మరిచిపోయి అందులో లీనమైపోతారు. ఈ ఆట పీసీ, ఎక్స్‌బాక్స్ వన్, ఐఓఎస్, ఆండ్రాయిడ్ ఫోన్లల్లో అందుబాటులో ఉంది.

ఈ ఆటలో లీనమైతే మళ్లీ బయటకు రావడం కష్టమే. పైగా గ్రూప్‌తో కలిసి ఆడినప్పుడు మరింత ఆసక్తికరంగా ఉంటుంది. ఈ ఆట ఆడేవారు తమని తాము సైనికులుగా భావిస్తారు. అందులో శత్రువుల నుంచి తప్పించుకోడానికి బంకర్లు కూడా ఉంటాయి. బాంబులు, గన్‌లు ఇలా రకరకాల ఆయుధాలు ఉంటాయి. యుద్ధంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్ కూడా ఉంటుంది. ఇది గ్రూప్ వాయిస్ గేమ్ కావడంతో ఆ ఆటలో యుద్ధం చేస్తుంది తామే అనే అనుభవం ఏర్పడుతుంది. బైకులు, కార్లు, బోట్లలో తిరుగుతూ దాడులు చేస్తారు. అలా ఆ నూరు మందిలో ప్రాణాలతో మిగిలే వారే విజేతలుగా నిలుస్తారు. ఈ ఆటలో ఒక్కసారి చనిపోతే గేమ్ పూర్తయినట్లే. అయితే, యుద్ధంలో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో చాలామంది పదే పదే ఈ ఆటను ఆడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 20 కోట్ల మంది ఈ ఆట ఆడుతున్నారని, ఇందులో సుమారు 4 కోట్ల మంది నిత్యం యాక్టివ్‌గా ఉంటున్నారని తెలిసింది. ఇటీవల జమ్మూలో ఓ ఫిట్‌నెస్ ట్రైనర్ పబ్‌జీకి బానిసై పిచ్చివాడై పోయాడు. అతన్ని అతను గాయపరుచుకున్నాడు. దీంతో అక్కడి ప్రభుత్వం పబ్‌జీని నిషేదించింది.



## పిచ్చికి పరాకాష్ట ఈ ఆట!

### పబ్‌జీతో వస్తున్న సమస్యలేమిటీ?:

ఈ ఆట ఆడుతున్న సమయంలో వారు ఎవరినీ పట్టించుకోరు. గేమ్ నుంచి దృష్టి మరల్చితే శత్రువుల చంపేస్తారనే భయంతో పరిసరాలను మరిచిపోతున్నారు. ఆ సమయంలో ఎవరైనా ఫోన్ చేసినా, పిలిచినా పట్టించుకోరు. ఎవరైనా డిస్టబ్ చేస్తే అసహనం ప్రదర్శిస్తారు. కొంతమంది కోపంతో ఊగిపోతారు. ఈ ఆటకు బానిసలైన యువత నిద్రలేమి, కంటి సమస్యలతో బాధపడతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఒకే చోట కూర్చొని ఉండటం వల్ల నరాల సంబంధిత వ్యాధులకు గురవ్వుతున్నారు. కోపం, చిరాకు, హింసాత్మక ప్రవర్తన అలవడుతోందని, చదువులో ఏకాగ్రత లోపిస్తోంది.



### ఇండియాకు పాకిన జాడ్యం:

ఈ ఆట ఇప్పుడు ఇండియాకూ పాకింది. రోజుకు 8 నుంచి 10 గంటలు ఆడడం వల్ల జీవితంలో అన్ని పనులను వదులుకునే స్థాయికి వస్తున్నారు. దీంతో కొన్ని రాష్ట్రాలు ఈ గేమ్‌పై నిషేదం విధించాయి. తాజాగా గుజరాత్ ప్రభుత్వం స్కూళ్లలో ఈ ఆటను నిషేదిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులను స్కూళ్లకు స్మార్ట్ ఫోన్లు తీసుకెళ్లరాదని ఆదేశించింది. వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) సైతం ఈ గేమ్‌పై నిషేదం విధించింది. మహారాష్ట్ర హైకోర్ట్ కూడా ఈ గేమ్‌ను నిషేదించింది. దేశవ్యాప్తంగా ఈ గేమ్‌పై నిషేదం విధించాలని, ఆ ఆట సర్వర్ లింక్‌లను తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



# ఈ నెల 9 నుంచి ఓటీటీలోకి గుంటూరు కారం మూవీ..

సూపర్ స్టార్ మహేశ్ బాబు లేటెస్ట్ మూవీ గుంటూరు కారం ఓటీటీలోకి వచ్చేస్తోంది. ప్రముఖ సంస్థ నెట్ ఫ్లిక్స్ లో ఈ నెల 9 నుంచి ప్రసారం కానుంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా, శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా తెరకెక్కిన గుంటూరు కారం సినిమా సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదలైంది. అయితే, మిక్స్ డ్ టాక్ రావడంతో థియేటర్లకు వెళ్లి చూసేందుకు ప్రేక్షకులు పెద్దగా ఇంట్రెస్ట్ చూపలేదు.

మొదటి రోజు రూ.100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు రాబట్టిన ఈ మూవీ.. లాంగ్‌రన్‌లో మొత్తం రూ.215 కోట్లు కలెక్ట్ చేసింది. థియేటర్ దాకా వెళ్లి చూడని ప్రేక్షకులు ఓటీటీలో స్ట్రీమింగ్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు. థియేట్రికల్ రన్ ముగియడంతో ఈ సినిమాను ఈ నెల 9 నుంచి నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు.

# ఆ ధైర్యంతోనే..



సుహాస్ హీరోగా నటించిన అంబాజీపేట మ్యారేజీ బ్యాండు సినిమా శుక్రవారం రిలీజై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. లవ్ స్టోరీగా మొదలైన బ్రదర్ అండ్ సిస్టర్ స్టోరీగా టర్న్ తీసుకుని ఎమోషనల్ ఎండ్ తో సినిమా ముగుస్తుంది. ఈ సినిమా చూసిన వారంతా కూడా సినిమాలో సుహాస్ సిస్టర్‌గా చేసిన శరణ్య గురించి మాట్లాడుకుంటున్నారు. ఫిదా సినిమాతో పాపులర్ అయిన శరణ్య అప్పటి నుంచి వరుస సినిమాల్లో నటిస్తూ వస్తున్నారు.

అయితే ఎలాంటి నటుడికైనా.. నటికైనా తమని తాము ప్రూవ్ చేసుకునే పాత్ర వచ్చినప్పుడే అసలు టాలెంట్ బయటకు వస్తుంది. అయితే ఆ టైంలో వారు తీసుకునే రిస్క్ ని బట్టి పాపులారిటీ కూడా వస్తుంది. ఈ క్రమంలో అంబాజీపేట సినిమాలో శరణ్య పాత్ర సర్ ప్రైజ్ చేస్తుంది. సినిమాలో ఒక సీన్ లో న్యూలిలిడ్ గా కనిపించింది. అయితే సినిమాలో కీలకమైన ఈ సీజ్ గురించి డైరెక్టర్ చెప్పగానే భయం వేసిందని శరణ్య రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పారు

అంతేకాదు ఆ సీన్ గురించి భర్త ఇచ్చిన ప్రోత్సాహం గురించి చెప్పారు. ఆయన చెప్పిన ధైర్యంతోనే ఆ సీన్ చేశానని.. చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ కాబట్టి ధైర్యంగా నటించమని ఆయన చెప్పారు. ఆ సీన్ చేసే టైం లో ఐదుగురు మాత్రమే సెట్ లో ఉన్నారని చెప్పారు శరణ్య. ఫిదాలో సిస్టర్ పాత్రలో చేసిన శరణ్య ఆ సినిమా నుంచి చాలా సినిమాల్లో నటిస్తున్నా అంబాజీపేటలో అద్భుతమైన పాత్రలో నటించింది. కచ్చితంగా ఈ సినిమా చూసిన తర్వాత శరణ్యకి మంచి అవకాశాలు వస్తాయని చెప్పొచ్చు. దుశ్యంత్ కటికనేని డైరెక్షన్ లో తెరకెక్కిన అంబాజీపేట మ్యారేజీ బ్యాండు సినిమాను జిఏ2 పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని డైరెక్ట్ చేశారు. సినిమాలో సుహాస్ కు జంటగా శివాని నటించింది. సుహాస్ నటించిన కలర్ ఫోటో, రైటర్ పద్మభూషణ్ సినిమాలు మంచి సక్సెస్ అందుకున్నాయి. తక్కువ బడ్జెట్‌లో ఎమోషనల్ కంటెంట్‌తో సినిమాలు చేస్తున్న సుహాస్ అందుకు తగినట్టుగానే ప్రేక్షకుల నుంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్నారు.

ముఖ్యంగా తన ఇమేజ్‌కి తగినట్టుగా సెలెక్ట్ చేసుకుంటున్న కథలు ఆకట్టుకుంటున్నాయి. లో బడ్జెట్ తో సుహాస్ చేస్తున్న సినిమాలు కమర్షియల్ గా వర్క్ అవుట్ అవుతుండటంతో సుహాస్ తో సినిమాలు చేసేందుకు దర్శక నిర్మాతలు ఆసక్తి చూపిస్తున్నారు.

### మెగాఫోన్ పడుతున్న
# స్టార్ హీరో..!





కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరోసారి మెగా ఫోన్ పట్టబోతున్నారు. ఈమధ్య కెప్టెన్ మిల్లర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ధనుష్ ఆ సినిమాతో జస్ట్ ఓకే అనిపించుకున్నాడు. ఇక ప్రస్తుతం సన్ పిక్చర్స్ బ్యానర్ లో ధనుష్ స్వీయ దర్శకత్వంలో ఒక సినిమా వస్తుంది. ఈ సినిమాకు రాయన్ అనే టైటిల్ లాక్ చేశారు. ఈ సినిమాతో పాటుగా శేఖర్ కమ్ముల డైరెక్షన్ లో కూడా ఒక సినిమా చేస్తున్నాడు ధనుష్. ఈ సినిమాలో ధనుష్ తో పాటుగా కింగ్ నాగార్జున కూడా నటిస్తున్నాడని తెలిసిందే.

ఈ సినిమాకు ధారావి అనే టైటిల్ లాక్ చేసినట్టు తెలుస్తుంది. ఇక ఇదిలా ఉంటే ధనుష్ తన మేనల్లుడి కెరీర్ బాధ్యత కూడా తన మీద వేసుకున్నట్టు తెలుస్తుంది. ధనుష్ కి ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. ధనుష్ మేనల్లుడు తెరంగేట్రానికి రంగం సిద్ధం చేస్తున్నాడు. అయితే మేనల్లుడు సినిమాకు అన్నీ తానై చూసుకుంటున్నాడు ధనుష్.

ధనుష్ దర్శక నిర్మాతగా ఈ సినిమా వస్తుందని టాక్. అంటే మేనల్లుడి కోసం ధనుష్ మరోసారి దర్శకత్వ బాధ్యత తీసుకుంటున్నాడు. ఆల్రెడీ తను చేస్తున్న రాయన్ కు పనిచేసే టీమే తన మేనల్లుడి సినిమాకు పనిచేస్తుందని తెలుస్తుంది. ధనుష్ డైరెక్షన్‌లో ఎంట్రీ అంటే తప్పకుండా మేనల్లుడికి మంచి బ్రేక్ దొరికినట్టే లెక్క.

ఓ పక్క సినిమాల్లో నటిస్తూ డైరెక్షన్ కూడా అదే టైంలో చేయడం అనేది చాలా కష్టం.

కానీ ధనుష్ అది చాలా సునాయాసంగా చేస్తున్నాడు. ముఖ్యంగా మేనల్లుడి కోసం ఒక యూత్ ఫుల్ ఎంటర్టైనర్ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారట ధనుష్. ఈ సినిమాకు సంబంధించిన మిగతా డీటైల్స్ రావాల్సి ఉంది. ధనుష్ శేఖర్ కమ్ముల సినిమాతో పాటుగా రాయన్ సినిమాను కూడా పూర్తి చేసి మేనల్లుడి సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్తారని తెలుస్తుంది. తమిళ హీరోనే అయినా కూడా ధనుష్ కి తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంది. ధనుష్ నటించిన రఘువరన్ బీటెక్ సినిమా తెలుగులో మంచి హిట్ గా నిలిచింది. లాస్ట్ ఇయర్ వచ్చిన సార్ కూడా సక్సెస్ అయ్యింది. చిన్నగా తమిళంతో పాటుగా తెలుగు మార్కెట్ మీద కూడా పట్టు సాధిస్తున్నారు ధనుష్. రాబోతున్న సినిమాలు కూడా తెలుగు, తమిళ్ రెండు చోట్ల భారీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది.

### జై హనుమాన్ కోసం
# మరో కొత్త ప్రపంచం!





ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' ఇటీవల రిలీజ్ అయి ఎంత పెద్ద సక్సెస్ సాధించిందో తెలిసిందే. పాన్ ఇండియాలో ఈసినిమా 300 కోట్ల వసూళ్లను సాధించి బాక్సాఫీస్ వద్ద చిన్న సినిమాల్లో అతి పెద్ద చిత్రంగా నిలిచింది. సినిమాలో ప్రతీది అనుకున్నది అనుకున్నట్లు రావడంతోనే ఇది సాధ్యమైంది. ముఖ్యంగా అంజనాద్రి అనే ఓప్రత్యేక ప్రపంచాన్ని సృష్టించి ఎంత అందంగా.. అద్భుతంగా చూపించారో తెలిసిందే. ఫాంటసీకి.. రియాల్టీకి ఎంతో దగ్గరగా ఈ సెట్ నిర్మాణం చేపట్టి విజువల్ ట్రీట్‌గా మలిచారు. చుట్టూ పచ్చని వాతావరణం..ఎత్తైన కొండలు..మరోవైపు నది.. ఇలా పంచ భూతాల మధ్య అందమైన అంజనాద్రి ఎంతో ఆకట్టుకుంది. మరి ఈ సృష్టికి కారకుడు ఎవరు? అంటే అతన్ని కచ్చితంగా తలుచు కోవాల్సిందే. అతడే కళా దర్శకుడు నాగేంద్ర.టి. గతంలో ఇతను ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'కల్కి'..'జాంబిరెడ్డి' లాంటి చిత్రాలకు పనిచేయడంతో అతడి అభిరుచిని..ఆలోచనని..విజన్ పట్టుకోగ లిగాడు. అందుకే హనుమాన్ లో దర్శకుడు ఇమేజినేషన్‌ని మించి అద్భుతమైన అంజనాద్రి ని రూపొం దించగలిగాడు. ఈ సందర్భంగా నాగేంద్ర తను అనుభవాలు పంచుకున్నాడు. 'ప్రశాంత్ విజువల్ ఎఫెక్ట్స్ నుంచి రావడం వల్ల సెట్ వర్క్ పై అతడికి బాగా క్లారిటీ ఉంది. దేన్ని గ్రాఫిక్స్‌లో చూపించాలి అన్న దానిపై ఓ క్లారిటీ ఉంది. అంతకు మంచి టైమ్ ని విజువల్ ఎఫెక్ట్స్ కోసం కేటాయించారు. దాని వల్ల ఇంత గొప్ప ఫలితం సాధ్యమైంది. హైదరాబాద్ దగ్గర వట్టినాగుల పల్లి లో ఓ వ్యవసాయ భూమిని లీజుకు తీసుకుని సెట్ వేసాం. అందుకోసం 150 నుంచి 200 రోజులు సమయం పట్టింది. రకరకాల ఆకారాల్లో వందకు పైగా మణుల్ని తయారు చేసాం. కొన్ని సన్నివేశాలు బాంబేలో జరుగుతున్నట్లు చూపించాం. కానీ అవన్నీ ఇక్కడ షూట్ చేసినవే. అలాగే మహర్షి సినిమా సెట్ ని వాడుకున్నాం. అందుకు మాయా వాళ్ల సహకారం తీసుకున్నాం. బడ్జెట్ పరిమి తులు ఉండటం వల్ల ఉన్న వనరులతోనే సినిమాని పూర్తి చేసాం. ప్రస్తుతం మేము అంతా 'జైహను మాన్' కోసం మరో కొత్త ప్రపంచాన్ని సృష్టించే పనిలో ఉన్నట్లు' తెలిపారు.

# త్వరలో మంచు విష్ణు 'కన్నప్ప' రెండో షెడ్యూల్

**మంచు విష్ణు ప్రధానపాత్రలో కన్నప్ప**

**ఇటీవల న్యూజిలాండ్ లో తొలి షెడ్యూల్ పూర్తి**

**రెండో షెడ్యూల్ కు సిద్ధం అంటూ మంచు విష్ణు అప్ డేట్**



టాలీవుడ్ కథానాయకుడు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప త్వరలోనే రెండో షెడ్యూల్ లో అడుగుపెట్టనుంది. కన్నప్ప చిత్రానికి మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.

ఇటీవలే న్యూజిలాండ్ లో సుదీర్ఘంగా తొలి షెడ్యూల్ జరుపుకున్న కన్నప్ప చిత్రంపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. తొలి షెడ్యూల్ లో మంచు విష్ణుతో పాటు మోహన్ బాబు, శరత్ కుమార్ వంటి హేమాహేమీలపై సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాలో ప్రభాస్, మోహన్ లాల్ కూడా నటిస్తుండడంతో అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి.

ఈ నేపథ్యంలో, కన్నప్ప చిత్రంపై మంచు విష్ణు నేడు అప్ డేట్ ఇచ్చారు. రెండో షెడ్యూల్ కోసం సిద్ధమవుతున్నామని వెల్లడించారు. ఈ మేరకు ఇన్ స్టాగ్రామ్ లో సన్నాహక వీడియోను కూడా పంచుకున్నారు.

### ఎన్టీఆర్ కోసం అన్నేళ్లు
# ఆ డైరెక్టర్ వెయిట్ చేస్తాడా..?

కొరటాల శివతో దేవర సినిమా చేస్తున్న ఎన్టీఆర్ ఆ సినిమాను మొదట ఒకే పార్ట్ గా తీయాలని అనుకుని మధ్యలో రెండు భాగాలని ట్విస్ట్ ఇచ్చారు. సో ఇప్పుడు ఈ సినిమా కోసం రెండు




భాగాల కోసం ఎన్టీఆర్ డేట్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ సినిమాతో పాటుగా బాలీవుడ్ లో వార్ 2 షూటింగ్ లో కూడా ఎన్టీఆర్ పాల్గొనాల్సి ఉంది. ఓ పక్క దేవర మరోపక్క వార్ 2 ఈ రెండు ప్రాజెక్ట్ ల మీద తారక్ స్పెషల్ ఫోకస్ పెట్టాడు. ఈ రెండు సినిమాలను పూర్తి చేశాక ప్రశాంత్ నీల్ సినిమా ఉంది. ఐతే లేటెస్ట్ గా యువ దర్శకుడు రాహుల్ సంకృత్యన్ కూడా ఒక పీరియాడికల్ కథతో ఎన్టీఆర్ ని కలిశాడని తెలుస్తుంది. టాక్సీవాలా తో తొలి సినిమా సర్ ప్రైజ్ హిట్ అందుకున్న రాహుల్ సెకండ్ అటెంప్ట్ గా చేసిన నాని శ్యామ్ సింగ రాయ్ సినిమా కూడా సూపర్ హిట్ అందుకుంది. ఈ రెండు సినిమాలతో డైరెక్టర్ గా తనకంటూ ఒక మార్క్ సెట్ చేసుకున్న రాహుల్ సంకృత్యన్ తన థర్డ్ అటెంప్ట్ గా భారీ ప్లానింగ్ లో ఉన్నాడు.

ఎన్టీఆర్ కోసం ఒక అద్భుతమైన కథ రెడీ చేశాడట రాహుల్ సంకృత్యన్ అయితే తారక్ ఈ సినిమాకు డేట్స్ ఇవ్వాలంటే ఎలా లేదన్నా సరే 3 ఏళ్లు వెయిట్ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం దేవర రెండు భాగాలు.. వార్ 2 వీటితో పాటుగా ప్రశాంత్ నీల్ సినిమా కూడా లైన్ లో ఉంది. ఈ సినిమాలన్నీ పూర్తి చేయాలంటే ఎలా లేదన్నా 3 ఏళ్ల దాకా టైం పడుతుంది. మరి అప్పటివరకు రాహుల్ సంకృత్యన్ వెయిట్ చేస్తాడా లేదా అన్నది తెలియాల్సి ఉంది. తారక్ కోసమే అన్నేళ్లు వెయిట్ చేయడం కష్టం కాబట్టి కచ్చితంగా రాహుల్ మరో కథతో వేరే హీరోతో



సినిమా చేసే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఎన్.టి.ఆర్ నిజంగానే ఈ సినిమా చేసే ఛాన్స్ లేకపోతే మాత్రం మరో హీరోతో ఈ కథ తెరకెక్కించే ప్లాన్ చేస్తాడు. మరి రాహుల్ ఎన్టీఆర్ ఈ కాంబో తెర మీద చూసే అవకాశం ఉంటుందా లేదా అన్నది చూడాలి. స్టార్ హీరోలు కూడా కొత్త కొత్త కథలతో ఫ్యాన్స్ ని మెప్పించాలని చూస్తున్నారు. ఈ క్రమంలో యువ దర్శకులతో పని చేయాలని చూస్తున్నారు.

### 31 లోనూ 21 ఏళ్ల బ్యూటీలాగే
# పాయల్ మెరుపులు!



ఆర్ ఎక్స్ 100' విజయంతో మెరుపులా దూసుకొచ్చిన పాయల్ రాజ్ పుత్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు తొలి సినిమాతోనే కుర్రాళ్ల మనసులు దోచింది. కానీ అటుపై నటించిన సినిమాలేవి పాయల్ ని స్టార్ గా నిలబెట్టలేకపోయాయి. చేసిన ప్రయత్నాల్ని విఫలమయ్యాయి. చివరికి పక్క భాషల్లో సైతం అదృష్టాన్ని పరీక్షించుకుంది. అక్కడా అదే పరిస్థితి. ఒకటి రెండు సినిమాలతోనే నిష్క్రమించాల్సిన పరిస్థితి.దీంతో లాభం లేదనుకున్న అమ్మడు మళ్లీ హైదబాద్ కి కంబ్యాక్ అయింది. ఇక్కడ నుంచే పనులన్నీ మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే అవకాశాలు ఉంటే తనకివ్వమని అడిగింది. 'మంగళవారం' చిత్రంలో కూడా అజయ్ భూపతి అలాగే అవకాశం కల్పించాడు. అతడే హీరోయిన్ గా పరిచయం చేయడంతో అదే చనువుతో అడగం..ఆయన కాదనలేకపోవడం..ఆ సినిమా మంచి విజయం సాధించడం అన్నీ జరిగిపో యాయి.

కానీ పాయల్ మాత్రం బిజీ అవ్వలేదు. చాలా గ్యాప్ తర్వాత 'మంగళవారం'తో విజయం దక్కినా అవకాశాల పరంగా వెనుకబడే ఉంది. మంగళవారం సినిమాలో కాస్త హద్దు దాటి నటించినా! నటిగా మార్కులు వేయించుకుంది తప్ప...కొత్త ఛాన్సులకు మాత్రం ఆ సినిమా మార్గాన్ని చూపలేదు. అయినా పాయల్ ప్రయత్నాలు మాత్రం ఆగలేదు. నిరంతరం ఛాన్సులు అడుగుతూనే ఉంది. ఇటీవలే 'కాంతార-2' లో కూడా ఛాన్స్ ఇవ్వండని అడిగిన సంగతి తెలిసిందే. ఆ విషయం పక్కనబెడితే తాజాగా పాయల్ తొలిసారి కెరీర్ లో మొదటి కెమెరా ముందుకొచ్చి ఫోజులిచ్చిన ఫోటో షూట్ ని అభిమానులతో పంచుకుంది. ఆ పాత సంగతులు గుర్తు చేసుకుని మురిసిపోయింది. 21 ఏళ్లకే మోడలింగ్ లోకి వచ్చిందిట. ఇదే నా తొలి ఫోటో షూట్ అంటూ సిగ్గుపడిపోయింది. ఓ మ్యాగజైన్ కోసం పాయల్ ఈ షూట్లో పాల్గొన్నట్లు తెలిపింది. ఆరేంజ్ అండ్ క్రీమ్ కలర్ కాంబినేషన్ డిజైన్ దుస్తుల్లో కనిపిస్తుంది. అయితే పాయల్ అందం విషయంలో పెద్ద మార్పులేమి కనిపించలేదు. అప్పుడెలా ఉందో? ఇప్పటికీ అలాగే ఉంది. ఫిట్ నెస్ విషయంలో ఎంతో కేరింగ్ తీసుకుంటుందని తెలుస్తోంది. 31 ఏళ్ల వయసులోనూ 21 ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తోంది.

# పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలే

### రెండు నెలల్లోనే కెఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత
### సిఎం రేవంత్ భాష మర్యాదకరంగా లేదు
### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు




**హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు):** కృష్ణా నదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులను నెల రోజుల్లో కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ కేఆర్ఎంబీకి అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో జరిగిన కేఆర్ఎంబీ రెండో సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ అంశంపై సోమవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కేఆర్ఎంబీ రెండో మీటింగ్ మినట్స్‌లోనే ఉన్నాయన్నారు. తాము నిలదీశాకే ప్రాజెక్టులపై ఢిల్లీకి లేఖ రాశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కృష్ణాపై ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించలేదని, కేవలం రెండు నెలల పాలనలోనే రేవంత్ సర్కారు ఆ పని చేసిందని విమర్శించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సర్కారు పెద్దలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. రాజకీయాలు కాదు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు.తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి అర్థ సత్యాలు, అసత్యాలు మితి మీరిన భాష కనిపించాయన్నారు. ఉదయం పద్మ అవార్డుల గ్రహీతల సభలో హుందాగా మాట్లాడాలని చెప్పిన రేవంత్‌రెడ్డి మధ్యాహ్నానికి మాట మార్చారని, నీచమైన భాషతో కేసిఆర్‌ను దూషించారన్నారు. ప్రాజెక్టులు అప్పగించేది లేదని సీఎం అబద్దాలు మాట్లాడుతు న్నారన్నారు. ఇక నుంచి ప్రాజెక్టులపైకి వెళ్లాలంటే సీఆర్పీఎఫ్ అనుమతి తప్పనిసరన్నారు. ప్రాజెక్టుల అప్పగింత వల్ల ఏపీ లాభం జరుగుతుందని పత్రికలో వచ్చినా ఈ ముఖ్యమంత్రి నుంచి ఉలుకు పలుకు లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. సీఎం రేవంత్ నీచమైన పద్దతిలో కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలు చేశారని మండిపడ్డారు. రేవంత్ భాష, ధోరణి చూసి ప్రజలు అసహ్యంచుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో వితండవాదం తప్ప మరేమి లేదన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఢిల్లీలో కేఆర్ఎంబీ సమావేశం జరిగిందని.. నెల రోజుల్లోపు 15 అవుట్‌లెట్స్‌ను కేఆర్ఎంబీకి అప్పగిస్తామని మినిట్స్‌లో చెప్పారని హరీష్ రావు అన్నారు. ప్రాజెక్టులు అప్పగించింది నిజం కాకుంటే ఎందుకు ఖండించలేదని హరీష్ ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు అప్పగించేది లేదంటూ రంకెలేస్తోందన్నారు. అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాలను నడపడం సరికాదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించ లేదన్న హరీష్.. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే రేవంత్ సర్కార్ ప్రాజెక్టులను అప్పగించదన్నారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థాయికి తీసుకువచ్చారని విమర్శలు చేశారు. చేసిన తప్పును కప్పి పుచ్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదన్న హరీష్ రావు.. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు.

తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా వ్యవహరించవద్దని సూచించారు. కేఆర్ ఎంబీ మీటింగ్‌లో ప్రాజెక్టులు అప్పగించడానికి అంగీకరిం చారని.. అందుకే వివాదం మొదలైందన్నారు. జనవరి 17న ఢిల్లీలో జరిగిన మీటింగ్‌లో ప్రాజెక్టుల అప్పగింతకు ఆమోదం తెలిపారని అన్నారు. మినిట్స్‌లో అది స్పష్టంగా ఉందని.. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదని విమర్శించారు. తాను 19న ప్రెస్‌మీట్ పెట్టి కడిగిన తర్వాత మేలుకున్నారన్నారు. తాము ఒప్పుకోలేదని లేఖ రాశారని చెప్పారు. ఫిబ్రవరి 1న రెండో కేఆర్ఎంబీ మీటింగ్ జరిగిందని.. ఆ మీటింగులో కూడా ప్రాజెక్టులు ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు మినిట్స్‌లో ఉందన్నారు. అందులో పవర్ హౌజ్‌ల అప్పగింతకు మాత్రమే అభ్యంతరం చెప్పారని.. నీటి ప్రాజెక్టులపై మాత్రం అభ్యంతరం చెప్పలేదని మండిపడ్డారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు రెండు రాష్ట్రాల ఈఎన్సీలు చెప్పారన్నారు. కేసీఆర్ ఉన్నంత వరకు ప్రాజెక్టులు అప్పగించలేదని.. కాంగ్రెస్ వచ్చాకే ప్రాజె క్టులు కేంద్రం చేతిలో పెట్టి అడుక్కునే పరిస్థితి తెచ్చారన్నారు. రేవంత్ రెడ్డి అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపాలని అనుకుంటున్నా రన్నారు. ఇది శాంపిల్ మాత్రమే అని అసెంబ్లీలో పూర్తి వివరాలు చెబుతామన్నారు. పోతిరెడ్డి పాడు నుంచి నీరు తరలిస్తే పదవుల కోసం పెదవులు మూసుకున్నది మేము కాదు. నీ పక్కన ఉన్న ఉత్తమ్ రెడ్డి, కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారు. 610, పులిచింతల, వైఎస్ అన్యాయానికి వ్యతిరేకంగా జూలై 4, 2005న మేము కేబినెట్ నుంచి బయటకు వచ్చాం.. మేము బయటకు వచ్చాక మూడు నెలలకు పోతిరెడ్డి జీఓ వచ్చింది. టీడీపీలో ఉండి రేవంత్ ఆనాడు పెదవులు మూసుకున్నారు. పోతిరెడ్డి పాడుకు వ్యతిరేకంగా పోరాడింది మేము, పీజేఆర్. పోతిరెడ్డిపాడుపై 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేసినం మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.

# అరెస్ట్ చేస్తారని ఎంపిలు, ఎమ్మెల్యేలే భయపడితే..

### ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి
### పోలీసుల తీరుపై హైకోర్టు ఆగ్రహం
### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముందస్తు బెయిల్ పై విచారణ

**అమరావతి,ఫిబ్రవరి5(వెలుతురు):** ఏడేళ్ల జైలు శిక్షకు వీలున్న కేసుల్లో ఎలా అరెస్టు చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. పోలీసులు అరెస్టు చేస్తారని భయపడుతుంటే సామాన్యుల పరిస్థితి ఏంటి?.. అరెస్ట్ చేయనివ్వండి, అందుకు బాధ్యులైన అధికారులు పరిణామాలు ఎదుర్కొంటారని కోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించని అధికారులను లోపలకి పంపిస్తామని, ఉన్నతాధికారిపై చర్యలకు ఆదేశిస్తే తప్ప పరిస్థితి చక్కబడేటట్లు లేదని వ్యాఖ్యానించింది. పర్చూరు నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ ప్రారంభమైంది. పోలీసుల తీరుపై న్యాయస్థానం మండిపడింది. దీంతో వివరాలు సమర్పించేందుకు సమయం కావాలని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ న్యాయస్థానాన్ని కోరడంతో తదుపరి విచారణ మంగళవారం నాటికి వాయిదా వేసింది. ముందస్తు బెయిల్ కోరుతూ పర్చూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హైకోర్టును ఆశ్రయించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రానైట్ కంపెనీల్లో ఇటీవల తనిఖీలకు వచ్చిన మైనింగ్ అధికారుల విధులకు ఆటంకం కలగించారని ఆరోపిస్తూ ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీ నాయక్ మార్టూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే ఏలూరి




హైకోర్టును ఆశ్రయించారు. గ్రానైట్ కంపెనీల్లో తనిఖీలు చేయకుండా విధులకు ఆటంకం కలిగించామనే ఆరోపణలతో మైనింగ్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీనాయక్ గత నెల 30న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పలు కంపెనీల యజమానులతో పాటు నాపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఎలాంటి ప్రాథమిక విచారణ జరపకుండా కేసు పెట్టారు. కేసు నమోదు వెనుక రాజకీయ కారణాలున్నాయి. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లన్నీ ఏడేళ్ల లోపు జైలు శిక్షకు వీలున్నవే. అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పోలీసులు సీఆర్పీసీ సెక్షన్ 41(ఏ)కింద నోటీసులు ఇవ్వాలి. కానీ, ఇవ్వలేదు. మరోవైపు, ఈ నెల 5 నుంచి ప్రారంభంకానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాల్సి ఉంది. కానీ, ఈలోగానే నన్ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. కేసులో కొందరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్లే అయినా మేజిస్ట్రేట్ యాంత్రికంగా వారికి రిమాండ్ విధించారు. పర్చూరు నియోజకవర్గం పరిధిలో తప్పుడు సర్టిఫికెట్లతో ఓట్ల తొలగింపు కోసం గంపగుత్తగా ఫామ్-7 దాఖలు చేసిన వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ తర్వాతే ఓట్ల తొలగింపులో భాగస్వాములైన వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. కొందరు పోలీసులను సైతం సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో నన్ను వేధించాలనే ఏకైక ఉద్దేశంతో తప్పుడు కేసులో ఇరికించారు. నాపై నమోదైన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి. దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నా. ముందుస్తు బెయిల్ మంజూరు చేయండి అని ఎమ్మెల్యే ఏలూరి హైకోర్టును అభ్యర్థించారు. ఈ క్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముందస్తు బెయిల్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషన్ పై విచారణ సందర్భంగా హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసిది. పోలీసులు అరెస్టు చేస్తారని ఎంపీ, ఎమ్మెల్యేలే భయపడుతుంటే సామాన్యుల పరిస్థితేంటని ప్రశ్నించింది.

# ఇల్లందు మున్సిపల్ ఛైర్మన్‌పై అవిశ్వాసం

### తగిన బలం లేకపోవడంతో వీగిన తీర్మానం

**భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి5(వెలుతురు):** ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఈ మేరకు ఎన్నికల అధికారి కొత్తగూడెం ఆర్డిఓ శిరీష ప్రకటించారు. దీంతో మున్సిపల్ చైర్మన్‌గా డివి తిరిగి కొనసాగనున్నారు. మునిసిపల్ చైర్మన్ డివి పై అవిశ్వాసం కోరుతూ కొందరు కౌన్సిలర్లు వినతితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఇల్లందు పురపాలక పాలకవర్గంలో చైర్మన్ తో సహా మొత్తం 24 మంది సభ్యులు ఉన్నారు. కౌన్సిల్ లో తగినంత మంది సభ్యులు లేకపోవడంతో అవిశ్వాసం వీగిపోయింది. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ డివి, నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మరో ఇద్దరు మంత్రులకు ఇల్లందు మున్సిపల్ ప్రత్యేక సమావేశం సవాల్ గా తీసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ డివితో సహా బిఆర్ఎస్ నుంచి గెలిచిన 19 మంది సభ్యులకు బిఆర్ఎస్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ విప్ జారీ చేశారు. ప్రత్యేక సమావేశం నేపథ్యంలో ఇల్లందులో 144 సెక్షన్ విధించారు. ఈ క్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావుపై అవిశ్వాసం పెట్టడం జరిగింది. అవిశ్వాసం నెగ్గే మ్యాజిక్ ఫిగర్ లేకపోవడంతో అవిశ్వాసం వీగింది. అవిశ్వాసం వీగినట్లు ప్రిసైడింగ్ అధికారి ఆర్డీవో శిరీష ప్రకటించారు. దీంతో దమ్మాలపాటి తిరిగి చైర్మన్‌గా కొనసాగనున్నారు. కొద్ది రోజుల క్రితం మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటిపై అవిశ్వాసం కోరుతూ కొందరు కౌన్సిలర్లు వినతిపత్రం సమర్పించడంతో జిల్లా కలెక్టర్ అవిశ్వాస తీర్మానానికి ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇల్లందు పురపాలకంలో చైర్మన్ సహా 24 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో కోరం ప్రకారం 17 మంది సభ్యులు హాజరవ్వాలి. ఒక్కరు తగ్గినా అవిశ్వాసం వీగుతుంది. కాగా.. అవిశ్వాస తీర్మాన సమావేశానికి 15 మంది మాత్రమే బీఆర్ఎస్ సభ్యులు ఉండటంతో అవిశ్వాసం వీగిపోయింది. అవిశ్వాస తీర్మానానికి ముందు.. పెద్ద రచ్చే జరిగింది. మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆందోళన నిర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తమ కౌన్సిలర్లను బలవంతంగా తీసుకెళ్లారంటూ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆందోళనకు దిగారు. అవిశ్వాస తీర్మానం ఓటింగ్ ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలన్నారు. అధికార బలంతో తమ పార్టీ కౌన్సిలర్స్‌ని కిడ్నాప్ చేశారని.. అవిశ్వాస పరీక్షకు మరో తేదీని ప్రకటించాలంటూ ఆందోళన నిర్వహించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్స్ 15 మంది ఉండటంతో అధికారులు ఆ పార్టీకి అరగంట సమయం ఇచ్చారు. అయినా కూడా వారు రాలేదు. దీంతో అవిశ్వాసం వీగిపోయింది. భద్రాద్రి కొత్తగూడెం జల్లా ఇల్లందుమున్సిపల్ ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం కోసం పాలకవర్గం ప్రత్యేకంగా సమావేశమైంది. చైర్మన్ దుమ్మాలపాటి వెంకటేశ్వరారావుపై ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయడానికి 17 మంది కౌన్సిలర్లు అక్కడికి చేరుకున్నారు. మరో ఇద్దరు కౌన్సిలర్లు మద్దతు తెలిపితే అవిశ్వాసం వీగిపోనుంది. ఈ నేపథ్యంలో




కౌన్సిలర్ నాగేశ్వరరావును కాంగ్రెస్ ఎమ్మెల్యే కోరం కనకయ్య బలవంతంగా తీసుకెళ్లగా, సీపీఐ కౌన్సిలర్‌ను ఆ పార్టీ నాయులు తమవెంట తీసుకెళ్లారు. మున్సిపల్ కార్యాలయానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యాకర్తలు భారీగా చేరుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రక్తత ఏర్పడింది.అయితే హైకోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా పోలీసులు ఓవరాక్షన్ చేస్తున్నారని నేతలు మండిపడుతున్నారు. అధికారిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు 144 సెక్షన్ వర్తించినట్లు పోలీసులు ప్రవర్తిస్తుండటంపై బీఆర్ఎస్ కార్యకర్తలు ర్ అయ్యారు.
సీపీఐ, కాంగ్రెస్ కౌన్సిలర్లను తీసుకెళ్తుంగా అడ్డుకోవడంతో.. రెచ్చిపోయిన హస్తం పార్టీ కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయంపై దాడి చేశారు. అద్దాలను ధ్వంసం చేశారు. ఇరు వర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు.

## చంద్రబాబు హెలిప్యాడ్ వద్ద మోగిన బాంబు బజర్

### అప్రమత్తమై బాంబ్ స్క్వాడ్ టీం విస్తృత తనిఖీలు

**అమరావతి,ఫిబ్రవరి5(వెలుతురు):** ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు రా.. కదలి రా పేరుతో ఎద్దుఎత్తున బహిరంగ సభలు నిర్వహిస్తూ.. అధికార వైసీపీపై విమర్శ నాస్త్రాలు సందిస్తున్నారు. ఈ సభల్లో సీఎం జగన్ అవినీతిని ప్రజాముఖంగా ఎండగడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఏలూరు జిల్లా చింతలపూడిలో ఏర్పాటు చేసిన రా.. కదలిరా సభకు చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ సభ ప్రాంగణంలో తనిఖీలు చేస్తుండగా.. చంద్రబాబు దిగేందుకు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద బాంబ్ బజర్ మోగడం కలకలం రేపింది. దీంతో అప్రమత్తమైన బాంబ్ స్క్వాడ్ టీం విస్తృత తనిఖీలు చేశారు. బజర్ మోగిన తవ్వి చూడగా అందులో నుండి ఒక రాడ్ బయటపడింది. ఎటువంటి ప్రాణాపాయం లేదని తెలియడంతో ఇక్కసారిగా అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా చంద్రబాబు చేపడుతున్న రా.. కదలి రా సభలకు అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వస్తుండటంతో అధికారులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు.

## తెనాలి సీటుపై ఆలపాటి అనుచరుల ఆందోళన

### అవసరమైతే రాజీనామా చేస్తామని హెచ్చరిక

**గుంటూరు,ఫిబ్రవరి5(వెలుతురు):** తెనాలి సీటు విషయమై టీడీపీలో వివాదం చెలరేగుతోంది. టిడిపి నేత ఆలపాటి రాజాకు మద్దుగా స్తానిక నేతలు ఎంతకైనా అంటూ ప్రకటనలు చేస్తున్నారు. సీట్ల పంపకాల్లో భాగంగా ఆ సీటును జనసేనకు కేటాయించినట్టు తెలుస్తోంది. అక్కడి నుంచి నాదెండ్ల మనోహర్ పోటీ చేయనున్నట్టు సమాచారం. ఇక టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజా విషయానికి వస్తే ఆయన చాలా కాలంగా పార్టీని నమ్ముకున్నారు. ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలిచారు. అలాగే ఆలపాటి రాజాకు తెనాలి నియోజకవర్గంలోనూ మంచి పట్టుంది. దీంతో తెనాలి సీటును ఆలపాటి రాజాకే ఇవ్వాలంటూ టీడీపీ పట్టుబడుతోంది. గుంటూరులోని రాజా ఇంటికి టీడీపీ నేతలు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఆయనకు టీడీపీ అధిష్టానం టికెట్ ఇవ్వకుంటే మూకుమ్మడి రాజీనామాలకు పాల్పడతామని తెలిపారు. ఆలపాటి రాజా సర్ది చెప్పారు. టీడీపీ తనకు కన్నతల్లి లాంటిదని.. అన్యాయం చేయదనే నమ్మకంతో ఉన్నానన్నారు. 8వ తేది తర్వాత తన నిర్ణయం ప్రకటిస్తానని ఆలపాటి రాజా తెలిపారు. తొందరపాటు నిర్ణయాలు వద్దని ఆలపాటి రాజా చెప్పారు.

## మనీష్ సిసోడియాకు స్వల్ప ఊరట

### వారానికోసారి భార్యను కలిసేందుకు అనుమతి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు):** మద్యం కుంభకోణం కేసులో ఏడాదిగా జైలు శిక్ష అనుభవిస్తున్న దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోదియాకు కొంత ఉపశమనం లభించింది. అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను వారానికి ఒకసారి కలిసేందుకు దిల్లీలోని రూస్



అవెన్యూ కోర్టు సోమవారం ఆప్ నేతకు అనుమతినిచ్చింది. తన భార్యను వారానికోసారి కలిసేందుకు కస్టడీ పెరోల్‌కు అనుమతించాలని ఆయన అభ్యర్థించగా కోర్టు అందుకు అంగీకరించింది. న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ ఫిబ్రవరి 2న దరఖాస్తుపై ఈడీకి నోటీసు జారీ చేస్తూ, మొదటి దరఖాస్తు తన రెగ్యులర్ బెయిల్ కోసం, రెండవది అనారోగ్యంతో ఉన్న భార్యను వారానికి రెండు రోజులు కలిసేందుకు కస్టడీ పెరోల్ కోసం అని పేర్కొన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 26న మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది. మార్చి 9న ఈడీ అరెస్టు చేసింది. నిందితుడు మనీష్ సిసోడియా కార్యకలాపాల వల్ల దాదాపు రూ.622 కోట్ల కుంభకోణం జరిగిందని ఈడీ ఆరోపించింది. ఆయన ముందస్తు బెయిల్ దరఖాస్తులను హైకోర్టు, ట్రయల్ కోర్టు గత ఏడాది మే 30న తిరస్కరించాయి.

## మైనర్లను ఎన్నికల ప్రచారంలో వాడితే చర్యలు

### రాజకీయ పార్టీలకు ఇసి కఠిన హెచ్చరిక

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు):** కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. పొలిటికల్ పార్టీలకు ఈసీ వార్నింగ్ ఇచ్చింది. మైనర్ బాలురు,బాలికలతో ఎన్నికల ప్రచారం చేసే రాజకీయ పార్టీలు గానీ, వాటి తరఫున పోటీ చేసే అభ్యర్థులపై గానీ కఠిన చర్యలను తీసుకుంటామని తెలిపింది. ర్యాలీలు, బహిరంగ సభలు, రోడ్ షో, ఇంటింటికీ తిరగడం,




తమకు అనుకూలంగా నినాదాలు చేయడం, పోస్టర్లు, పాంప్లెట్లను పంచడం.. వంటి ప్రచారాలు లేదా దానికి సంబంధించిన కార్యక్రమాల్లో చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని సూచించింది. తమ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అభ్యర్థులు పిల్లలను ఎత్తుకోవడం, తమ వాహనాల్లో తిప్పడాన్ని కూడా నిషేధించినట్లు ఈసీ తెలిపింది. బాల కార్మికుల నిషేధ సవరణ చట్టం 2016 కిందికి.. ఆయా చర్యలన్నీ శిక్షార్హమైనవని వివరించింది. దీన్ని పర్యవేక్షించాల్సిన బాధ్యతను జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ ఆఫీసర్లకు అప్పగించింది. దీన్ని ఉల్లంఘించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలను తీసుకుంటామని తెలిపింది. ఈ మేరకు ఈసీ జాయింట్ డైరెక్టర్ అనూజ్ చందక్ ఉత్తర్వులు జారీ చేశారు.

## అవినాశ్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

### మరోమారు వాయిదా వేసిన సుప్రీం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(వెలుతురు):** వైఎస్ వివేకానందారెడ్డి హత్య కేసులో ముందస్తు బెయిల్ కోసం అవినాష్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. ఏప్రిల్ మూడో వారంలో కేసు తుది వాదనలు వింటామని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాల ధర్మాసనం వెల్లడించింది. ఏప్రిల్ 22 నుంచి ప్రారంభమయ్యే వారంలో నాన్ మిస్లేనియస్ డే రోజు లిస్ట్ చేయాలని రిజిస్ట్రీకి ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కేసు డైరీ మొత్తాన్ని కోర్టు ముందు ఉంచాలని ధర్మాసనం ఆదేశించింది. కేసు డైరీ 60 భాగాలుగా ఉందని కోర్టుకు సీబీఐ తరపు న్యాయవాది తెలిపారు. డిజిటల్ రూపంలోకి మార్చి ఈ- కేసు డైరీ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 22కి ముందు కేసు విచారణకు తీసుకునే పరిస్థితి లేదని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. కాగా వివేకా హత్య కేసులో గతేడాది మే 31వ తేదీన అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాలను వైఎస్ వివేకానంద కూతురు సునీతా రెడ్డి జూన్ 9వ తేదీన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. జూన్ 19వ తేదీన అవినాష్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com